P s e c 2013

Vol. VI
No. 1

17th August, 1978
(Thursday)
26 Sravan, 1900 S.B.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | PAGES |
| --- | --- |
| Oral Answers to Questions | .. 1 |
| Written Answers to Questions (Unstarred) | .. 27 |
| Matters under Rule 329 : | |
| (1) Non-absorption S.C., S.T. and economically Backward class students in the Social Welfare Hostels | .. 35 |
| (2) Need to supply food grains to the cyclone affected areas in Chilakaluripeta | .. 39 |
| Announcements : | |
| re: Joining of a member in Congress (I) Party | .. 39 |
| Calling Attention to Matters of Urgent Public Importance: | |
| Glut in the Corianda market | .. 40 |
| Papers laid on the Table | .. 43 |
| Papers placed on the Table : | |
| Report of the B.A.C. | .. 43 |
| Annual Financial Statement (Budget) for 1978-79: —(General Discussion) | .. 44 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH,
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | | |
|---|---|---|
| Speaker: | .. | Sri D. Kondiah Chowdary |
| Deputy Speaker: | .. | Sri K. Prabhaker Reddy |
| Panel of Chairmen: | .. | 1. Sri A. Eswara Reddy |
| | | 2. Smt. M. N. Vijayalaksmi Devi |
| | | 3. Sri S. Alwar Das |
| | | 4. Sri K. B. Siddayya |
| | | 5. Sri S. Sambiah |
| | | 6. Sri K. Govinda Rao |
| Secretary: | .. | Sri K. Sriramachari |
| Deputy Secretaries: | | 1. Sri B. Sadasiva Reddy |
| | | 2. Sri D. L. Narasimham |
| Assistant Secretaries; | .. | 1. Sri M. Ramanadha Sastry |
| | | 2. Sri S. Purnananda Sastry |
| | | 3. Sri R. N. Sharma |
| | | 4. Sri Md. Ghouse Khan |
| | | 5. Sri T. L. Balaram |
| | | 6. Sri M. Viswanatham |
| | | 7. Sri P. Bashaiah |
| | | 8. Sri A. V. G. Krishna Murthy |
| | | 9. Sri V. S. R. Sarma |
| Chief Reporter: | | Sri Habeeb Abdur Rahman |

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

## OFFICIAL REPORT

---

Twelfth Day of the Second Session of
the Andhra Pradesh Legislative Assembly.

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

Thursday, the 17th August, 1978.

The House met at Half-Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair).

## ORAL ANSWERS TO QUESTIONS

### Breaches to Thummala Cheruvu of Raghavapoor village

222—

*2—Y Q.— Sri C. Janga Reddy (Shyampet)'-Will th: Minister for Panchayatraj bepleased to state:

(a) whether it is a fact that Tummala Chervu (kunta) of Raghavapoor village Chityal Panchayat Samithi of Warangal district has been breached about two year ago;

(b) the reasons for not taking up emergency repairs?

(c) the number of works taken up for repairs and at what cost; and

(d) if not, the reasons for not taking up the above work so far?

పంచాయతీ రాజ్ శాఖా మాత్యులు (శ్రీ ఎమ్. బాగారెడ్డి):—

(ఎ) అవునండి.

(బి) నిధుల కొరతే కారణం.

(సి) మామూలు చిన్నతరహా నీటి పారుదల పథకం క్రింద 29 పనులు చేపట్టాలని నిర్ణయించబడింది. వాటికి రు. 1,71,600లు ఖర్చు అవుతుందని అంచనా

---

*An asterisk before the name indicates confirmation by the Member.

ఇందులో 21 పనులు పూర్తి కాగా మరో రెండింటి పని జరుగుతున్నది. నిధుల కొరత మూలంగా 6 పనులు చేపట్టలేదు.

(డి) సమాధానం (సి) లో తెలియజేసినట్లుగా నిధుల కొరతే కారణం.

శ్రీ సి. జంగారెడ్డి :—రెండు సంవత్సరా లయినా గండ్లు పూడ్చకపోతే మైనరు ఇరిగేషను విషయంలో నిధుల కొరత అంటే ఏమి చెప్పాలి? ఇప్పటికైనా యీ సంవత్సరంలో చేకప్ చేస్తారా? వితిన్ సిక్స్ మంత్స్.

శ్రీ యం. బాగారెడ్డి :—దీనిని తీసుకోవాలని యీ మధ్యన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు వ్రాయడం జరిగింది. సిక్స్ పాయింట్ ఫార్ములా ఫండ్సు బాలెన్స్ వుందని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కలెక్టరుతో మాట్లాడి యీ సంవత్సరము ఇంక్లూడ్ చేశామని తెలిపారు.

Fradulant issue of the cheque by the Executive Engineer Guntur to a non—Existant Contractor

223—

*273 Q.— Sri E. Subba Rao(Kuchinapudi):- Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether it is a fact that a cheque for Rs. 27,122/- was issue in April, 1976 by the Executive Engineer Panchayat Raj Department, Guntur to a non-existant contractor:

(b) whether it is also a fact that a clerk of the office was made responsible for the fradulant issue of the cheque, and

(c) if so, whether the investigation in the case has been finalised.

శ్రీ యం. బాగారెడ్డి :— (ఎ) గుంటూరులోని పంచాయతీరాజ్ శాఖ ఎగ్జికూటివ్ ఇంజనీరు సంతకమును ఫోర్జరీచేసి, శ్రీ నరహరి అనే పేరుగల భూటకపు కాంట్రాక్టరు పేరిట రూ. 27,120/-లకు ఒక చెక్కు జారీ చేయబడిందనీ, దానిని 23.4.1976 తేదిన నగదుగా మార్చుకున్నారని తెలుపబడింది.

(బి) చెక్ పుస్తకం స్వాధీనంలో ఉంచుకొనే లోయరు డివిజన్ గుమస్తా ఈ నేరానికి బాధ్యుడని తోస్తున్నది.

(సి) ఈ కేసులో దర్యాప్తు పూర్తి అయింది. చేవ్రాలు నిపుణుని అభిప్రాయం అందవలసి ఉంది.

శ్రీ ఇ. సుబ్బారావు :—చెక్ పుస్తకము Andhra Pradesh Treasury Code Rules under instructions 40, 42 ప్రకారము ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గారి సోల్ కస్టడీలో వుండవలెను. అది లోయర్ డివిజన్ క్లర్కు కస్టడీలో వుంచని చెప్పడం చాలా అన్యాయమైనటువంటి విషయం. అంతే గాకుండా చెక్‌ను ఆడిటు చేసిన లోకల్ ఫండు ఆడిటర్సు ముందుగాని ఏ.జి. ఆఫీసు పార్టీముందుగాని పెట్టకపోవడం It proves that the Engineer is guilty of the crime. రెండు సంవత్సరాలు అయినప్పటికి పోలీసువారు, వారిమీద ప్రైమాఫేసి కేసు పెట్టలేని

పరిస్థితిలో వున్నారంటే ఎల్.డి. క్లర్కు తప్పు చేయలేదనే విషయం మనకు కనబడుతున్నది. అయినప్పటికీ ఆయనను సస్పెండు చేసి నిజమైనటువంటి కల్ప్రిట్‌ను బయటకు తీసుకురావడం అన్యాయమైనటువంటి విషయం. ఇప్పటికయినా ఎల్.డి. క్లర్కుకు తిరిగి వుద్యోగం ఇచ్చి ఆ ఇంజనీరుమీద యాక్షను తీసుకోడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా?

శ్రీ యం. బాగా రెడ్డి :—గౌరవనీయ సభ్యుల అభిప్రాయముతో నేను ఏకీభవిస్తున్నాను. ఈ మధ్యనే నిర్ణయం తీసుకొని ఎగ్జిక్యూటివ్ యింజనీరుమీద బాధ్యత వుంటుందని—ఆయనది నెగ్లిజెన్స్ అఫ్ డ్యూటీ—ఆయనవద్ద వుండవలసిన చెక్ బుక్ ఎల్.డి. క్లర్కుకు ఎట్లా పోయింది, 27 వేల రూపాయల నష్టం ఏర్పడితే వచ్చిందో అది ఆయననుండి రికవరు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. డిలేకు కారణమేమంటే సిగ్నేచరుయొక్క వెరిఫికేషనుకొరకు కోర్టుకు పంపబడింది. ఒక సంవత్సరము అయినా యింతవరకు నిపుణులనుండి రిజల్టు రాలేదు.

Sri S. Jaipal Reddy (Kalvakurthy) :—It is a typical case. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రెస్పాన్సిబుల్ అని యిప్పుడు మంత్రిగారు అంటున్నారు. ఒరిజినల్‌గా రూల్స్ ప్రకారం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రెస్పాన్సిబుల్. ఈ ఇంజనీరు చాలా ఇన్‌ఫ్లూయెన్సు వున్నవాడు. గుంటూరులోనే సూపర్‌వైజరునుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు అయినాడు. అతనిని వెంటనే సస్పెండు చేయాలి. ఎందుకు ఆలస్యం అయిందంటే—Since you have held a wrong person responsible, the Police could not frame charges. Therefore, will the Minister agree to suspend the Executive Engineer who is basically responsible for this transaction?

శ్రీ యం. బాగా రెడ్డి :—ఎంత ఇన్‌ఫ్లూయెన్స్ పర్సన్ అయినాకూడ ఆయన చేసిన తప్పుకు, నేరానికి శిక్ష అనుభవించవలసిందే. ఆయనను అక్కడనుండి ట్రాన్స్‌ఫర్ చేశాము. ఇప్పుడు ఆయననుండి ఎమౌంటు రికవరు చేయించాలని నోటీసు యివ్వడం జరిగింది; 27 వేల రూపాయల నష్టానికి బాధ్యులని. ఈ కేసు కోర్టులో వుంది. అవి నిర్ణయం రాకముందే యింకొక కేసు పెడితే అదీ యిదీ పోతాయి.

Sri S. Jaipal Reddy :—He has earned lakhs of rupees, 27 వేల రూపాయలు ఇప్పుడే యిస్తాడు. Let him agree to remove the case, I will get that money refunded. The point is that he has committed a crime and he is the executive Engineer he is a party to this great crime. Therefore, will the Minister agree to place the Executive Engineer under suspension and accept the enquiry in so his conduct. This is the quesion. I am putting.

శ్రీ యం. బాగా రెడ్డి :—నేను ఎగ్జామిన్ చేయిస్తాను. ఆయన ఎంతవరకు బాధ్యుడో?

శ్రీ పూల సుబ్బయ్య (మార్కాపూర్) :—ట్రాన్సుఫర్ అన్నారు. Transfer is no punishment 27 వేల చిలరదగా చేయబడింది. దాని బాధ్యత ఎగ్జిక్యూటివ్ యింజనీరు పైన వస్తుంది. అతని పుస్తకము ఎల్.డి.క్లర్కు దగ్గఱకు ఎందుకు వస్తుంది? కాబట్టి దీనిలో తప్పనిసరిగా మిశ్చీఫ్ వుంది. ఆయన అసలు నేరస్తుడు. రెస్పాన్సిబుల్ పర్సన్. ఆయన మీద దర్యాప్తు జరిపించి చర్య తీసుకుంటారా?

శ్రీ యం. బాగారెడ్డి :—ఇది చాలా రోజులకు పూర్వం జరిగిన సంఘటన. ఫైలులో ఎగ్జిక్యూటివ్ యింజనీరు మీద ఏమీ లేకుండా యింతవరకు వ్రాయబడింది. ఈ మధ్యనే నేను ఫైలు తెప్పించి చూచిన తరువాత, ఎగ్జిక్యూటివ్ యింజనీరు బాధ్యత వుందని గౌరవ సభ్యులు ఏ స్టాండు తీసుకున్నారో, ఆ స్టాండే నేను తీసుకున్నాను. ఏ విధంగా ఎగ్జామిన్ చేయాలనేదానిలో వారికున్న ఫీలింగ్సు నాకూ వున్నవి. ఎగ్జామిన్ చేయిస్తాను.

శ్రీ పూల సుబ్బయ్య :—ఫీలింగ్సుతో నిమిత్తం లేదు. యాక్షన్ కావాలి. ఒకరి నేరానికి యింకొకరిని బలి చేస్తున్నారు.

Mr. Speaker ;—He is a co accused because he has forged the signature.

శ్రీ పూల సుబ్బయ్య :—అసలు ప్రధానమైనటువంటి వాడు ఎగ్జిక్యూటివ్ యింజనీరు. అతనితో యితను 120-బి క్రింద కాన్స్పిరసీ వుండవచ్చు. మొట్టమొదట ఎగ్జిక్యూటివ్ యింజనీరును హోలవ్ చేసి సస్పెండు చేసి ఎంక్వయిరీ చేయించండి. నిజనిజాలు బయట పడుతాయి.

శ్రీ యం. బాగారెడ్డి :—నేను ఎగ్జామిన్ చేయిస్తాను.

Mr. Speaker :—He has to take the opinion of the Public Prosecutor.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి ;—కరప్షన్ కేసెస్ కాంక్రీటుగా దొరికేవి మనకు చాలా తక్కువగా వుంటాయి. కాంక్రీటుగా దొరికిన తరువాత మంత్రిగారు వారి విడిచడం న్యాయం కాదు.Let him make a specific promise in this House.

శ్రీ యం. బాగారెడ్డి :—ఆయనను సస్పెండు చేయకుండా కాపాడాలనే ఉద్దేశ్యము యీ ప్రభుత్వానికి లేదు. సస్పెండు చేసినప్పుడు లీగల్ గా ఎంతవరకు స్టాండు అవుతుందో చూచుకోవలసి వుంటుంది. ఎగ్జామిన్ చేయించి యింతవరకే ప్రభుత్వం ఆయనకు నోటీసు యిచ్చింది.

Mr. Speaker :—Why can't you take the opinion of the Public Prosecutor ?

శ్రీ యం. బాగారెడ్డి :—తీసుకుంటాము.

శ్రీ కె. వెంకట్రామయ్య (గూటి) :— కోర్టులో ఉన్నప్పుడు నేరస్థుడని నిర్ణయించడం కష్టం. అసలు ఆ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పేరేమిటి ?

Mr. Speaker :— In the light of the latest information available, it looks as if he is a co—accused in this case.

శ్రీ కె. వెంకట్రామయ్య :—అది కోర్టులో పెండింగులో ఉండగా ఫలానా వారు నేరస్థులని నిర్ణయించడం కష్టం.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— కోర్టులో పెండింగులో లేదు.

శ్రీ కె. వెంకట్రామయ్య :— ఆయన పేరేమిటి ?

శ్రీ ఎమ్. బాగారెడ్డి :—ఆ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వేరు శ్రీ సుబ్బారావు

శ్రీ ఎస్. అళ్వార్ దాస్ (విశాఖపట్టణం–I) :— సస్పెన్షన్ అనేది పనిష్ మెంట్ కాదు. కాబట్టి సస్పెన్షన్ చేయడంలో వెనకాడవలసిన అవసరం లేదు. సస్పెన్షన్ చేయవచ్చు. అది వెంటనే మంత్రిగారు చేయాలని కోరుతున్నాను. He will be a powerful man and he will obstruct justice.

శ్రీ ఎం. బాగారెడ్డి :– ఆయన ట్రాన్స్ఫర్ అయి చాలా దూరం పోయాడు. ఆ డిస్ట్రిక్టులో లేడు.

మిస్టర్ స్పీకరు :— సస్పెన్షను గురించి కూడా ఆలోచించండి.

శ్రీ ఎం. బాగారెడ్డి :—ఆలోచిస్తాము.

శ్రీ ఇ. సుబ్బారావు :— ఆయన 10 మందిని పోషించుకోవాలి. కాబట్టి ఆయనను ఉద్యోగంలో ఉంచే చర్య తీసుకుంటే బాగుంటుంది.

శ్రీ ఎం. బాగారెడ్డి :— కేసు కోర్టులో ఉంది.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— కేసు కోర్టులో లేదు. ఇంతవరకు ఛార్జిషీటు ఫైలు చేయలేదు.

Mr. Speaker :— I think, they are taking departmental action.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— డిపార్టుమెంటల్ యాక్షను వేరు. But you are not able to file the charge sheet for the last three years.

శ్రీ ఎం. బాగారెడ్డి :— మునిసిఫ్ మెజిస్ట్రేట్ వారే గుమస్తాయొక్క సిగ్నేచర్సు, సిగ్నేచర్సు ఎక్స్పర్టుకు పంపించారు. కోర్టునుంచే పోయాయి. అవి వెరిఫికేషను అయివస్తాయి. ఆ తరువాత ప్రూఫ్ కాకపోతే అతను ఎక్విట్ అవుతాడు.

శ్రీ సి. జంగారెడ్డి :— అసలు పెద్ద చేపను వదలిపెట్టారు, చిన్న చేపను పట్టుకున్నారు. సస్పెన్షన్ అనేది డిపార్టుమెంటల్ యాక్షను, కోర్టు యాక్షను కాదు. కోర్టులో గిల్టీ అని నిర్ధారణ అయితే డిస్ మిస్ చేయవచ్చు.

శ్రీ ఎం. బాగారెడ్డి :— పెద్ద చేపను ఇంతవరకు పట్టలేదు, పట్టడానికి ప్రయత్నం చేస్తున్నాము.

Conducting Examinations in Urdu Typewriting and Shorthand

224—

* 711 Q.—Sarvasri Mohd. Amanulla Khan (Chandrayangutta) and Syed Baquer Agha (Yakatpura):—Will the Minister for Technical Education be pleased to state :

(a) whether it is a fact that the Government are not conducting examinations in Urdu Typewriting and Shorthand for a very long time; and

(b) if so, the reasons therefor ?

సాంకేతిక విద్య మరియు భారత వైద్య శాఖామాత్యులు (శ్రీ టి. వం యగ్రీవాచారి) :

(ఎ) వాస్తవమేనండి.

(బి) ఈ పరీక్షలు నిర్వహించడానికి డిమాండు లేనందువల్ల, అవి నిర్వహింపబడటంలేదు. అభ్యర్థులనుండిగాని లేదా ప్రయివేటు సంస్థలనుండిగాని తగినంత డిమాండు ఉన్నట్లయితే, ప్రభుత్వం, ఈ విషయంలో తప్పకుండా పరీక్షలు నిర్వహిస్తుంది.

میں آپ کی معلومات کو کی اردو میں بھی جواب دونگا۔یہاں اردو شارٹ ہینڈ اور ٹائپ رائٹنگ کے امتحانات کنڈکٹ نہیں کئے جارہے ہیں۔ کیونکہ کس پرائیویٹ انسٹی ٹیوشن یا کسی خانگی ادارے کیجانب سے اسکی اب تک مانگ نہیں کیگئی۔ انفرادی حیثیت سے بھی کسی نے اسکی مانگ نہیں کی اپلائمنٹ ایکسچینج کی جانب سے بھی کوئی ڈیمانڈ نہیں کیا گیا۔اگر اسکا مطالبہ کیا جائے تو امتحانات کنڈکٹ کئے جائینگے۔اسکے علاوہ یہاں اردو ٹائپ رائٹرس بھی نہیں۔لیکن مطالبہ ہونے پر اسکی بھی تکمیل کیجاسکتی ہے

شری امان اللہ خان۔یہاں پر انگلش اور تلگو ٹائپ کرنے والوں کے لیے اسپیشل الونس دیا جاتا ہے۔لیکن جو یہاں اردو ٹائپ کرتے ہیں اونکو اس واسطے نہیں دیا جاتا کہ انکے پاس سرٹیفیکیٹ نہیں ہے۔آپ کیوں ہیڈ آف ڈپارٹمنٹ کو اردو دینے کی اجازت نہیں دیتے۔

شری ٹی۔ہیگریوا چاری۔ اگر اس سلسلہ میں دو چار درخواستیں بھی آجائیں یا ایک درخواست بھی آجائے تو امتحان کنڈکٹ کرینگے لیکن اگر کسیں جانب سے مطالبہ نہ ہو تو اگزامنر وغیرہ کو مقرر کرنے سے بلا وجہہ صرفہ ہوگیا۔ آج کل جسطرح تلگو انگریزی کے ٹائپ رائٹنگ اور شارٹ ہینڈ انسٹیٹیوٹ جگہہ جگہہ قائم ہوتے ہیں اسطرح اردو کو بھی انسٹیٹیوٹس قائم کر جائیں اور مطالبہ کیا جائے تو امتحانات ہوسکیں

شری امان اللہ خان۔کیا آپ کم ازکم تیقن دے سکتے ہیں کہ اگر درخواستیں آئیں تو امتحانات منعقد کر جائینگے۔

شری ٹی ہیگریوا چاری۔ضرور۔ کیونکہ اردو ایک مانی ہوئی زبان ہے اسکے لئے ضرور کوشش کیجائے گی

## Establishment of Regional Eye Hospitals

225—

*862 Q.—Sri Nallapareddi Sreenivasul Reddi (Venkatagiri) :— Will the Minister for Health and Medical be pleased to state ;

(a) whether there is any proposal before the State Government to establish regional Eye Hospitals one in Rayalaseema Districts and the other in Circar districts on the lines of Sarojini Devi Eye Hospital Hyderabad; and

(b) if so, when and where ?

ఆరోగ్య, వైద్యశాఖామాత్యులు (శ్రీ ఎ. మదనమోహన్) :—

(ఎ) హైదరాబాదులోని సరోజినీదేవి కంటి ఆసుపత్రివంటిదే కర్నూలులో ఒక ప్రాంతీయ కంటి ఆసుపత్రి స్థాపించడానికి 12-9-1977 తేదీగల ఆరోగ్య శాఖ మిస్.నెం. 900 జి.ఓ.లో ఉత్తర్వులు జారీచేయబడ్డాయి. ప్రస్తుతానికి సర్కారు ప్రాంతంలో అటువంటి ప్రాంతీయ కంటి ఆసుపత్రి స్థాపించే ప్రతిపాదనలేదు.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— సర్కారు జిల్లాలలో కూడా ఇటువంటిది ఒకటి పెట్టడం జరుగుతుందని కర్నూలులో చెప్పిన స్టేట్ మెంట్ ఈ రోజు కూడా పేపర్లలో వచ్చింది. సర్కారుజిల్లాలలో పెట్టకపోవడం అన్యాయంగా ఉంటుంది. కాబట్టి దానిని పునరాలోచన చేసి వెంటనే అక్కడ పెట్టేట్లు చూస్తారా? రీజనల్ హాస్పిటలుకు రికరింగ్ ఎక్స్పెండిచరు, నాన్ రికరింగ్ ఎక్స్పెండిచరు ఎంత అవుతుంది ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :— రికరింగ్ ఎక్స్పెండిచరు, నాన్ రికరింగ్ ఎక్స్పెండిచరుకు సంబంధించిన ఫిగర్సు ఇప్పుడు నా దగ్గర లేవు. ప్రస్తుతానికి ఈ ప్రతిపాదన లేదని అన్నాను కాని మేము చేయబోము అని మాత్రం చెప్పడం లేదు. కర్నూలు రీజనల్ కంటి హాస్పిటలు ఇనాగరేషను చేసినప్పుడు ముఖ్యమంత్రి గారు ఒక ప్రకటన చేసారు. సర్కారు జిల్లాలలో కూడా మేము పెట్టాలని ఆలోచన చేస్తున్నాము, సర్కారు జిల్లాలలో ఏ జిల్లానుంచి ఎక్కువ పబ్లిక్ కాంట్రిబ్యూషన్ వస్తే అక్కడ మేము పర్మిషను ఇచ్చే ఆలోచన చేస్తాము అని చెప్పడం జరిగింది.

శ్రీ పి. వెంకట్రావు (నూజివీడు) :— కర్నూలులో పెట్టే కంటి ఆస్పిటలుకు ఏమైనా పబ్లిక్ కాంట్రిబ్యూషను ఉందా ? ఈ రాష్ట్రంలో ఏ ఏ ప్రాంతాలలో ఎంతమంది కంటి రోగాలు ఉన్నవారు ఉన్నారనే అంచనా ఉందా? సర్కారు జిల్లాలలో పెట్టడానికి ఆర్థిక ఇబ్బంది ఒకటేనా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :— ఏ జిల్లానుంచి మాకు ఎక్కువ కాంట్రిబ్యూషన్ వస్తే అక్కడ పెట్టాలనే ఆలోచన ఉంది. రెడీమేడ్ ప్రాజక్టు మా దగ్గర లేదు. కర్నూలు విషయంలో ఇంతకుముందే నిర్ణయం చేయబడింది. అది 66 లక్షల ప్రాజక్టు. ఇప్పుడు మేము 18 లక్షల రూపాయలు మాత్రమే ఇచ్చాము. కర్నూలు నుంచి మేము కాంట్రిబ్యూషన్ తీసుకుంటే కాని చేయడానికి మేము సిద్ధపడం. ఈ త్రి టయిర్ ప్రాజక్టు ఇనాగరేషన్ చేసినప్పుడు కూడా ఈ విషయం తెలియపరిచాము.

శ్రీ పి. శ్రీరామమూర్తి (అముదాలవలస) :— సర్కారు జిల్లాలలో ఇటువంటి హాస్పిటలు ఓపెన్ చేయడానికి కొంత టైము పడుతుందని, అది ఆలోచనలో ఉందని అన్నారు. మైనర్ ఆపరేషన్సు—కేట్రాక్టు మొదలైన ఆపరేషన్సు ఉన్నాయి. కాబట్టి అటువంటి హాస్పిటలు పెట్టేవరకైనా సంవత్సరానికి ఒకసారి ప్రతి జిల్లాలోను పబ్లిసిటీ ఇచ్చి జిల్లా కేంద్రంలో—ప్రభుత్వంలో ఉన్న డాక్టర్సుచేత ఆపరేషన్సు చేయించడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎ. మదనమోహన్ :— ఇదివరకు అటువంటి కాంపెయిన్స్ ఎన్నో చేయడం జరిగింది. అటువంటిది ఎక్కడైనా ప్రత్యేకంగా అవసరమైతే, గౌరవ సభ్యులు చెబితే అక్కడ ప్రత్యేకంగా కాంపైన్ చేయించమని చెబుతాను.

శ్రీ పి. శోభనాద్రీశ్వరరావు (వుయ్యూరు) :— కంటి రోగాలు ఉన్నటువంటి వ్యక్తులు హైదరాబాద్ వచ్చి ఆపరేషన్సు చేయించుకోవాలంటే కష్టం. కాబట్టి సర్కారు జిల్లాలలో కూడా అటువంటి కంటి హాస్పిటలు పెట్టడానికి ఆలోచన చేస్తారా ?

శ్రీ ఎ. మదనమోహన్ :— కోస్టల్ జిల్లాలలో ఎక్కడ ఎక్కువగా విరాళం ఇస్తే అక్కడ పెడతామని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. శోభనాద్రీశ్వరరావు :— కర్నూలు హాస్పిటలుకు ఇవ్వనప్పుడు సర్కారు జిల్లాలలో కాంట్రిబ్యూషను ఎందుకు అడగాలి ?

శ్రీ ఎ. మదనమోహన్ :— రాయలసీమకు సంబంధించి అక్కడ పెడుతున్నారు. దానికి 18 లక్షల రూపాయలు మాత్రమే ఇంతకుముందు మంజూరు చేయబడింది. అది మొత్తం 86 లక్షల రూపాయల ప్రోజక్టు. పబ్లిక్ కాంట్రిబ్యూషన్ రానిదే సెకండు ఫేజు టేకప్ చేయము అని చెప్పడం జరిగింది.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి (తిరపతి) :—అమెరికాలో హిందూ టెంపుల్ సొసైటీ అని ఒకటి ఉంది, ఇక్కడినుంచి వెంకటేశ్వరస్వామి విగ్రహాలు అక్కడికి పంపిస్తున్నారు. దానికి వారు పారితోషికంగా కాన్సర్ ఎక్విప్‌మెంటు, ఐయ్ ఎక్విప్‌మెంటు పంపిస్తున్నారు. గౌరవ సభ్యులు కేట్రాక్టు అనేది చిన్న ఆపరేషను అని చెప్పారు. ఆ కేట్రాక్టును అయస్కాంతంలాగ తీయడానికి ఒక ఎక్విప్‌మెంటు ఉంది. పిట్స్‌బర్గ్ నుంచి, ఇంకా అనేక సంస్థల నుంచి అది ఇస్తామని అంటున్నారు. అందుచేత ఈ ఎక్విప్‌మెంటుతో అక్కడ ఒక మంచి హాస్పిటలు పెట్టుకొనడానికి అవకాశం ఉంటుంది. అట్లాగ ప్రాంతీయ హాస్పిటలుగా రూపొందించుకోవచ్చు. అటువంటి ప్రతిపాదన గురించి ఆలోచన చేస్తారా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :— గౌరవ సభ్యులు ఇప్పుడే ఆ సలహా చెప్పినారు. మరి నాకు ఏమీ తెలియదు కదా. కనుక్కొని చెబుతాను.

శ్రీ పాలడుగు వెంకటరావు :— ప్రభుత్వంలో ఏ డిపార్టుమెంటుని ఏమి అడిగినా సర్కారు జిల్లాలను గురించి, మీరు డొనేషను ఇవ్వండి మేము చేస్తాము. అనే మాట చెబుతున్నారు. అది సవ్యమైనది కాదు. చాల బాధాకరమైన

విషయం. కర్నూలులో 18 లక్షల రూపాయలు మీరు ఇచ్చి యూనిట్ మొదలు పెట్టినట్లుగానే ఇక్కడ కూడా అట్లాగే మీరు యూనిట్ మొదలు పెట్టండి. పబ్లిక్‌లో ఎవరైనా దాతలు ఉంటే ముందుకు వస్తారు. దాతలు వచ్చేదాకా పేదవాళ్ళను కంటికి ఆపరేషను చేసుకోవద్దు అనేది మంచిది కాదు. ప్రభుత్వానికి ఇది సర్కారు జిల్లాలను నెగ్లెక్టు చేయడం జరుగుతోంది. అందుచేత అది ఆ రకంగా ఆలోచిస్తారా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :— వాస్తవంగా చెబితే ఇది అసలు ప్రశ్నకు సంబంధం లేదు. కాని గౌరవ సభ్యుల ఆవేదన అర్థం చేసుకొని నేను చెప్పేది ఏమిటంటే సర్కారు జిల్లాలకు మాత్రమే అంటూలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత స్థానికంగా ఉండే ప్రజలను ఇన్‌వాల్వు చేయాలనే, వారిని ఇన్‌వాల్వు చేసినప్పుడే వారు ఇన్‌స్టిట్యూషన్స్‌కి బాగా శ్రద్ధ తీసుకుంటారనే ఆలోచనతోనూ ఇంకా ఎక్కువ ఇన్‌స్టిట్యూషన్స్ ఎస్టాబ్లిష్ చేయాలని ఆలోచనతో, సర్కారు జిల్లాలు గాని, రాయలసీమగాని, తెలంగాణా ప్రాంతంగాని అందరికీ కూడా ఈ పబ్లిక్ కంట్రిబ్యూషన్ సిస్టమ్ పెట్టినాము. ఒక్క సర్కారు జిల్లాలకు మాత్రమే కాదు. అటువంటి మిస్‌గివింగ్స్ మాత్రం గౌరవ సభ్యులకు ఉండవద్దు అని నేను మనవి చేస్తున్నాను 8-40 a. m.

శ్రీ ఎస్. అళ్వార్ దాస్ (విశాఖపట్టణం-1) ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత ఈ కంట్రిబ్యూషన్ సిస్టమ్ పెట్టాము అంటున్నారు. హైదరాబాదులోని ఆర్థోపెడిక్ హాస్పిటల్‌కి ప్రభుత్వం కోటి రూపాయలు పైన బడ్జెట్లులో చూపించింది, ఎంత కంట్రిబ్యూషన్ వచ్చింది ? ఇన్‌స్టిట్యూషన్ డెవలప్ చేస్తున్నారు, మంచిదే. కాని అదే ఇన్‌సిస్టు చేసినట్లయితే బ్యాక్‌వర్డు జిల్లాలకు కష్టము కాదా, దానిని రిలాక్సు చేస్తారా ? హైదరాబాదులో ఏ మాత్రం కంటిబ్యూషన్ వచ్చింది ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :- హైదరాబాదులోని ఆర్థోపెడిక్ హాస్పటల్ ఈ వేళ వచ్చింది కాదు. ఇదివరకే వచ్చింది. ఆ కోటి రూపాయలు 6 పాయింటు ఫార్ములా ఒడంబడికలో శాంక్షనుఅయినది. అందుచేత ఇక ముందు వచ్చే ఏ ఇన్‌స్టిట్యూషన్ అయినా, హైదరాబాదులోగాని, తెలంగాణాలోగాని, సర్కారులోగాని, రాయలసీమలో గాని ఆ ఇన్‌స్టిట్యూషన్స్‌కి పబ్లిక్ కంట్రిబ్యూషనుతో పీపుల్ ఇన్‌వాల్వుమెంటు చేస్తే, మనం ఇంకా ఎక్కువ ఇన్‌స్టిట్యూషన్స్ ఎస్టాబ్లిష్ చేసుకోవాలి అనే సదుద్దేశముతో ప్రభుత్వం ఆలోచిస్తోంది. అటువంటి తారతమ్యము ఏమీ లేదు.

శ్రీ ఇ. సుబ్బారావు :— తాలూకా హాస్పిటల్స్‌లో చిన్న చిన్న జబ్బులు వచ్చినప్పటికీ ప్రయివేటు హాస్పటల్‌కి వెళ్ళవలసిన అవసరం వస్తుంది. కాబట్టి తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో ఒక కంటి డాక్టరును వేయడానికి మీరు ఏమైనా ఆలోచిస్తారా ?

శ్రీ ఎ. మదనమోహన్ :— ఆలోచిస్తాము.

Non-Payment of Stipends to the Health Workers

226—

*879 Q.—Sri V. Sivarama Krishna Rao (Badvel) :— Will the Minister for Health and Medical be pleased to state :

(a) whether it is a fact that stipends are not given to the health workers and health supervisors under the multi-purpose training programme even after the completion of the training, and

(b) if so, the reasons therefor?

శ్రీ ఎ. మదనమోహన్ :

(ఎ) (బి) బహుళార్థక శిక్షణ కార్యక్రమం కేంద్ర ప్రతిపాదిక పథకం. కేంద్రప్రభుత్వ విధానాన్ని అనుసరించి, కేంద్ర ప్రభుత్వం అందజేసిన నిధులనుండి స్టయిపెండ్లు చెల్లించబడుతున్నాయి. వారికి శిక్షణ కాలంలో చెల్లించబడుతున్న జీతభత్యాలుగాక ఈ స్టయిపెండు అదనంగా ఇవ్వబడుతుంది. గత సంవత్సరం అంటే 1977-78 లో కేంద్రప్రభుత్వం స్టయిపెండ్లకుగాను తగినన్ని నిధులు కేటాయింపు చేయనందునా, కేంద్రప్రభుత్వం శిక్షణా కాలాన్ని పొడిగించినందునా శిక్షణపొందే కొంతమంది అభ్యర్థులకు స్టయిపెండులు చెల్లించడానికి సాధ్యపడలేదు. ఆ అభ్యర్థుల వివరాలు ఈ దిగువన ఇవ్వబడ్డాయి.

| | బహుళార్థక హెల్తువర్కర్లు | | బహుళార్థక హెల్తుసూపర్వైజర్లు | |
|---|---|---|---|---|
| | 1977-78 | | 1977-78 | |
| | పురుషులు | స్త్రీలు | పురుషులు | స్త్రీలు |
| కేంద్రం పేరు : ప్రాంతీయ ఆరోగ్యకుటుంబ నియంత్రణ శిక్షణ కేంద్రం, హైదరాబాదు | 23 | 18 | 10 | 4 |
| ప్రాంతీయ ఆరోగ్యకుటుంబ నియంత్రణ శిక్షణ కేంద్రం, కర్నూలు. | 173 | 164 | 145 | 41 |

అయితే, ఈ కార్యం నిమిత్తం అదనపు నిధులు అందజేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. నిధులు అందచేయబడిన వెంటనే అభ్యర్థులకు స్టయిపెండ్లు చెల్లించడం జరుగుతుంది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :— కేంద్రప్రభుత్వం నిధులు అందజేస్తే వారికి స్టయిఫండు యిస్తామని అన్నారు. కేంద్రప్రభుత్వం నిధులు అందచేయనప్పుడు మీరు ఎందుకు కార్యక్రమం ప్రారంభించాలి, ఇప్పుడు కార్యక్రమం ప్రారంభించి వారికి ట్రయినింగ్ ఇచ్చిన తరువాత వారికి స్టయిఫండు ఇవ్వకుండా ఎందుకు ఉండాలి ? అందువల్ల కేంద్రప్రభుత్వము యొక్క నిధుల

కొరకు ఎదురు చూడకుండా తాత్కాలికంగా రాష్ట్రప్రభుత్వము ఏదైనా దానికి పథకము వేసి నిధులు సమకూరుస్తుందా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :- ఇది 100 పర్సెంటు భారత ప్రభుత్వ సబ్సిడైజ్‌డ్ స్కీము. దీంట్లో రాష్ట్రప్రభుత్వానికి ఏమీ నిమిత్తం లేదు. మొత్తం డబ్బు కూడా కేంద్రప్రభుత్వమే ఇస్తుంది వారి డబ్బునుబట్టి వారి డైరెక్షన్ బట్టి మేము అట్లా శిక్షణ ఇస్తాము. ఇది అనంగా వారికి ఇవ్వబడుతుంది. కాని యిక్కడ ఏమి అయింది అంటే వీరు ముందు 8 వారాలు ట్రయినింగు అని 60 వీక్స్ ట్రయినింగు అనడం జరిగింది. కేంద్రప్రభుత్వం కొద్దిగా ఆలస్యం చేయడం ద్వారా డబ్బు అప్పుడు తీసుకొని వారికి ఇవ్వలేకపోయినాము. కేంద్రప్రభుత్వానికి మళ్ళీ వ్రాయడం జరిగింది. తప్పకుండా వస్తుంది. మేము వారికి ముట్టచెబుతాము.

Release of Grants to the State Council for Child Welfare

228—

*231-Q.—Sarvasri G. Latchanna (Sompeta), Poola Subbaiah and K.B. Siddaiah (Puttur) :—Will the Minister for Tourism be pleased to state:

(a) the total amount of grants released to the State Council for Child Welfare during the past 3 years :

(b) whether the allegations of mismanagement and misappropriation levelled against the functionaries of the Council have been enquired in to and if so the result thereof; and

(c) whether the Council is conducting its activities and if so, the details of the executive set up?

Minister for Tourisme Woman and Child Welfare (Smt. Roda Mistry):—

| | | | |
|---|---|---|---|
| (a) | 1975-76 | .. | Rs. 65,000/- |
| | 1976-77 | .. | Rs. 65,000/- |
| | 1977-78 | — | —— |

(b) Yes Sir, A house committee has been constituted to enquire and submit a report to the Andhra Pradesh State Legislature. The house committee has submitted its report to the Legislature which is under print.

(c) Yes Sir. The elections have not yet been conducted for the set up of excutive to the Council. The court has appointed an advocate to conduct the elections. The result of the same is await.

శ్రీ గౌతు లచ్చన్న :—ఈ రిపోర్టు ఎప్పుడు సబ్‌మిట్ చేశారు ? దీని తాలూకు కాపీలు మంత్రిగారు దయచేసి మన హౌసు మెంబర్స్ అందరికీ అందచేస్తారా ? ఆ రిపోర్టుయొక్క వివరాలు ఏమిటి ? వారు ఆ రిపోర్టులో చెప్పిన సారాంశం ఏమిటి ?

* Smt. Roda Mistry:—The report was submitted on 30th December, 1977. It has not been circulated to the Members.

శ్రీ గౌతు లచ్చన్న :—టేబిల్ ఆఫ్ ది హౌసు అంటే మళ్లీ దానికి ఒక టైము రావాలి. స్టడీ చేయాలి. సర్క్యులేట్ చేయాలి I want to know the summary of the report as to whether the allegations are substantiated. What is the actual report and what is the action that is proposed by the Government to take on the report.

* Smt. Roda Mistry:—How is it possible for the Government to give a summary when they have not yet recived the report. The report has been read by me by going over to the Assembly Library, because, the question was put earlier and it was thought necessary that I should brief myself. But the Hon. Members informed that it is not very complementary. I cannot give information on the report off-hand, but if the Hon. Member so desires, we will strongly request the Assembly and the printing press to expedite and circulate the report to the Hon. Members

Sri Gouthu Latchanna:—Thanks for the assurance. The Minister says that the Govevnment has not received the report but placed on the able of the House. Is it the practice of the Government to place the report first on the Table and then look into the matter.

*Smt. Roda Mistry:—The Hon. Member should know that the report is submitted to the Legislature by the Committee and they placed it on the table of the House. The Government has nothing to do with it.

మిస్టర్ స్పీకర్ :—లెజిస్లేచర్ కమిటీ ఎప్పాయింట్ చేశారా?

*Smt Roda Mistry:—It is a House Committee.

Sri. Gouthu Latchanna :—Now you are in September. It was submitted to the Legislature in December. So, during all these nine month show long it has travelled and how long it will travel to reach the Government ?

* Smt. Roda Mistry :—On my behalf to give any assurance is out of context. The report is printed for the Assembly by the Press we will also use our efforts with the Government Press to see that the House receives the report very soon.

శ్రీ పూల సుబ్బయ్య :—హౌసు కమిటి ఈ విషయాలలో దర్యాప్తు చేసింది దాంట్లో ఉన్న సేలియంట్ ఫీచర్సు ఏమిటన్నది తప్పకుండా చెప్పాలి. చాలా ఫండ్సు మిస్ అప్రాప్రియెట్ అయ్యాయి. పసిపాపలకు సంబంధించిన ఫండ్సు మిస్ అప్రాప్రియేటు అయ్యాయని హౌసు కమిటి దర్యాప్తు చేసింది, ఆ విషయాలు ఏమిటి అని చెప్పకపోవడం తంతవ్యం కాదు. దానికి ఈ సంవత్సరంకూడా ఏమీ ఫండ్సు కేటాయించబడలేదు. ఈ సంవత్సరం గ్రాంటు కేటాయించండి. మిస్ అప్రాప్రియేషన్ ఆఫ్ ఫండ్సు గురించి ఏమి చర్యలు. ఎవరిమీద, ఎట్లా తీసుకుంటారు చెప్పకుంటె ఎట్లా ?

Smt. Roda Mistry :—The Andhra Pradesh Welfare Fund the funding authority-has set up a Committee to go and inspect the institution. Actually the grant is not given by the Government directly.

Sri Poola Subbaiah :—You have instituted a Committee and that too it is a House Committee. House Committee is an august Committee which has enquired into the matter. When such a Committee has enquired into the matter the salient features of the Committee have to be explained to the House. That is the purpose of the question and the question being that amounts were misappropriated. Therefore, you have to enquire and take necessary action on the persons who are connected with it. This year you have not allotted funds at all for children. Why ?

* Smt. Roda Mistry :—As soon as the report is in our hands we shall take whatever action that is required. Unless we receive the report it is difficult for any department to take action. Regarding funds, due to the commotion and the House Committee's remarks and the information available with the Government as well as with the funding authority i.e. the Andhra Pradesh Welfare Fund, the grant has not been released. We will take action as soon as the report is given to us by the Assembly.

Filling up of Certain Vacancies in the Endowments Department

229—

*383 Q.—Sri D.K. Satya Reddy (Gadval) :—Will the Minister for Planning and Endowments be pleased to state :

(a) the particulars of vacancies to the post of Deputy Commissioners, Assistant Commissioners and Executive Officers in the Endowments Department and the action taken to fill up the said posts ;

(b) the procedure adopted to fill up the vacancies; and

(c) whether it is in accordance with Six Point Formula ?

ప్రణాళిక, దేవాదాయ శాఖామాత్యులు (శ్రీ వి. వెంకటనారాయణ) :

(ఎ) డిప్యూటీ కమీషనర్లు, ఎగ్జిక్యూటివు ఆఫీసర్ల ఖాళీలు లేవు. అయితే అసిస్టెంటు కమీషనర్ల కేడరులో ఈ క్రింది ఖాళీలు ఉన్నాయి.

1. ఎగ్జిక్యూటివు ఆఫీసరు, శ్రీ కాళహస్తీశ్వరస్వామి దేవస్థానం, శ్రీ కాళహస్తి.

2. దేవాదాయ శాఖ అసిస్టెంటు కమీషనరు, అనంతపురం.

3. ఆభరణాల తనిఖీ అధికారి.

4. అభరణాల తనిఖీ అధికారి.
5. జంట నగరాల అసిస్టెంటు కమీషనరు.
6. అసిస్టెంటు కమీషనరు, హైదరాబాదు (గ్రామీణ)
7. ఎగ్జిక్యూటివు ఆఫీసరు, సీతారాంబాగ్ దేవస్థానం, హైదరాబాదు సిటీ.
8. అసిస్టెంటు కమీషనరు, నిజామాబాదు.
9. అసిస్టెంటు కమీషనరు, నల్గొండ.
10. అసిస్టెంటు కమీషనరు, ఖమ్మం.
11. అసిస్టెంటు కమీషనరు, వరంగల్లు.

రాష్ట్రపతి ఉత్తరువు క్రింద అసిస్టెంటు కమీషనర్ల ఉద్యోగాలు స్థానికులకు ప్రత్యేకించబడ్డాయి. అమలులో ఉన్న నియమాలననుసరించి ఆ ఉద్యోగాలు భర్తీ చేయబడతాయి.

వేరు నియామకం ద్వారా, బదిలీ ద్వారా వీటిని భర్తీ చేయటానికి చర్య తీసుకోబడింది. 4 గురు అసిస్టెంటు కమీషనర్సు డైరక్టుగా వచ్చారు. ఇద్దరు ప్రమోషను మీద వచ్చారు. ఒక డెప్యూటి కమీషనరుకు రివర్షను వచ్చింది. అందుచేత ఈ విధంగా భర్తీ చేయబడింది.

(సి) ఉన్నదండీ.

శ్రీ డి. కె. సత్యారెడ్డి:— 6 సూత్రాల పథకం క్రింద 4 గురిని రిక్రూట్ చేశారు. అది ఒక రిజీయన్ వారిని చేశారు. అది 6 సూత్రాల పథకానికి వ్యతిరేకం. దానిని మంత్రిగారు సత్యానికి కొంచెం దూరంగా చెబుతున్నారు. సిటిలో ఉన్నప్పుడు ఒక రిజీయన్ వారిని చేస్తున్నారు కనుక దాని విషయంలో ఏక్షన్ తీసుకుంటారా ?

శ్రీ పి. వెంకటనారాయణ:-డిప్యూటీ కమిషనర్ ఉద్యోగానికి 6 సూత్రాల పథకం వర్తించదు. అసిస్టెంటు కమీషనర్లు 4 గురు రిక్రూట్ చేయబడ్డారు. వారు అండర్ ట్రయినింగు, 30 సెప్టెంబరు తరువాత వారికి పోస్టింగ్సు దొరుకుతాయి.

శ్రీ డి. కె. సత్యారెడ్డి:— 6 సూత్రాల పథకం వర్తించదా ? 4 గురికి రిక్రూట్ చేసినారు. వారిని ఒకే రిజీయన్ వారిని చేసినారు. ఇది హాస్యాస్పదంగా ఉంది. ఇక్కడ సిటిలో ఉన్న వారు ఒక సర్టిఫికెట్ తీసుకువస్తారు. ఇక్కడ ఉండని వారు వస్తారు. ఇక్కడి వారికి చాలా అన్యాయం జరుగుతున్నది. మంత్రిగారు దీనిని ఏమన్నా ఆలోచిస్తారా ?

శ్రీ వి. వెంకటనారాయణ:- అది సర్వీసు కమీషన్ ద్వారా చేయబడుతుంది.

శ్రీ కె. బి. చెన్నమల్లప్ప (రాయదుర్గ్):- అనంతపురం అసిస్టెంటు కమీషనర్‌గారి పోస్టింగ్సు అమలు పరచినారా? పరుస్తున్నారా? ఎప్పుడు అమలు పరుస్తారు?

శ్రీ వి. వెంకటనారాయణ :- అసిస్టెంటు కమిషనర్స్ ట్రయినింగు ఈ నెల ఆఖరుకు పూర్తి అవుతుంది. రావడంతోటే వారికి పోస్టింగ్సు ఇస్తారు.

శ్రీ డి. కె. సత్యారెడ్డి:- సర్వీసు కమీషనుకు ఈ 6 సూత్రాల పథకం వర్తిస్తుందా లేదా? ఈ రిక్రూటు చేసిన 4 గురిని 6 సూత్రాల పథకం క్రిందనే చేశారా?

శ్రీ వి. వెంకటనారాయణ:- 6 సూత్రాల పథకం క్రిందనే వారికి పోస్టింగ్సు ఇస్తారు.

శ్రీ డి కె. సత్యారెడ్డి:-సర్వీసు కమిషన్‌లో సెలక్షను అయిన తరువాత వాళ్ళకు ఆటోమాటిక్‌గా అప్పాయింట్‌మెంట్సు వస్తాయి. ఇప్పుడు ట్రయినింగులో పెట్టి వాళ్ళకు అప్పాయింట్‌మెంట్స్ ఇస్తున్నారు. ఒకే రిజియన్‌కు చెందిన వారిని చేశారని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

శ్రీ వి. వెంకటనారాయణ:- సూపరింటెండెంట్సులో నుంచి బై ప్రమోషన్ వారికి కొంత కోటా ఉన్నది. ఆ ప్రకారం చేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్: - 4 గురు అసిస్టెంటు కమీషనర్సును సర్వీసు కమీషన్ రిక్రూట్ చేసిందన్నారు కదా. వారు 4 గురూ ఒకే రిజియన్‌కు చెందిన వారు అని అంటున్నారు.

శ్రీ వి. వెంకటనారాయణ :—డెప్యూటి కమిషనర్స్ విషయం నేను మనవి చేశాను. అసిస్టెంటు కమిషనర్స్ ప్రమోషన్ ద్వారా వచ్చారు. They are awaiting posting orders. Posting orders will be given according to Six Point Formula.

శ్రీ కె.ఎ.ఎన్. శుక్త (హరిశ్చంద్రపురం):—సర్వీసు కమిషన్‌వారు ఇటీవల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సును రిక్రూట్ చేసినప్పుడు మా శ్రీకాకుళం జిల్లాలో సెలక్టు అయిన కెండిడేటును కర్నూలులో పోస్టింగు ఇచ్చారు. ఇది 6 సూత్రాల పథకం క్రింద ఎలా సరైందో అర్థం కావడం లేదు, దానిని పరిశీలిస్తారా?

Sri V. Venkatanarayana ;—I want notice.

శ్రీ డి. కె సత్యారెడ్డి :—నలుగురు డెప్యూటి కమిషనర్సులో ఇద్దరిని ప్రమోట్ చేశాము అన్నారు. సెలక్షను చేసిన వారిలో అందరూ ఒకే రిజియన్ వారు ఉన్నారు. సర్వీసు కమిషనుకు ఈ 6 సూత్రాల పథకం వర్తిస్తుందా లేదా

శ్రీ వి. వెంకటనారాయణ :—వారి పోస్టింగ్సు, నియామకము సిక్స్ పాయింటు ఫార్ములా ప్రకారమే జరుగుతుంది.

CONDUCTING OF CENSUS OF GOVT. EMPLOYEES BY BUREAUE OF ECONOMICS & STATISTICS DURING 1977.

230—

*232 Q.—Sri Srinivasa Rao (Nagarkurnool) :—Will the Minister for Planning and Endowments be pleased to state :

(a) whether it is a fact that census pertaining to Government employees and those of public sector undertakings were conducted by the Bureaue of Economics and statistics during 1977 and

(b) whether it is also a fact that as per the report the rule of reservations in respect of weaker sections was not adhered to ?

శ్రీ వీరమాచనేని వెంకట నారాయణ :—(ఎ) అవునండి. 1-6-1976వ తేదీ నాటికి రాష్ట్ర ప్రభుత్వంలోను, స్థానిక సంస్థలలోను, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలలోను పని చేస్తున్న ఉద్యోగుల లెక్కలు 1976లో తయారుచేయబడినాయి. ఆ నివేదికకు తుదిరూపం ఇయ్యబడుతున్నది.

(బి) ఈ లెక్కలు 1-6-1976 నాటికి ఎంతమంది ఉద్యోగంలో ఉండేది మాత్రమే తెలుపుతున్నాయి కాని రిజర్వేషను నియమం పాటించారా లేదా అనే అంశానికి వర్తించవు.

SCHOOLS WITHOUT TEACHERS IN VINJAMOORU AND UDAYAGIRI PANCHAYATI SAMITHIS

231—

* 1-G. Q.—Sri M. Venkaiah Naidu :—Will the Minister for Education be pleased to state :

(a) whether it is a fact that some schools (single teacher schools and other schools) in Vinjamooru and Udayagiri Panchayati Samithis are functioning without teachers.

(b) if so. from when ;

(c) whether there were any representations from the concerned authorities for posting of the teachers ; and

(d) if so, the action taken thereon ?

విద్యాశాఖా మాత్యులు (శ్రీ బి. వెంకట్రామ రెడ్డి) :—(ఎ) నిజమేనండి,

(బి) ఉదయగిరి సమితిలో 1-8-77 వ తేదీ నుండి వింజమూరు సమితిలో 1-11-77 నుండి ఈ పాఠశాలలు ఆ విధంగా పని చేస్తున్నాయి.

(సి) వింజమూరి సమితిలోని ఒక పాఠశాలకు సంబంధించి మాత్రం విన్నపం ఒకటి ఉంది.

(డి) ఇతర అప్పర్ ప్రయిమరీ పాఠశాలల నుండి ఉపాధ్యాయుల్ని తీసుకొనివచ్చి పై రెండు సమితులలోను ఉన్న ఖాళీలన్నిటిని భర్తీచేయడం జరిగింది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—మంత్రిగారికి సమాధానము సరిగా అందినట్లు లేదు. నేను సమితి సమావేశానికి అధ్యక్షత వహించాను. సమితిలో 1-8-77 నుండి ఈ ఖాళీలున్నాయి. ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయి అంతకు ముందువరకు స్కూల్సులో ఉపాధ్యాయులు లేరు. పిల్లకాయలు లేరు. వారు ఇష్టము వచ్చినట్లుగా జరుపుకుంటున్నారు. ఇప్పుడు ఏమో డబుల్ టీచర్స్ ఉన్నచోట్ల నుండి ఒక్కో టీచరును తీసుకువచ్చి వేశాము అంటున్నారు. గత నెల 29న సమితి మీటింగ్ జరిగింది. అప్పటి వరకు ఖాళీలు భర్తీ చేసినట్లు లేదు. కలెక్టరు గారు18మందిని మాత్రమే ఎలాట్ చేశాము అన్నారు. 20 ఖాళీలు ఉంటే 18మందిని ఎలాట్ చేస్తే ఈ 20 ఖాళీలను ఎట్లా భర్తీ చేయగలరు ఏ తేదీ లోపల ఈ ఖాళీలన్నీ భర్తీ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

శ్రీ బి. వెంకటరామరెడ్డి :—గౌరవ సభ్యులకు వచ్చినటువంటి సమాచారము ఎంతవరకు కరక్టో నేను చెప్పలేను. ఆయన వివరాలు చెప్పలేదు. నా దగ్గర ఏ స్కూలులో ఎప్పటి నుంచి ఖాళీలు ఉన్నాయో ఆ వివరాలు అన్నీ ఉన్నాయి. వాటి అన్నిటిలో కూడా అప్పర్ ప్రైమరి స్కూల్సు నుంచి టీచర్స్‌ని తీసుకువచ్చి వేశారు. అంతే కాకుండా అంతకుముందు పేనల్స్‌లో కాండిడేట్స్ ఎవరు లేకపోయినారు. అందువల్ల ఎక్కడయినా టీచర్సు లేరని చెపితే తప్పక చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. వెంకటయ్యనాయుడు :—అసలు ప్రశ్న అది కాదండి. వారు చెప్పేది కరక్టే. అప్పర్ ప్రైమరి స్కూల్సు నుంచి టీచర్సుని తీసుకువచ్చి సింగిల్ టీచర్ స్కూల్సులో వేశారు అనుకుందాము. మరి ఖాళీలు అంటూ ఉన్నాయి కదా ! ఎక్కడెక్కడో కొత్త కాలేజీలు, స్కూల్సు పెడుతున్నామని చెప్పి ఉన్న స్కూల్సులోని టీచర్సుని తీసివేస్తే ఏట్లాగ ? ఇప్పుడు ఉన్న ఖాళీలను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు. గ్రామాలకు వెడితే అక్కడివారు ఒకటే అడుగుతున్నారు. మీరు మిగతావిఏమీ లేకపోయినా కనీసం టీచర్సుని వేయించమని అడుగుతున్నారు. ఎప్పటిలోగా భర్తీ చేస్తారు. ఇది రావడం రెండవసారి. ఇదివరకు కాల్ అటెన్షన్ మోషన్‌లో మనము చర్చించాము. మంత్రిగారి దృష్టికి తీసుకు వచ్చాము. మంత్రిగారిని డేట్ చెప్పమంటున్నాను.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి:—గౌరవ సభ్యులు చెప్పినటువంటి విషయము వాస్తవమే. ఖాళీలు ఉన్నాయని చెప్పిన మాట నిజము. ఈ ఖాళీలను భర్తీ చేయడానికి జిల్లా పరిషత్తులనుండి పేనల్స్ తెప్పించి అందులోవారినే అప్పాయింట్ చేయవలసిన పరిస్థితి ఉంది. మరి పంచాయతీరాజ్ శాఖవారు పంపించమన్నా పంపించకపోవడం వల్ల ఈ ఖాళీలలో ఇతర స్కూల్సునుండి ఏమీ ఇబ్బందిలేకుండా ఉండడానికి తీసుకొనే ఏర్పాటు జరిగింది. ఇది పంచాయతీరాజ్ శాఖకు, విద్యా శాఖ సమన్వయానికి సంబంధించిన విషయము. ఇది ఒక నెల్లూరు జిల్లాలోనేకాదు ఇతర జిల్లాలో కూడా ఈ పరిస్థితి ఏర్పడింది. పంచాయతీరాజ్ శాఖతో వెంటనే సంప్రదించి తగిన నిర్ణయము తీసుకొనేలా చూస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:—వెంటనే అంటేకాదు. చాలాఅన్యాయం జరుగుతోంది. మేము అక్కడికివెళ్లి సమితి మీటింగులకు అధ్యక్షతవహించే పరిస్థితి లేకుండా పోతోంది. ఈ సారి టీచర్సు పోస్టులు ఫిలప్ కాకుండా అక్కడికి వెడితే బహుశా మమ్ములను మీటింగులకు రానివ్వరు. పంచాయతీరాజ్ శాఖ, విద్యాశాఖ ఒకే ప్రభుత్వము క్రింద ఉన్నాయి. ఒకే మంత్రిగారి క్రింద పనిచేస్తున్నాయి.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—మీరు సెషను అయి ఇంటికి పోయేలోపల చూస్తాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :-సెషను అయ్యేలోపల అంటే చాలా రోజులు అవుతుంది. రేపు 29 సమావేశానికి నేను వెళ్ళాలి.

శ్రీ పూల సుబ్బయ్య :—మరల ఎలక్షనులు జరిగి కొత్తగా ఎన్నికోబడిన జిల్లా పరిషత్తు అధ్యక్షులు వచ్చేంతవరకు బేన్ చేయడం జరిగింది. అనేటటువంటి విషయం మీకు తెలుసా, అది వాస్తవమేనా. అల్లయితే ఇక విద్యాబోధన ఎట్లా జరుగుతుంది ? ఆ బేన్‌ను తొలగించి ఖాళీలన్నిటిని ఫర్తి చేస్తారా ?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—ఆ బేన్ ఆర్డరు మాత్రము నాకు తెలిసినంత వరకు ఏ మాత్రము లేదు. ఆయన దగ్గర ఏదయినా కాపీ ఉంటే ఇస్తే I will certainly look into it.

మిస్టర్ స్పీకరు :—మీ దగ్గర కాపీ ఉంటే ఒకటి వారికి ఇవ్వండి.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి ;—ఈ ఖాళీలన్నిటికి కూడా పేనల్స్‌లోంచే కాండిడేట్సును తీసుకోవాలి. ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా చేస్తామని చెపుతున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య :—పంచాయతీరాజ్ డిపార్టుమెంటుకు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకు సమన్వయము లేదు కాబట్టి పంచాయతీరాజ్ వారు ఇచ్చిన బేన్ విషయం వారికి తెలియదు వాస్తవంగా. అందువల్ల వారిద్దరూ సహయోధ్యపడి ఆ బేన్‌ను తొలగించుతారా ?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :-మాకు ఏమీ అయోధ్య లేదు. మేము సహయోధ్య తోనే అది పూర్తి చేస్తామని చెపుతున్నాను.

శ్రీమతి మల్లు స్వరాజ్యం (తుంగతుర్తి) :—మా సమితిలో 32 టీచర్సు ఖాళీలు ఉన్నాయి. ముగురు టీచర్సు అవసరం ఉన్న చోట్ల యిద్దరినే వేసి సర్ది నప్పటికి ఇంకా తండాలలోనూ, హరిజనవాడలలోనూ ఉన్న 7 ప్రాథమిక పాఠ శాలలను మూసుకు కూర్చున్నారు. మనకేమో చదువుకొన్న వారు లక్షోల్లలుగా ఉన్నారు. టీచర్సు ఏమో తక్కువగా ఉన్నారు. వారిని అప్పాయింటు చేయ డానికి అడ్డంకులు ఏమిటి. మీరు కాలేజీలలో కూడా స్ట్రెంగ్తును పెంచడంవల్ల అక్కడ కూడా ఖాళీలు వచ్చాయి. దీనికి ఏమయినా ఏర్పాటు చేస్తున్నారా? నేను తమరికి ఈ సమస్య మీద స్వయముగా మనవి చేశాను. మొత్తం టీచర్సును. లెక్చ రర్సును వెంటనే పోస్టు చేసి ఆ ఖాళీలను పూర్తి చేయడానికి ఏర్పాట్లు చేస్తారా ?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :— కాలేజీలు కాని, స్కూల్సు గాని నామకా మాత్రమే ఉండి ఉపాధ్యాయులు లేకుండా ఉండడము అనేది గౌరవ సభ్యులకు ఎంత బాధాకరమో నాకు కూడా అంత బాధాకరమే. అయితే పంచాయతీ రాజ్ డిపార్టుమెంటుకు ఎడ్యుకేషను డిపార్టుమెంటుకు సమన్వయం కావాలన్న విషయంలో మేము ఇద్దరము కలిసి ఒక మీటింగు ఏర్పాటు చేసి ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయో వాటికి పేనెల్సునుంచి కాండిడేట్సును తీసుకొని, ఒక వేళ ఆ పేనెల్సులో కాండిడేట్సు లేకపోతే మరొక కాండిడేట్సును పెట్టి ఆ ఖాళీలు పూర్తి చేయడానికి నిర్ణయము జరుగుతుందని చెపుతున్నాను. గౌరవ సభ్యులకు ఎంత ఆవేదన ఉందో ప్రభుత్వానికి కూడా అంతే ఆవేదన ఉంది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—ఒక డైరక్షను ఇవ్వండి. ఇద్దరము కలసి కూర్చొని ఈ సెషను అయ్యేలోపల అన్ని ఖాళీలను పూర్తి చేస్తామని ఈ సభకు హామీ ఇవ్వమనండి.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—డైరక్షనుతో నిమిత్తం లేకుండానే నేను ముందు చెప్పాను.

Sri M.Venkiah Naidu:—We were given assurances. The Panchayat Raj Minister has given assurance and now the Education Minister is giving assurance. .

Sri B. Venkatram Reddy:— Let some time is given to me.

మినిష్టర్ స్పీకరు :—సెషను అయ్యేలోపల చేస్తామని చెప్పారు.

శ్రీ సి. జంగారెడ్డి :—ఈ మధ్య పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు మాకు సమితి సమావేశాలకు అధ్యక్షత వహించే అధికారము ఇచ్చారు. మేము మీటింగులకు వెళ్ళినప్పుడు అక్కడ సమితులలో 10, 15 టీచర్సు పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెపుతున్నారు. ఈ ఖాళీలను పూర్తి చేయడానికి ఏమి ఆటంకాలు ఉన్నాయి ?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి : - సక్రమమైన పద్ధతిలో సమన్వయము చేసుకోక పోవడమే ఆటంకము. సక్రమంగా అక్టు చేయకపోవడమే ఆటంకము. దాని గురించి మాట్లాడుతామని చెపుతున్నాను కదా !

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్):—టీచర్, ప్యూపుల్ రేషియోను అనుసరించి టీచర్ పోస్టులు క్రియేట్ చేసే ఉద్దేశము ప్రభుత్వానికి ఉందా ?

Sri B. Venkatram Reddy : —It is a seperate question.

## Dispute between the management of S.K.P.V.V. Hindu High School and the Teaching Staff

233—

*5-N Q.-Sri M. Omkar (Narasampet) :—Will the Minister for Education be pleased to state :

(a) whether it is a fact the Krishna District Collector, District Educational Officer and Tahasildar of Vijayawada intervened on 17-2-78 for settling the dispute that arose between the management of S.K.P.V.V. Hindu High School management Vijayawada and the teaching staff and the dispute was settled and agreement was made thereon;

(b) whether it is also a fact that due to the intervention of the said officers the fast unto death observed by the teaching staff from 12-2-1978 was withdrawn on 17-2-1978; and

(c) whether it is also a fact that the said management is not complying with the said agreement?

శ్రీ బి. వెంకటరామ రెడ్డి:- (ఎ) (బి) వాస్తవమేనండీ. కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారి, విజయవాడ తహసిల్దారు జోక్యం కల్పించుకొని వివాదాన్ని పరిష్కరించారు.

(సి) కాదండి, సదరు పాఠశాల మేనేజిమెంటు ఒప్పందప్రకారం సిబ్బంది కోర్కెలు అనేకం పాటిస్తున్నది.

9-20 a. m. శ్రీ ఎమ్.ఓంకార్ :—నాకు తెలిసినట్టు యిన్‌ఫర్మేషన్ వున్నది. మేనేజిమెంట్ ఏ ఒక్క కోరికను కూడ అంగీకరించలేదు. ఆ మేనేజిమెంట్ మీద యింతవరకు ఉన్నటువంటి ఆరోపణలు కట్టవున్నది. ఇదంతా కావాలంటే మంత్రిగారికి అందజేస్తాను. రెండు విషయాలలో నాకు హామీ కావాలి. 1967 లో నాన్ ప్లాన్ పోస్టు ఏవైతే క్రియేట్ చేశారో వాటిని ఈ రోజు వరకు పర్మనెంట్ చేయకపోగా వారికి సంవత్సరాల తరబడి జీతాలు యివ్వడంలేదు. రెండవది, అనేకమందిమీద కక్షసాధింపు చర్యలు ట్రాన్స్‌ఫర్స్ చేశారు. పనిష్‌మెంట్స్ యిచ్చారు. వారికి యిచ్చిన ఫామిలి బెనిఫిట్ ఫండ్స్ వంటివి కూడ ఆపివేశారు. అవన్నీ మంత్రిగారు జోక్యం చేసుకొని ఆ సమస్యలన్నిటికి న్యాయం కలుగజేసే విధంగా హామి కావాలి. రూల్స్‌కు విరుద్ధంగా అక్రమ పద్ధతుల ద్వారా పిల్లల దగ్గర డొనేషన్సు వసూలు చేయడం, వాటికి లెక్కలు సరిగా లేకపోవడం, లక్షల రూపాయలు మిస్‌ఎప్రాప్రియేషన్ మేనేజ్‌మెంట్ వైపునుంచి జరగడం యివన్నీ ఉన్నాయి. ఏ అధికారి అయినా విచారించడానికి అక్కడికిపోయి ఆ ప్రభావానికి లోనై భయపడి జంకి వెనక్కు వస్తున్నారు తప్ప ఎవరూకూడ విచారించడం లేదు. కాబినెట్‌మీద వారి యిన్‌ఫ్లుయన్స్ ఏ మోతాదులో వున్నదో యిప్పుడు నేను చెప్పడం యిబ్బంది అయిన విషయం. వాటన్నిటి గురించి ఎంక్వయిరి జరిపించాలి. చేసిన ఒప్పందం అమలు జరపడం, మేనేజ్‌మెంట్ చేసిన మిస్‌ఎప్రాప్రియేషన్ మీద ఖచ్చితమైన ఎంక్వయిరి పెట్టి చర్య తీసుకోవడం. ఈ రెండు చర్యలు తీసుకుంటారా ?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—14-8-78 వ తేదీన జిల్లా ఎడ్యుకేషన్ ఆఫీసర్ గారి దగ్గరనుంచి వచ్చిన యిన్‌ఫర్మేషన్ ప్రకారం వారు కోరినటువంటి 12 డిమాండ్స్‌లో సంతృప్తికరంగా జరిగినది అని నేను అర్థం చేసుకొనే రకంగా నాలుగు డిమాండ్స్ మానేజిమెంట్ ఒప్పుకోవడం జరిగింది. దాని ప్రకారం చేయడం జరిగింది. మిగతా డిమాండ్సు విషయంలో చర్య తీసుకుంటున్నామనే

రిపోర్టు నాకు వచ్చినది. నేను అది పరిశీల్ఞ చేస్తాను. ఓంకార్ గారు ఎప్పుడైనా సరే ఆఫీసులో నాతో కూర్చొని, ఆ రిప్రజంటేషన్స్ తీసుకువచ్చి తీసుకొన్న చర్యను చెక్ చేసుకొన్న తరువాత యింకా ఏమైనా కొరవ ఉండేటట్లయితే చర్య తీసుకుంటాము. ఈ విషయంలో ఎవరి యిన్ఫ్లుయన్స్ మమ్మల్ని ఏమి చేయగలిగే శక్తి లేదని సభాముఖంగా హామీ యిస్తున్నాను.

## U.G.C. Scales to Agricultural University Staff

234—

*204 Q.- Sarvasri N. Raghava Reddy, (Nakrekal) and A. Laxminarayana(Miriyalguda):-Will the Minister for Agriculture be pleased to state:

(a) the reasons for the delay by the Government to extend V plan UGC scales of pay to Instructor/Research Assistant/BLEO's of the A.P. Agricultueal Universities, though I. C. A. R. has agreed to share 80% expenditure and the Board of Management has agreed to the same;

(b) whether the decision of the Board of Management in this regard is not binding with the Goverement; and

(c) if so, whether it will not lead to discriminatory treatment while implementing V Plan U.G.C. Scales in the Agriculture Uuiversity?

వ్యవసాయ శాఖామాత్యులు(శ్రీ వై. వెంకట్రావు):-(ఎ)ఈ ప్రతిపాదనను ఆమోదిస్తే, రాష్ట్రప్రభుత్వం అధిక మొత్తంలో అన్నృతవయం భరించాల్సి ఉంటుంది అందువల్ల ఈ ప్రతిపాదనను జాగ్రత్తగా పరిశీలించవలసివున్నది.

(బి) లేదండి.

(సి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎమ్. ఓంకార్:— ఎప్పుడు పరిశీలిస్తారు ?

శ్రీ వై. వెంకటరావు:— దాదాపు 25 లక్షల రూపాయలు పైనాన్షియల్ యింప్లికేషన్ వున్నది. ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్స్ కాడర్ కు జనవరితో యు జి.సి. స్కేల్స్ ఎక్స్టెండ్ చేయడం జరిగింది. వీరికి కూడా బాగా యాక్టివ్ కన్సిడరేషన్లో వున్నది.

శ్రీ ఎమ్. ఓంకార్:— ఆ ఫైనాన్షియల్ బాటిల్ నెక్ తొలగించేదానికి ఆలోచిస్తారా ?

శ్రీ వై. వెంకటరావు:— అందుకనే యాక్టివ్ కన్సిడరేషన్లో వున్నది. తప్పనిసరిగా ఆలోచిస్తామని మనవి చేస్తున్నాను.

## Production of Sulphuric Acid by Hyderabad Chemicals and Fertilisers Ltd. During, 1977

235—

*300-Q.—Sri S. Jaipal Reddy :—Will the Minister for Agriculture be pleased to state :

(a) the total quantity of sulphuric acid produced by M/s Hyderabad Chemicals and Fertilisers Ltd. during 1977;

(b) the quantity sold to a Bombay party and the rate at which it was sold;

(c) whether this sale was notified and quotations were called for ;

(d) whether any complaints were made against the sale to the Bombay party at rates lower than the sale market rate; and

(e) if so, the action taken ?

శ్రీ వై. వెంకట్రావు :—

(ఎ) 10,462 మెట్రిక్ టన్నులు

(బి) వివరణ సభా సమక్షములో ఉంచబడింది.

(సి) లేదండి.

(డి) సల్ఫ్యూరిక్ యాసిడు మార్కెటు రేటు టన్ను ఒక్కంటికి రూ. 545 లు ఉండగా హైదరాబాదు కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్సు లిమిటెడు వారు బొంబాయిలోని మెస్సర్సు ఆల్‌బ్రైటు మొరార్జీ పండిట్ లిమిటెడ్ వారికి టన్ను ఒక్కంటికి రూ. 425 ల చొప్పున అమ్మినట్లు ఒక ఫిర్యాదు అందింది.

(ఇ) ఈ క్రింది కారణాలవల్ల బొంబాయిలోని మెస్సర్సు. ఆల్‌బ్రైటు మొరార్జీపండిట్ లిమిటెడు వారికి విధిలేని పరిస్థితులలో తక్కువరేటుకు అమ్మడం జరిగింది :-

(1) సరైన కొనుగోళ్ళు లేనందువల్లను, హైద్రాబాదు కెమికల్సు అండ్ ఫెర్టిలైజర్సు లిమిటెడ్ తమ స్వంతవాడకానికి వినియోగించకపోవడం చేతను, సల్ఫ్యూరిక్ యాసిడు నిల్వల పరిమాణం గరిష్టస్థాయికి చేరింది.

(2) ఉత్పత్తిని వినియోగించని పక్షంలో సల్ఫ్యూరిక్ యాసిడు ప్లాంటును పూర్తిగా మూసివేయవలసివచ్చేది. దానిని తిరిగి ప్రారంభించడానికి అదనపు ఖర్చుఅయివుండేది.

(3) తక్కువరేటుకు స్థానికంగా విక్రయించి ఉండిన పక్షంలో మార్కెటింగు చిక్కులు ఏర్పడివుండేవి. అందుచేత ఎట్టిచర్య తీసికొనలేదు.

సభా సమక్షంలో ఉంచిన వివరణ :

హైదరాబాదు కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్సు వారు ఈ క్రింది కంపెనీలకు వాటికి ఎదురుగా చూపిన రేట్ల ప్రకారం సల్ఫ్యూరిక్ యాసిడు విక్రయించారు ఈ కంపెనీలన్నీ బొంబాయికి చెందినవే.

| పార్టి పేరు | విక్రయించిన కాలము. | పరిమాణం (మెట్రిక్ టన్నులలో) | మెట్రికుటన్ను రేటు |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 1. మెస్సర్సు ఆల్బ్రైట్ మొరార్జి అండ్ పండిట్ లిమిటెడ్. | 28-12-1976 నుండి 14-2-1977 | 1297.838 | రూ. 570+50 సర్ చార్జిలు |
| -డిటో- | -డిటో- | 50.335 | రూ. 570+30 చర్ చార్జిలు |
| -డిటో- | 11-7-1977 నుండి 23-11-1977 | 919.815 | రూ. 425/- |
| 2. గోల్డెన్ కెమికల్స్ ప్రైయివేటు లిమిటెడ్ | 31-12-1976 నుండి 21-1-1977 | 21.550 | రూ. 570+50 సర్ చార్జిలు |
| గోల్డెన్ కెమికల్స్ ప్రైయివేటు లిమిటెడ్. | 31-12-1976 నుండి 21-1-1977 | 22.260 | రూ. 570+30 సర్ చార్జిలు |
| 3. గోద్రేజ్ | 12-1-1977 | 10.545 | రూ. 570+50 సర్ చార్జిలు. |
| 4. అమర్ డై కెమికల్స్ లిమిటెడ్ | 30-12-1976 నుండి 24-1-1977 | 28 895 | రూ. 570+50 సర్ చార్జిలు. |
| -డిటో- | -డిటో- | 21.065 | రూ. 570+30 సర్ చార్జిలు. |
| 5. బి. ఎ. ఎస్. ఎఫ్. ఇండస్ట్రీస్ లిమిటెడ్ | 10-1-1977 | 9.005 | రూ. 570+50 సర్ చార్జిలు. |

| (1) | (2) | (3) | (4) |
| --- | --- | --- | --- |
| 6. అహూరా కెమికల్ ప్రొడక్ట్సు (ప్రై) లిమిటెడ్ | 18-1-1977 | 9.735 | రూ. 570 + 50 సర్ చార్జిలు. |
| 7. కన్ సాలిడేటెడ్ క్రాస్ ప్రొటెక్షను ప్రైవేటు లిమిటెడ్ | 29-12-1976 నుండి 20-1-1977 | 10.835 | రూ. 570 + 50 సర్ చార్జిలు. |
| -డిటో- | -డిటో- | 22.400 | రూ. 570 + 80 సర్ చార్జిలు. |
| 8. హికో ప్రొడక్ట్సు (ప్రై) లిమిటెడ్. | 10-1-1977 | 10.445 | రూ. 570+50 సర్ చార్జిలు. |
| 9. హిక్సన్ అండ్ డండి లిమిటెడ్. | 21-1-1977 | 8.855 | రూ. 570 + 50 సర్ చార్జి. |
| 10. నేషనల్ | 28-12-1976 నుండి 15-1-1977 | 21.055 | రూ. 570+50 సర్ చార్జి |
| -డిటో- | -డిటో- | 21.185 | రూ. 570+50 సర్ చార్జి |
| 11. కెమ్మెట్ ఇండస్ట్రీస్ బొంబాయి | 10-1-1977 | 9.465 | రూ. 570 + 50 సర్ చార్జి. |
| 12. డైమండ్ షామ్‌రాక్ (ఇండియా) లిమిటెడ్ | 17-1-1977 | 9.150 | -డిటో- |
| 13. ఆర్. లాబ్స్ లిమిటెడ్ | 24-1-1977 | 9.185 | -డిటో- |
| | మొత్తం | 2513.658 | |

Sri S. Jaipal Reddy :—According to the answer, this Company has sold 2,500 M. T, to a Bombay party. According to the information available as on to-day, the rate on that day was Rs. 900/- per M.T. and then why these things were sold to only to the Bombay party at a lesser rate ? It involves a big scandle. It entiles a loss of Rs. 8 lakhs to the Company.

శ్రీ వై. వెంకటరావు :_సల్ఫ్యూరిక్ యాసిడ్ హైదరాబాద్ కెమికల్ ఫెర్టిలైజర్స్‌వారు తయారు చేస్తారు. దీనికి లార్జెస్టు కన్‌స్యూమర్స్ ఎలక్ట్రిసిటి బోర్డు, పబ్లిక్ అండర్ టేకింగ్స్‌లో ఐ.డి.పి.యల్. మామూలుగా 585 రూపాయలు రేట్ ఉంటే, లార్జెస్ట్ కన్‌స్యూమర్స్ కాబట్టి పబ్లిక్ అండర్ టేకింగ్సుకు తక్కువ వేయడం జరుగుతున్నది. ఈ సందర్భంలో బొంబాయి కంపెనీ వారికి 919 మెట్రిక్ టన్ను 420 రూపాయలకు వేయడం జరిగింది. దానికి కారణం మనవి చేశాను. సల్ఫ్యూరిక్ యాసిడ్ తయారు చేసేది మన రిక్వయిర్‌మెంట్స్ మీట్ అయితే దానితో సూపర్ ఫాస్ఫేట్ తయారు చేయడానికి ఏలామ్ తయారు చేయడానికి చాల లాభాలు వస్తాయి. కాని ఏలామ్ ప్లాంట్ మెకానికల్ డిఫెక్ట్సు వల్ల అది ఎక్కువ ప్రొడక్షన్‌లో లేకందువల్ల అదంతా నిండుగా మనం ఉపయోగించకోలేక అమ్మాల్సి వచ్చినది. కాని ఆ నాడు సల్ఫ్యూరిక్ యాసిడ్ 1000 టన్న్యులు బాకా ఉత్పత్తి అయింది. అది ఆఫ్ టేక్ తక్కువ అయినందువల్ల యింటర్నల్ కన్‌సంప్షన్ లేనందువల్ల యితరులకు అమ్మాల్సి వచ్చినది. ఆనాడు బాంబే మార్కెటు, యింకో మార్కెటు అడిగితే చాల తక్కువ కోట్ చేశారు. అందువల్ల దానికి అమ్మారు. ఏది ఏమైనప్పటికి గౌరవ సభ్యులు చెప్పినట్లు అది యింకా ప్రోబ్ చేయాలని మేము ఆలోచనలో వున్నాము.

## Supply of Essential Commodities At Reasonable Prices To Government Employees

236—

*24-Q.—Sri Bhattam Srirama Murthy:—Will the Minister for Civil Supplies be pleased to state:

(a) whether the Government propose to evolve a scheme for supply of essential commodities at reasonable prices to all the Government Employees; and

(b) if so, the details of such scheme?

పౌర సరఫరాల శాఖామాత్యులు (శ్రీ ఎ. వీరప్ప):-

(ఎ) ప్రస్తుతం లేదండి.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

L.A.Q. No. 51 postponed from 28-6-1978 to 17-8-1978 for further supplementaries.

re: Vacancies in Pharmacology Departments of Medical Colleges.

Sri A. Madan Mohan:—Sir, the L.A.Q.No. 785 (Starred) put by Sri M. Venkaiah Naidu, was answered by me on -7-6-78. This question is reposted on 17-8-1978 for answering further supplementaries. The vacancy position in the Departments of Pharmacology in various Medical Colleges in the State is indicated below:

| S.No. | Name of Medical College. | No. of Posts | Remarks. |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 1. | Osmania Medical College, Hyderabad | 1. Professor | Filled up |
| | | 1 Addl. Professor | Filled up |
| | | 6 Asst. Professors/ Tutors | —do— |
| 2. | Gandhi Medical College, Hyderabad | 1 Professor | |
| | | 5 Asst. Professors/ Tutors | —do— |
| 3. | Andhra Medical College, Visakhapatnam. | 1 Professor | —do— |
| | | 2 Asst. Professor/ Tutors | —do— |
| 4. | Guntur Medical College, Guntur | 1 Professor | —do— |
| | | 3 Asst. Professors/ Tutors | —do— |
| 5. | Kurnool Medical College, Kurnool | 1 Professor | —do— |
| | | 1 Addl. Professor | Vacant |
| | | 5 Asst. Professors/ Tutors | Filled up |
| 6 | S. V. Medical College, Tirupathi | 1 Professor | Filled up |
| | | 3 Asst. professors/ Tutors | —do— |
| 7. | Rangaraya Medical College, Kakinada. | 1 Professor | —do— |
| 8. | Kakatiya Medical College, Warangal. | 1 Professor. | —do— |

The proposal to fill up the vacant post of Additional Professor of Pharmacology has already been cleared by the Departmental Promotion Committee. The connected file has been circulatsd to the Chief Minister and the post will be filled up immediately after the return of the file from the Chief Minister.

Written Answers to Questions (Unstared)

Joint Farming Societies In The State

131—

1022 Q.—Sri Poola Subbaiah:—Will the Minister for Co-operation be pleased to state :

(a) the number of Joint Farming Societies functioning in the State;

(b) whether they are running in an economically sound manner; and

(c) if not the reasons therefor ,

A.—

(a) 1,140.

(b) 460 Societies are not running in an economically sound manner.

(c) The reasons are:

1. The members of these Societies are economically weak and are not in a position to undertake improvement of the lands in a proper manner for want of adequate finances.

2. The cultivation on waste lands assigned by Government is not economical for the first 4 or 5 years by which time the members loose interest on the lands.

3. There is no technical assistance for improving the conditions of lands and yield of crop.

4. The members are not evincing interest in shouldering the responsibility in repayment of loans borrowed by the society as their lands are pooled into the society. Thus, due to non-repayment of loans, the societies are not in a position to secure fresh finances.

5. In some cases, lands are not assigned due to disputes between the Sivaijamadars and the membees of societies. There are also disputes, about the lands assigned, on account of encroachment of such lands by nonmembers resulting in protracted litigation. In some cases, lands allotted are not under cultivation due to salinity of the land. In some other cases lands are not fertile. In a few cases the land is situated near the sea, and the work undertaken for levelling and bunding is getting washed away in the cyclones.

6. In some cases, the lands proposed for assignment have not been surveyed, sub-divided and handed over to members.

7. Development in majority of the societies is in the initial stage as they have been formed in the recent years.

8. In many cases, there are no proper irrigation facilities to the lands under possession of the Societies.

9. The societies are expected to undertake Joint Farming and bring the entire land pooled into the society under cultivation. But,

generally, the members are found not inclined towards Joint Farming and are resorting to individual cultivation that too in some of the lands under the society. Thus, the working of the society as a whole is not on economic lines.

10. In some cases due to drought during last 3 years the societies could not get much yield.

Drinking Water Supply To Reddimanudibba

132—

346 Q.—Sri Nallapareddi Sreenivasul Reddi;—Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether the Colleetor, Nellore has received a representation from Mr. N. Sreenivasul Reddi. M.L.A. in 1978 to supply drinking water (piped) to Reddimanudibba from the Protected Water Supply Scheme under execution for Mulapadava and Nalagamala in Kota Panchayat Samithi in Nellore district;

(b) if so, the action taken in the matter; and

(c) when will the protected piped water be supplied to the Harijans and Girijans of Reddimanudibba

A.—

(a) Yes, Sir.

(b) The representation was sent by the Collector, Nellore to the Executive Engineer (Rural Water Supply), Guntur on 9th May, 1978 for necessary action.

(c) According to the estimate it is proposed to pump water from Jalala Doruvu which is at a distance of 1 K.M. to Nalagamala and 3 K.M. to Mulapadava and supply drinking water to the two villages by constructing cistern at one place in Nalagumala and places in Mulapadava. Taps will be fixed to the cisterns and people will be enabled to get water. No separate distribution system even in the two villages has been provided for in the work estimate. Reddi-manudibba which is having 20 houses and a population of 100 is at a distance of only one furlong from Nalagamala and to collect drinking water, the people have to go to the Nalagamala cistern around which, 8 public taps are installed. There is no provision in the estimate to extend the scheme to Reddimanudibba. The population of Reddimanudibba is very less and not sufficient even for a separate public tap, for every 250 population one public tap will be generally provided. In this case, there is no distribution system and only another cistern with a number of taps is to be constructed and connected to pumping main which course is not feasible.

## Incomplete Formation of Road To Molakalapundla In Rapur Panchayat Samithi

133—

358 Q.—Sri Nallapareddi Sreenivasul Reddi:—Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether the road to Molakalapundla in Rapur Panchayat Samithi of Nellore district was partly formed long back:

(b) the reasons for the abnormal delay in completing the road works; and

(c) when will the work be completed?

A.—

(a) Yes, Sir. The road was formed under Drought Relief Programme, 1972.

(b) Due to paucity of funds. the work could not be completed

(c) As and when funds become available.

## Drinking Water Scarcity In Certain Places of Rapur Panchayat Samithi.

134—

391 Q.—Sri Nallapareddi Sreenivasul Reddi:—Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether there is acute scarcity of drinking water in the following places of Rapur Panchayat Samithi in Nellore district:

(1) Kammavaripalle Girijan Colony.

(2) Ananthamadugu Arundhateeyapalem.

(3) Ananthamadugu Girijanapalem,

(4) Samudralavarikandriga Girijan Colony.

(5) Lingasamudram Girijanawada.

(6) Lingasamudram Vaddipalem.

(7) Thippireddipalle.

(8) Lingasamudram Harijanawada

(9) Thokalapudi Girijanawada.

(10) Paluru Harijanawada

(b) if so, the action taken to provide drinking water; and

(c) whether drinking water wells will be sunk immediately?

A.—(a) There is scarcity of water in the places mentioned under serial numbers 3, 5, 6 and 9 in the question.

(b) One bore well each was sanctioned under intensive progsamme in the said places.

(c) Yes, Sir. The Chief Engineer (Panchayati Raj) and the Collector, Nellore have been instructed to complete drilling of bore-wells immediately.

Formation of Venkatagiri Nayudupeta Road

135—

509 Q.—Sri Nallapareddi Sreenivasul Reddy :—Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether the road from Venkatagiri—Nayudupeta road to Rajanagaram via. Konetirajupalem, Mummaipalem, Machavaram and Thirumalapudi in Nellore district has been partly formed;

(b) the reasons for the delay in completing the said road work;

(c) when will the road works be completed ; and

(d) the amount required to complete the said road work?

A·—(a) Yes, Sir, under the Drought Relief Programme.

(b) Due to paucity of funds the work could not be completed.

(c) As and when the funds become available.

(d) An amount of Rs. 10.00 lakhs is required to make it traffic worthy.

Protected Water Supply Scheme in Balayapalle

136—

510 Q.—Sri Nallapareddi Sreenivasul Reddy :—Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether there is any proposal to execute a Protected Water Supply Scheme in Balayapalle of Venkatagiri Panchayat Samithi in Nellore district;

(b) the estimated cost of the scheme;

(c) when will it be executed ;

(d) whether the Minister for Panchayati Raj has received a representation from Mr N. Sreenivasul Reddi, M.L.A. in 1978 for the execution of the said scheme; and

(e) if so, the action taken?

A.—(a) Yes, Sir.

(b) and (c) It will be decided after the proposals are finalised and received from the Superutending Engineer (Panchayati Raj), Guntur.

(d) Yes, Sir.

(e) A detailed report is called from Superintending Engineer (Panchayati Raj), Guntur by the Chief Engineer (Panchayati Raj), Hyderabad.

Breaches to Thokalapudi Tank.

137—

511Q.—Sri Nallapareddi Sreenivasul Reddi :—Will the Minister for Panchayati Raj be please to state:

(a) whether Thokalapudi tank at Thokalapudi village, hamlet of Lingasamudram in Rapur Panchayat Samithi of Nellore district has breached in two places due to floods in 1976;

(b) whether it is a fact that the breaches have not been closed so far;

(c) whether the ring bunds are still there; and

(d) when will the works be taken up and comlpeted?

A.—

(a) No Sir. But there is a small tank called "Yeguva Cheruvu" in the catchment of Thokalapudi tank which has br eached at two places. But this is not a Minor Irrigation Source.

(b) In view of Answer to (a) above does not arise.

(c) There are no ring bunds to Thokalapudi tank. But small ring bunds are there to Yeguva Cheruvu.

(d) Closure of breaches does not arise. The surplus weir pitching of Thokalapudi is disturbed which will be attended to. Action to complete the repairs to the damages to the weir will be taken up under normal maintenance programme.

Handing over of Road between Chitukula and Patancheru

138—

1058 Q.—Sri Ch. Vittal Reddy (Narsapur) :—Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether it is a fact that a G.O. has been issued to hand over the road laid by the Zilla Parishad between Chitukula and Patancheru to P·W.D.;

(b) if so, the reasons why the Executive Engineer of the Zilla Parishad has not so far handed over the same ; and

(c) the action to be taken for delay?

A.—

(a) Yes, Sir.

(b) The road has been handed over to the Control of Roads and Buildings Department on 18th May, 1978 and 14th June, 1978 in bits.

(c) The road has been taken up for maintenance work during 1977—78 and the morrum collected for patch work. Hence the road was handed over to the Roads and Buildings Department after spreading the morrum on the road.

Road from Venkatagiri to Railway Kodur.

139—

1177 Q.—Sri Nallapareddi Sreenivasul Reddi :—Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) the estimated cost of formation of road from Venkatagiri in Nellore district to Railway Kodur in Cuddapah district;

(b) whether the said road has been formed up to Mokkalapadu;

(c) when the remaining portion of the said road will be formed; and

(d) whether the State Government has decided to give top priority to this road as it connects two districts with minimum expenditure?

A.—

(a) The distance between Venkatagiri and Railway Kodur in Cuddapah district wlll be about 40 Kms. To reach Kodur in Cuddapah district the road has to cross Eastern-Ghats at several places. Unless detailed investigation is done, it is not possible to arrive the cost of the road.

(b) Yes, Sir.

(c) and (d): There is no such proposal at present.

Completion of Jogipalli Road In Rapur Panchayat Samithi.

140—

1185—Q.—Sri Nallapareddi Sreenivasul Reddi:—Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) the amount required to complete road to Jogipalli in Rapur Panchayat Samithi of Nellore district;

(b) the reasons for the delay in completing the said road works; and

(c) when the said road work will be completed?

A.—

(a) Rs. 40,000 is required to complete the balance road work.

(b) Due to paucity of funds.

(c) As and when funds become available.

Formation of Second Tank at Kandra

141—

349 Q.—Sri Nallapareddi Sreenivasul Reddi:—Will the Minister for Minor Irrigation be pleased to state:

(a) whether the Superintending Engineer, Irrigation and Power Department, Nellore Circle, Nellore has received a representation in 1978 from Mr. N. Sreenivasulu Reddi, M.L.A. to form a second new tank at Kandra in Gudur taluk of Nellore district on Uppuchenu Kaluva;

(b) if so, the action taken thereon ;

(c) the estimated cost of the scheme; and

(d) when will the work be started and completed?

A—

(a) Yes, Sir.

(b) Feasibility of the Scheme is under examination.

(c) Does not arise now, since detailed surveys are to be conducted based on the feasibility.

(d) Until and unless the feasibility is established it cannot be said when the work will be started.

Completion of Bommalapuram Tank

142—

1028 Q.—Sri Poola Subbaiah:—Will the Minister for Minor Irrigation be pleased to state:

(a) whether Bommalapuram tank of Markapur taluk is completed; and

(b) if not the reasons therefor?

A.—

(a) It is presumed that what is referred to by the Honourable Member is the formation of a new tank across Rallavage near Peddabommalapuram village in Markapur taluk of Prakasam district. If so, the project has not yet been completed.

(b) The scheme was originally sanctioned for Rs. 26,80,000 on works and Rs. 30,36,360 including direct and indirect charges during 1971-72 by the Chief Engineer (Minor Irrigation). The work was let out on contract after calling for tenders. After completing the work to a tune of Rs.17.64 lakhs, the work was stopped in 1973 owing to paucity of funds. Subsequently, the scope of the scheme has been enlarged to increase ayacut from 2,236 to 6,600 acres and the estimate was also revised to Rs. 69,17 lakhs on works in March, 1977 by the District Development Authority. The work was included under Drought Prone Area Programme Scheme. Rs, 11.52 lakhs were spent from the Drought Prone Area Programme in 1974-78. In addition the Chief Engineer has spent under normal plan funds in 1977-78 Rs. 11.46 lakhs. The balance will have to be found under normal Plan

The Chief Engineer is being asked to give priority to this work and get it completed immediately.

Closure of Maternity Hospital, Anakapally.

143—

1114 Q—Sri K. Govinda Rao (Anakapalli) Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether the Maternity Hospital, Anakapally' Visakhapatnam district has been closed down since the last few weeks; and

(b) if so, the reasons therefore?

A.—

(a) No, Sir. The Maternity Hospital at Anakapally has not been closed down at any time and it is functioning.

(b) Does not arise.

By--Pass Road at Anakapally in Vishakapatnam Taluk.

144—

1215 Q—Sri K. Govinda Rao: Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) whether by-pass road is proposed to be constructed at Anakapalli on National Highway 5 in Visakhapatnam district;

(b) if so, whether alignment had been fixed; and

(c) if so, the reasons for the delay?

A.—

(a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) The Technical approval and Financial sanction are awaited from Government of India.

Fire Accident in the Agricultural Market Yard in Guntur Town

145—

1142 Q.—Sri Ch. Rajeswara Rao (Sircilla) Will the Minister for Marketing be pleased to state:

(a) whether fire accident took place in the Agricultural Market Yard in Guntur Town in the month of May, 1978;

(b) if so, the estimated loss to the ryots and businessmen;

(c) whether eompensation would be paid to the ryots by the Market Committee or by Government; and

(d) if not, the reasons therefor?

A.—

(a) Yes, Sir.

(b) Rs. 15.00 lakhs.

(c) No, Sir.

(d) The loss in the present case will be compensated by the Insurance Companies, since the properties destroyed, were insured.

## MATTERS UNDER RULE 329

re : (1)Non-absorption of S. C., S. T. and Economically Backward Students in Social Welfare Hostels.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట) :—అధ్యక్షా, ఈ విద్యా సంవత్సరంలో 9.30 a. m.
స్కూల్సు ప్రారంభించిన తరువాత, వివిధ స్థాయిలలో షెడ్యూల్డు కాస్ట్సు, షెడ్యూల్డు ట్రైబ్స్ బాక్‌వర్డ్ క్లాసెస్, ఎకనమికల్లి బాక్‌వర్డ్ క్లాసెస్‌కు సంబంధించిన అనేకమంది విద్యార్థులు వారి తలిదండ్రులు చదువుచెప్పించలేని, పోషించలేని పరిస్థితి వున్నందువలన హాస్టల్స్‌కు దరఖాస్తు పెట్టుకున్నారు. ఈ క్రొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత, ప్రజలందరిలోనూ బాగా భ్రమలు కలిగే విధంగా, ప్రకటనలు, వాగ్దానాలు చేస్తూవచ్చారు. ఏఒక్క జిల్లావాడు కూడా హాస్టల్ వసతి లేక చదువు వదలిపెట్టే దుస్థితి రానివ్వమని, అందరికీ తప్పకుండా అవకాశం కల్పిస్తామని అన్నారు. పేదవారంతా యిది నిజమని నమ్మి దరఖాస్తులు పెట్టుకున్నారు. ఒక్క మా వరంగల్లు జిల్లాలోనే మా జిల్లా పరిషత్తుసలహా సంఘం సమావేశంలో యిద్దరు మినిస్టర్సు సమక్షంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి యిచ్చిన లెక్క ధరఖాస్తులు పెట్టుకుని, సీట్లు దొరకకుండావున్న విద్యార్థులు అది హైస్కూలు స్థాయివరకు, కాలేజీ స్థాయికాదు రెండువేలమందివరకు అక్కడనే వున్నారు. ఇందులో యీ రెండువేలమందిలో కాలేజీ స్థాయిలో వారు లేరనేది గమనించాలి, కాలేజీ స్థాయిలోని వారిసంఖ్య వేరే వుంది. అది యిందులో కలపలేదు. ఈ పిల్లలను యీనాడు హాస్టల్స్‌లో సీటు లేక, చదువు వదిలిపెట్టి పోయే ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడింది, రేపో మాపో తీసుకుంటారనే ఆశతో వారు తిరుగుతున్నారు. అందుకని గౌ. మంత్రిగారికి నావిన్నపమేమంటే యీరోజువరకు దరఖాస్తు పెట్టుకున్న, హాస్టల్స్‌లో చేర్చబడని యస్.సి, యస్.టి, బాక్‌వర్డ్ క్లాస్, ఎకనమికల్లి బాక్‌వర్డుక్లాస్‌లకు చెందిన విద్యార్థులకు అందరికీ ఏదోవిధంగా హాస్టల్ సదుపాయం వెంటనే కలుగజేయమని కోరుతున్నాను. అదికూడా వారం పది రోజుల్లోగా పూర్తి అయ్యేట్లుగా వుండాలి, ఇప్పటికే పాపం చాలామంది పిల్లలు వెళ్ళిపోయారు, వారిని రప్పించి వారికి హాస్టల్ సదుపాయం కల్పించవలసిందిగా నేను తమద్వారా విన్నవిస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— అధ్యక్షా, ఓంకార్ గారు వివరంగా చెప్పారు. నేను ఒకటి, రెండు విషయాలు మాత్రం చెబుతాను. వారు వరంగల్లు జిల్లాలోని పరిస్థితి గురించి చెప్పారు, రాష్ట్రంలోని అన్నిజిల్లాలలోనూ

పరిస్థితి అదేవిధంగా వుంది. మా జిల్లా పరిస్థితి గురించి కలెక్టరు నాకు ఉత్తరం పంపించారు. షెడ్యూల్డు కాస్టు, షెడ్యూల్డు ట్రైబ్స్ వీటిలో అర్హత కలిగినవారు అయిదు మైళ్ళలోపల అని కండిషన్ పెట్టారు దాని ప్రకారం కూడా అర్హత గలిగినవారు 747 మంది వున్నారు హాస్టెల్ వసతి కావలసినవారు. మా జిల్లాలో శాసనసభ్యులను కూడా యాస్క్రీనింగ్ కమిటీలలో పెట్టారు. ఆ తలిదండ్రుల బాధ చూస్తుంటే, ఇలా బాధకలుగుతున్నది. ఒక ప్రక్కన ప్రభుత్వం అడల్ట్ ఎడ్యుకేషన్ వయసుమీరిన వారికి కూడా చదువుకునే అవకాశం కల్పిస్తామని అంటున్నారు; కేంద్రప్రభుత్వం కూడా దానికి సంబంధించి చర్యలు తీసుకుంటున్నది. అటువంటప్పుడు యిక్కడ రాష్ట్ర ప్రభుత్వం అర్హత గలిగిన బలహీనవర్గాలకు చెందిన వారికి దాదాపు ఎనిమిదివందల వరకు యీ వసతి కల్పించలేకపోవడం చాలా శోచనీయం, 10 పర్సెంటు చేర్చుకుంటేనే 747 మంది యింకా అర్హత గలిగినవారు మిగిలిపోయారు. కేవలం యీ విషయంలో సాంఘిక సంక్షేమశాఖామంత్రిగారు, ఆర్థికమంత్రిగారు, ముఖ్యమంత్రి గారు కూడా తక్షణం పరిశీలించి తగు చర్యలు వెంటనే తీసుకోవలసివుంది, మా ప్రభుత్వం బలహీనవర్గాల ఓట్లతో వచ్చింది మా బడ్జెటు బలహీనవర్గాల అభివృద్ధికి వుద్దేశించినది, మా ప్రభుత్వం బలహీనవర్గాలకు సంబంధించినది అని వారు అంటు న్నారు. అటువంటప్పుడు, యీ బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులను యీ స్థితిలో వదలివేయడం ఆ ప్రభుత్వానికి తగదు. ప్రభుత్వం తక్షణంగా యీసమస్యను పరిశీలించి, బడ్జెటులో సరిపోయే ఎలాట్‌మెంట్ లేకపోతే మిగతా డిమాండ్లనుండి అయినా కొంత తీసుకుని, ఎక్కువ హాస్టల్స్ ఏర్పాటు చేసి మంత్రిగారు దీనికి సంబంధించి యిక్కడ చెప్పినవెంటనే అక్కడికి టెలిగ్రామ్ ఆర్డర్స్ యిచ్చి, అర్హత గలిగిన విద్యార్థులందరికి హాస్టల్ వసతి కల్పించాలని దీనికి మంత్రిగారు స్పష్టమైన ప్రకటన చేయాలని, ఆ ప్రకటనతోపాటుగా జిల్లా అధికా రులకు ఆదేశాలు పంపించాలని కోరుతున్నాను.

(1) సాంఘిక సంక్షేమ శాఖా మాత్యులు శ్రీ కె.వి.ఆర్.ఎస్. పద్మనాభరాజు అధ్యక్షా, 1977-78లో రాష్ట్రంలోని షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు ఇతోధికమైన సదుపాయాలు కలుగ చేయడానికి వీలుగా ఒక ప్రత్యేక ఉద్యమం క్రింద ప్రభుత్వం ప్రస్తుతమున్న ప్రభుత్వ హాస్టళ్ళ సంఖ్యను పెంచింది. 1977-78లో ఉన్న హాస్టళ్ళ వివరాలు యిలా ఉన్నాయి.

| హాస్టలు వర్గం | హాస్టళ్ళ సంఖ్య | విద్యార్థుల సంఖ్య |
|---|---|---|
| 1. ప్రభుత్వ షెడ్యూల్డు కులాల హాస్టళ్ళు. | 1,049 | 85,790 |
| 2. ప్రభుత్వ షెడ్యూల్డు తెగల హాస్టళ్ళు. | 324 | 23,274 |
| 3. ప్రభుత్వ వెనుకబడిన తరగతుల వారి హాస్టళ్ళు. | 351 | 22,180 |

ఈ ఏడాది షెడ్యూల్డు కులాల వారి హాస్టళ్ళలో ప్రవేశం కోరుతున్న విద్యార్థుల సంఖ్య బాగా ఎక్కువగా ఉండడంతో 1977-78లోని సంఖ్యను అయిదు శాతం పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. తదనుసారంగా, హాస్టళ్ళలో అదనంగా బోర్డర్లను చేర్చుకోడానికై సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టరు చర్య తీసుకుంటున్నారు. వెనుకబడిన తరగతుల వారి హాస్టళ్ళలో ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి 545 సీట్లు జాబితాలో చేర్చబడిన వెనుకబడిన తరగతుల వారికి 7425 సీట్లు పెంచబడినాయి. అవసరాన్ని బట్టి అదనపు సీట్లను కేటాయించే నిమిత్తం జిల్లా కలెక్టరుకు అధికారం ఇవ్వబడింది. ప్రభుత్వ షెడ్యూల్డు తెగల హాస్టళ్ళకు సంబంధించి, 1977-78లోని బోర్డర్ల సంఖ్యకు అదనంగా మరో 600 సీట్లు పెంచడం జరిగింది.

ఈ విధంగా, నూతనంగా పాఠశాల హాస్టళ్ళు ప్రారంభించడం మాత్రమే గాకుండా అందుబాటులోవున్న నిధులను బట్టి బోర్డర్ల సంఖ్యను పెంచడం ద్వారా కూడ యితోధిక హాస్టళ్ళు సదుపాయాలు కల్పిస్తూ బలహీన వర్గాల వారి పురోభివృద్ధికై ప్రభుత్వ సర్వవిధాలా కృషి చేస్తున్నది.

అధ్యక్షా, ఇది ఏదో వరంగల్లు, ప్రకాశం జిల్లాల పరిస్థితి కాదు, అన్ని జిల్లాలలోను యీ సీట్సుకు సంబంధించివున్న పరిస్థితిని ప్రభుత్వం గమనించింది. గత సంవత్సరం 33 వేల మందిని తీసుకుంటే, దానిని రాటిఫై చేసి, మరో 5 పర్సెంటు యింక్రీజ్ చేయడం జరిగింది. మొన్న ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు—యీ పర్సెంటేజ్ పెంచినప్పుడు మన ఫైనాన్షియల్ పొజిషన్ ఎట్లా వుంటుంది? ఎగ్జామిన్ చేయాలని, వారం పది రోజుల్లో ఎగ్జామిన్ చేసి ఒక నిర్ణయం తీసుకుంటామని చెప్పడం జరిగింది. ప్రతిపక్షాలనుంచి యీ వెనుకబడిన జాతుల వారి సీట్సు విషయంలో శ్రద్ధ తీసుకున్నందుకు వారిని అభినందిస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, చచ్చిపోయిన బర్రె పగిలిపోయిన బుట్టెడు పాలు యిచ్చిందన్నట్లుగా వుంది వారు చెప్పడం. ఒక్క వరంగల్లు జిల్లాలోనే, కాలేజీ స్థాయిని కలపకుండా—హైస్కూలు స్థాయివరకు చూస్తే రెండు వేలమంది వున్నారు. ఇప్పుడు 5 పర్సెంట్ పెంచారు. అయితే, యీ సంవత్సరం ఉత్తీర్ణుల సంఖ్య కూడా పెరిగింది. కాబట్టి, యీ 5 పర్సెంట్ ఏమూలకూ సరిపోని పరిస్థితి ఏర్పడింది. వేరేవిధంగా భావించకపోతే—మా వరంగల్లు జిల్లాలో మీరు చెప్పిన పర్సెంటేజ్‌ని మించి జిల్లా అధికారులు కల్పించినప్పటికి రెండు వేలమంది వున్నారు. వారం పది రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని మంత్రిగారు చెప్పారు. సంతోషమేగాని, మీరు ఖచ్చితంగా విద్యకు ప్రాముఖ్యత యిచ్చి యీ యస్. సి; యస్. టి, బాక్‌వర్డ్, ఎకనమికలీ బాక్‌వర్డ్ విద్యార్థులకు, హైస్కూలు, కాలేజి స్థాయిలలోవున్న వారందరికీ, అర్హులైన వారికి, అవసరమైన వారందరికీ హాస్టల్ సదుపాయం కల్పిస్తున్నామని మంత్రిగారు ఖచ్చితంగా ప్రకటించాలని నేను కోరుతున్నాను.

శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు :—నేను మనవిచేశాను. ఒక్క వరంగల్లు జిల్లా పరిస్థితే కాదు. రాష్ట్రమంతటి పరిస్థితినీ దృష్టిలోకి తీసుకుని చూడవలసి వుంటుంది. ఇదివరకు 33 వేలు అన్నదానిని రాటిపై చేస్తూ, 5 పర్సెంట్ అదనంగా—అది పది పర్సెంట్ వరకూ కూడా అమలు జరిగిందనుకుంటాను — ఇంక్రీజ్ చేసినట్లు తెలుస్తున్నది. ఈ విషయాలన్నీ ఆలోచించి తప్పక వేగంగానే నిర్ణయం తీసుకుంటామని మనవిచేస్తున్నాను. ఇంతకంటే యిప్పుడు నేను చెప్పేదేమి లేదు.

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :—పాలసీ స్టేటుమెంటు ఉండాలి కదా.
9.40 a. m. Those students who deserve to be admitted in the hostels, will be admitted.. అని చెప్పమనండి. మిగతా అభివృద్ధి కార్యక్రమాలన్నీ ఒక ఎత్తు, బలహీన వర్గాల పిల్లలకు చదువు చెప్పించడం ఒక ఎత్తు. అటువంటి వారికి ప్రతి ఒక్కరికి చదువుకునే అవకాశం కల్పించాలని అందరం ఒప్పుకుంటున్నాం. అందులో రెండు అభిప్రాయాలు లేవు. వారం రోజులలో ఆలోచిస్తానని మంత్రి గారు అంటున్నారు. రూ. 8600 ల ఆదాయం లోపుగా ఉన్న వారికే అర్హత లభిస్తుంది. అర్హత ఉన్న వారినందరిని చేర్చుకుంటామని ఒక్క మాట చెప్పమనండి. కావాలంటే పది రోజులు తీసుకోండి, స్పష్టమైన హామీ ఇవ్వండి. లేకపోతే అనేక జిల్లాలలో అనేకమంది చదువు లేక ఆగిపోవలసి వస్తుంది.

శ్రీ పూల సుబ్బయ్య :—పేద పిల్లలకు విద్యాబోధనకు డబ్బు లేదనడానికి లేదు.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—మీరు ఈ విషయంలో మా వైపు రావాలి. మన జిల్లా విషయం.

శ్రీ పూల సుబ్బయ్య :—అప్లికేషన్లు పెట్టిన వారినందరిని తీసుకుంటామని చెబితే సరిపోతుంది. 5 శాతం 10 శాతం సీట్లు పెంచుతామంటే కాదు.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) :—వారినందరిని చేర్చుకోలేము, డబ్బు లేదని స్పష్టంగా చెప్పమనండి. వారి సంగతి వారు చూసుకుంటారు. మేము చేయలేమని చెప్పమనండి.

శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు :—సుందరయ్యగారు చెప్పినట్లు 85 వేల విద్యార్థులు చదువుకుంటున్నారని చెప్పాను, డబ్బు లేదనే ప్రశ్న కాదు. ఎంతైనా చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. వెంకయ్య నాయుడు గారు చెప్పినట్లు, డిజర్వింగ్ విద్యార్థులనందరిని తీసుకోడానికి ప్రయత్నం చేస్తున్నాం. షెడ్యూల్డ్ కులాల వారినందరిని తీసుకున్నాం. ఇంకా ఎక్కువ తీసుకోడానికి కలెక్టర్లకు అధికారాలు ఇచ్చాము.

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :—340 మంది షెడ్యూల్డ్ కులాల వారికి సీట్లు ఇవ్వలేకపోతున్నానని నాకు కలెక్టరు వ్రాసిన ఉత్తరం ఉంది. కావాలంటే మంత్రి గారికి ఇస్తాను. He has addressed a letter to all the Legislators.

Mr. Speaker .—Just pass on the letter.

Sri M. Venkaiah Naidu.—Let the Minister give an assurance.

శ్రీ ఎమ్. ఓంకార్ :—దాదాపు అన్ని జిల్లాల నుంచి 80 శాతం పెంచితే తప్ప ఈ భారం తగ్గేటట్లు లేదని వ్రాశారు. కలెక్టర్లు ఏమి అడిగారని కాదు. ప్రభుత్వం తమ క్రొత్త బడ్జెటులో దీనిపై ఎలొకేషన్లు పెట్టారు. దీనిని గురించి పాలసీ ఏమిటి? ఉద్యోగులపై ఆధారపడడం కాదు.

శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు :—నేను చెప్పిన జవాబులో చెప్పాను. అక్కడ ఉన్న పరిస్థితులను బట్టి తీసుకోవడానికి కలెక్టర్లకు అధికారాలు ఇచ్చాం. రిపోర్టులు తెప్పించుకుని నిర్ణయం తీసుకుంటామని చెబుతున్నాను.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—మేము అడిగిన దానికి సమాధానం ఇప్పించండి. ఎష్యూరెన్సు ఇప్పించండి.

మిస్టర్ స్పీకర్ :—ఏమి ఎష్యూరెన్సు ఇస్తారు? సోషల్ వెల్ఫేర్ డిమాండు వచ్చినప్పుడు మాట్లాడండి. రూలు 329 క్రింద రోజంతా మాట్లాడితే ఎట్లా?

re ; (2) Need to supply food-grains to the cyclone affected areas in Chilakaluripeta.

Sri S. Jaipal Reddy :—Sir, Chilakaluripeta, as you know, is one of the badly affected areas, so far as cyclone was concerned. This area was not receiving the supply of wheat, rice and other food-grains. Therefore the people there were compelled to form themselves into People's/Citizens Committee and proposed to start the indifinite hunger strike from I5th of this month. Therefore, will the Government consider the distribution of food-grains to the people of Chilakaluripeta also, since they were also badly affected.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—జిల్లా లెవెలులో సిటిజన్సు కమిటీలు కాన్స్టిట్యూట్ చేసాము. జిల్లా కలెక్టరు అధ్యక్షులుగా ఉంటారు. ఏ విధంగా డిస్ట్రిబ్యూట్ చేయాలో వారి సలహాలు తీసుకుని కార్యక్రమం చేస్తారు. ఏప్రిలు 15వ తేదీన గుంటూరులో కమిటీ సమావేశమై ఒక తీర్మానం చేశారు. మనకున్న స్టాక్సును వెంటనే ఎఫెక్టు ఐన గ్రామాలకు ఇస్తాం. తరువాత అర్బన్ ఏరియాలకు వద్దామనుకుంటున్న పాలసీ ప్రకారం మొదట గ్రామాలలో పంచడం జరిగింది. తిరిగి ఎన్యూమరేట్ చేస్తారో లేదో చూసుకుని ప్రకటన చేస్తాం. వారు చెప్పిన నిరాహార దీక్షలు, కార్యచరణ సమితి విత్డ్రా చేస్తాను. అంతా సక్రమంగా జరుగుతోంది

## ANNOUNCEMENT.

re : Joining of a member into Congress (I) party.

Mr. Speaker :—I am to annouce to the House that I have received a letter from Shri Narasimha Reddy, M. L. A. (Sangareddy) informing that he has joined the Congress Party (I).

I have also received a letter from the Leader of Andhra Pradesh Legislature Congress Party (I) informing that Shri Narasimha Reddy, M, L. A. (Sangareddy)., has been admitted into the Congress Party (I).

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

### re; Glut in the Cariandar Market.

శ్రీ వై. వెంకట్రావు :—రాష్ట్రంలో మొత్తం మీద ధనియాల పంట దాదాపు 1.09 లక్షల హెక్టార్ల ప్రాంతంలో వేయబడింది. మామూలుగా ఉత్పత్తి 32 వేల టన్నులు ఉంటుంది. ఈ పంట, ముఖ్యంగా అనంతపురం, కర్నూలు, మెదకు, గుంటూరు, ప్రకాశం జిల్లాలో వేస్తారు. 1973-74 నుండి 1977-78 వరకుగల అయిదు సంవత్సరాల కాలంలోను, 1976-77లో రాష్ట్రంలో పంట విస్తీర్ణం, ఉత్పత్తి అతి తక్కువగా ఉన్నాయి. ఆ ఏడాది 0.41 లక్షల హెక్టార్ల ప్రాంతంలో ఈ పంట వేయగా 12 వేల టన్నుల పంట లభించింది. 1976-77 సంవత్సరానికంటే, 1977-78 సంవత్సరంలో ధనియాల పంట వేసిన విస్తీర్ణంలోను, దిగుబడిలోను కూడ పెరుగుదల ఉన్నది. 1976-77లో 0.41 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో పంట వేయగా, 1977-78లో ఈ పంట 0.79 లక్షల హెక్టార్ల ప్రాంతంలో వేయడం జరిగింది. దిగుబడి నిరుడు 12 వేల టన్నులు కాగా, ఈ ఏటాది 21 వేల టన్నులు ఉన్నది. ఈ పెరుగుదల వల్ల, 1977 నవంబరు వరకు అధికంగా ఉన్న ధనియాల ధర 1977 డిసెంబరు నుండి బాగా పడిపోయింది.

దక్షిణ భారత మార్కెట్లలో గిరాకి బాగా తగ్గిపోవడం కూడ ధనియాల ధర పడిపోవడానికి మరొక కారణం. మద్రాసు, విరుద్ధనగర్ మొదలైన ప్రాంతాలలో కూడ ఈ పంట దిగుబడి బాగా ఉన్నందున, దక్షిణ భారత మార్కెటు నుండి గిరాకీ లేదు. అంతేకాక ఈ సంవత్సరం ధనియాలు బాగా పండిన రాజస్థాన్ రాష్ట్రం నుండి బొంబాయి మార్కెట్టుకు అధిక మొత్తంలో ధనియాల దిగుమతి అయినట్లు తెలిసింది.

మార్కెటులో నాటు పొగాకు పేరుకొనిపోయి, రైతుల వద్ద ఈ సరుకు అమ్మకం కాకుండా నిల్వ ఉండిపోయినందున మార్కెటింగు సమాఖ్య ద్వారా, ఈ సరుకును కొనుగోలు చేసేటందుకు ప్రభుత్వం ఇటీవల ఒక పథకాన్ని ఆమోదించిన విషయం గౌరవ సభ్యులకు తెలుసు. ఒక్క కర్నూలు జిల్లాలోనే మునుపటి సంవత్సరం 16 మిలియను కిలోల నాటు పొగాకు ఉత్పత్తి కాగా, ఈ సంవత్సరంలో 32 నుండి 34 మిలియను కిలోలు ఉత్పత్తి అయింది. ఐ.ఎల్.టి.డి. కంపెనీ తమ అవసరాల మేరకు కొనుగోళ్లు చేసిన తరువాత పెద్ద మొత్తంలో సరుకును కొనగలిగే కొనుగోలుదార్లు లేనందుచేత ఎక్కువ మంది సన్నకారు మరియు పేద రైతులకు అత్యధిక నష్టం కలుగకుండా చూసే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొన్నది. ఇట్టి కొనుగోలు ఈ ఒక్క

సందర్భానికి మాత్రమే పరిమితమై ఉందన్న విషయం గౌరవ సభ్యులు గమనించదగును. ప్రభుత్వం దీనిని అత్యంత ప్రత్యేక విషయంగా ఆమోదించింది. ముమ్ముందుకు ఇది మార్గదర్శకంగా ఉండదు. గత సంవత్సరం కంటె ఈ సంవత్సరం ఉత్పత్తి చాలా ఎక్కువైనది. 12 వేల టన్నుల నుండి 21 వేల టన్నులకు పెరిగింది. గిరాకీ తగ్గింది. అందువల్ల గ్లట్ ఏర్పడిన మాట వాస్తవం. దీనిపై ఏమి చేయాలో ఆలోచిస్తాం.

శ్రీ పి. శోభనాద్రీశ్వరరావు:—ధనియాలు పండించిన రైతుల పరిస్థితి దయనీయముగా వున్నదని మంత్రిగారు చెప్పారు. ముఖ్యముగా కృష్ణా, గుంటూరు జిల్లాలతో ఈ పంటను వేశారు. అక్టోబరు, నవంబరు నెలల్లో ఈ పంట వేస్తారు. పైరు వేసిన తరువాత తుఫాను వచ్చి పంట అంతా పోయింది. మళ్ళీ రెండవ సారి డబ్బు ఖర్చు పెట్టి పంటను వేశారు. బస్తా ధనియాలు రూ. 6000/- లు ఖర్చు పెట్టి కొని వేశారు. తరువాత పెస్టిసైడ్స్, ఎరువులు ఎక్కువగా సప్లయి చేయవలసివచ్చింది. ఎకరానికి రూ. 800/- లు ఖర్చు అవుతున్నది. ఇంత ఖర్చు పెట్టి పంట వేస్తే బస్తా రూ. 150 నుండి 70 లకు దిగిపోయింది. నిరుడు రూ. 250/- లకు అమ్మినది. అంతకుముందు రూ. 200/- లకు అమ్మినది. ఈ సంవత్సరం రూ. 70/- లకు పడిపోయింది. ప్రతి రైతు దగ్గర సరుకు నిల్వ వుండిపోయింది. అది విడుదల అయితే తరువాత పంటకు పెట్టుబడి పెట్టుకొనగలుగుతాడు. మంత్రిగారు నాటు పొగాకు విషయము చెప్పారు. స్టేటు ట్రేడింగ్ కార్పొరేషనుతో మాట్లాడి బస్తా రూ. 160/- ల చొప్పున అయినా కొనే ఏర్పాటు చేసి రైతులను ఒడ్డున పడవేసే ప్రయత్నము చేయాలని మనవిచేస్తున్నాను. కొన్ని వేల టన్నులు రైతుల దగ్గర నిల్వ వున్నవని చెప్పారు. 20 వేల టన్నులు ఎక్సెస్ వుందని అంటున్నారు. రైతులను ఆదుకుని ముందు వ్యవసాయ కార్యక్రమాలు చేసుకొనడానికి పూనుకోవాలని మనవిచేస్తున్నాను. 9-50 a. m.

శ్రీ యం. వెంకయ్యనాయుడు.—ప్రకాశం జిల్లాలో 6000 టన్నుల ధనియాలు నిల్వ వుంది. పొగాకు వల్ల రైతులు దెబ్బ తిన్నారు. ఇంకొక ప్రక్క ఇది. ప్రత్తి విషయము చెప్పనక్కర్లేదు. మంత్రిగారికి రైతులయందు సానుభూతి వుంది. ఏదో ఒక రేటు ఫిక్సు చేసి సరుకు విడుదల చేసే దానికి ప్రయత్నము చేయాలిని మనవిచేస్తున్నాను. స్టోర్ చేసుకొనడానికి కూడ రైతుల దగ్గర అవకాశము లేదు. అందువల్ల మార్కెటింగ్ ఫెడరేషన్ ద్వారా కాని ముందు సగము డబ్బు యిచ్చి, సరుకు అమ్మివేసిన తరువాత మిగతా డబ్బు యిచ్చేవిధంగా అగ్రిమెంట్ చేసుకొనే ఏర్పాటు చేయాలి. చూస్తాము, పరిశీలిస్తాము అంటే చాలా అన్యాయమవుతుంది. ధనియాలు చాల అవసరమైన సరుకు. రైతులు వారి దగ్గర వున్న సరుకును విడుదల చేయించాలని కోరుతున్నాను. ఇది కొత్తగా వచ్చిన పంట యిక్కడ. బలహీనవర్గాల క్రిందకు వస్తుంది. అందువల్ల మార్కెఫెడ్ ద్వారా కాని మరేవిధంగా కాని ముందు కొంత డబ్బు యిచ్చి తరువాత మిగతా డబ్బు యిచ్చే ఏర్పాటు చేయాలి.

శ్రీ వై. వెంకటరావు:—గౌరవసభ్యులు అందోళనవ్యక్తము చేసినట్లు వ్యవసాయ ఖర్చులు చూసుకుంటే గిట్టుబాటు కాని పరిస్థితి వుంది ధరకు సంబంధించి. ఈ పంట అనంతపురంలో ఎక్కువగా వుంది. 3,200 హెక్టార్సులో వుంది. స్టేటు ట్రేడింగ్ కార్పొరేషన్ ద్వారా ఎందుకు కొనకూడదు అన్నారు. పొగాకు విషయం వచ్చినపుడు యస్.టి.సి. ని పిలిస్తే వారి దగ్గర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదని వారు చెప్పడం జరిగింది. పొగాకు రైతులు ఏ జిల్లాలో వున్నా వారిని ఆదుకోవాలనే అభిప్రాయముతో మార్క్‌ఫెడ్ ద్వారా కొనడానికి ప్రభుత్వము నిర్ణయం చేసినది. ఈ ఉత్పత్తి 4, 5 జిల్లాల్లో ఎక్కువగా వుంది. అందువల్ల గౌరవ సభ్యులు చేసిన సూచనలను దృష్టిలో పెట్టుకుని యస్.టి.సి.కి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వుందో లేదో తెలుసుకుని వారితో సంప్రదించి రైతుల దగ్గర వున్న సరుకు ఎట్లా విడుదల చేయాలనేదానికి ప్రయత్నము చేస్తాము. ప్రొడక్షన్‌లోనే ఇంటరెస్టు వున్నా మార్కెటింగ్ విషయములో కూడ కొంత బాధ్యత వుంది కనుక యస్.టి.సి. ద్వారానో, ఇంకొక మార్గముగానో విడుదల చేసే విషయము పరిశీలనలో వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య :—నాటు పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తామని అన్నారు. మేము ఎంతో ఆశించాము. ఒకటి అయిపోయిందన్నట్లు మంత్రిగారు చెప్పారు. ఇంకొకటి ఆలోచిస్తామని చెప్పినట్లుగా వుంది. మార్క్‌ఫెడ్ ద్వారా ఇంతవరకు నాటు పొగాకును కొనలేదు. 2 చోట్ల తప్ప సెంటర్లను తెరవలేదు. కొనుగోలు చేయలేదు. ధనియాలను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసే ఏర్పాటు చేసి 50 శాతము ముందు పే చేసి, ధర నిర్ణయించిన తరువాత మిగతా డబ్బు యివ్వండి. ఎక్కువ పంట వేస్తే ఎక్కువ ఆదాయము అంటారు కాని ఎక్కువ వేస్తే నష్టానికి దారి తీసే పరిస్థితి ఏర్పడుతున్నది. ప్రభుత్వము జోక్యము చేసుకుని రైతులకు రిలీఫ్ కల్గించాలని కోరుతున్నాను.

శ్రీ వై. వెంకటరావు :—సుబ్బయ్య గారు చెప్పినట్లు పొగాకు విషయములో కూడ 50 శాతము ఆన్ అకౌంట్ యిస్తే వారి పనిపాట్లకు చాలదని మొత్తము ఇస్తున్నాం. 6 సెంటర్స్‌లో కొంటున్నారు. రైతులను ఆదుకొనడానికి తీవ్రముగా ప్రయత్నం చేస్తాము.

శ్రీ బి. వెంకటరెడ్డి :—మంత్రిగారు 6 సెంటర్స్ అంటున్నారు.

శ్రీ వై. వెంకటరావు :—కర్నూలు జిల్లా రైతు సంఘాధ్యక్షుడు రఘునాధరెడ్డి గారు చెప్పినది పత్రికలలో వచ్చినది. చూడండి:

## PAPER LAID ON THE TABLE

G.O.Ms.No. 671, Panchayati Raj, dated 13-6-1978

Sri M. Baga Reddy:—Sir, I beg to lay on the Table:

"A copy of the notification issued with G.O.Ms. No, 671, Panchayathi Raj dated 13-6-1978 with which certain amendments to rules have been made under Section 217 (1) of the Andhra Pradesh Gram Panchayats Act, 1964 which has been published at pages I—2 of Rules Supplement to Part VII of Andhra pradesh Gazette dated 6-7-1978 as required under section 217 (5) of the said Act."

G.O.Ms. No. 704, Panchayati Raj (Samithi—I) Dept., dated 21-6-1978.

Sri M. Baga Reddy :—I beg to lay.

"A copy of the notification with which certain rules amendments to Rules have been made through G.O.Ms. No. 704, Panchyati Raj (Samithi-I) Department, dated 21st June, 1978 and published in the Rules Supplement to Part VII of the Andhra Pradesh Gazette (Issue No. 13) dated 13th July, 1978 at pages 1 to 2, as required under sub-section (2) of section 69 of the Andhra Pradesh Panchayat Samithis & Zilla Parishads Act, 1959."

Mr. Speaker:—Papers laid on the Table.

## PAPER PLACED ON THE TABLE

Sti G. Raja Ram:—Sir, with your permission and on behalf of the Leader of the House, I beg to place on the Table:

"A copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 16-8-1978." 10-00 a. m.

Mr. Speaker:— Paper placed on the Table.

Report on the Divisions of B. A. C.

The following decisions were taken by the Business Advisory Committee at its meeeting held on 16th August, 1978 in regard to the business to be transacted in the Assembly.

| | |
|---|---|
| 17-8-1978 (Thursday) | First Day of the General Discussion on the Budget for 1978-79. |
| 18-8-1978 (Friday) | 1. Second Day of the General Discussion on the Budget for 1978-79.<br>2. Private Members Business. |
| 18-8-1978 (Saturday) | NO SITTING |

| | |
|---|---|
| 20-8-1978 (Sunday) | HOLIDAY |
| 21-8-1978 (Monday) | Third Day of the General Discussion on the Budget for 1978-79. |
| 22-8-1978 (Tuesday) | Fourth Day of the General Discussion on the Budget for 1978-79. |
| 23-8-1978 (Wednesday) | 1. Fifth Day of the General Discussion on the Budget for 1978-79. |
| | 2. Short Discussion on the Report of Muktadar Inquiry Commission (from 4.00 p.m, to 7,00 p.m.) |
| 24-8-1978 (Thursday) | Sixth and Final Day of the General Discussion on the Budget for 1978-79 and reply by the Finance Minister. |

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్) :—అధ్యక్షా, మెదక్ జిల్లాలో అధిక వర్షాల వల్ల చాలా నష్టం వచ్చిందనే విషయంపై నేను 329 క్రింద నోటీసు ఇచ్చాను....

మిస్టర్ స్పీకర్ :—రోజుకు రెండే వస్తాయి. మీరు ఇచ్చింది తరువాత వస్తుంది.

## Annual Financial Statement (Budget) for 1978-79 (General discussion)

శ్రీ గౌతు లచ్చన్న (సోంపేట) :—అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు ప్రవేశ పెట్టిన బడ్జెటు నిరాశాజనకంగా, నిస్పృహ కలిగించేటట్లుగా వుందని చెప్పటానికి విచారిస్తున్నాను. మంత్రిగారు ఇదివరలో ఓట్ ఆన్ ఎకౌంట్ ప్రతిపాదించి నప్పుడు ప్రజలయొక్క ఆశలు, ఆశయాలు తీర్చటానికి వీలుగా అన్ని వివరాలు సేకరించటానికి సమయం లేక ఓట్ ఆన్ ఎకౌంట్ ప్రతిపాదిస్తున్నాను. ఆ వివరాలన్నీ సేకరించి సంపూర్ణమైన బడ్జెటు తరువాత ప్రవేశపెడతానని ఆనాడు చెప్పారు. ఈనాటి బడ్జెటు ప్రతిపాదనలు చూస్తే ఆ ప్రకారంగా కాని, వ్యవసాయ రీత్యా కాని, ఆర్థికంగా రాష్ట్రం ఎంతవరకు అభివృద్ధి చెందుతుందనేది కాని స్పష్టంగా ఏమీ తెల్పబడలేదు. వాటికి సంబంధించిన స్కీములుగాని, ఆలోచనలు గాని చెప్పబడలేదు. బడ్జెటు అంటే ప్రభుత్వం తనకు ఆదాయం ఎంతవరకు వస్తుందో, ఎంతవరకూ ఉత్పత్తిని పెంచి అభివృద్ధి చేయటానికి వీలుంటుందో ఆ వివరాలు స్పష్టం చేయడం, కాని అటువంటి ప్రయత్నం జరగలేదు. ఈనాడు అనేక రంగాలలో ఖర్చులు ఏ విధంగా జరుగుతున్నాయి, వాటిని ఏ విధంగా శాసనసభ కంట్రోలు చేయాలి అనే విషయం ఆలోచించినట్లు లేదు. ఈనాడు మన రాష్ట్రంలో అనేక కార్పొరేషన్స్, నాకు తెలిసినంతవరకూ 20 పైగా ప్రైవేటు కంపెనీల పేరుతో రిజిష్టరు కాబడి పని చేస్తున్నాయి. వాటి బడ్జెటు

మన శాసనసభ ముందుకు రావలసిన అవసరం లేదు. వాటి ఫండ్స్ ఏ విధంగా వినియోగం అవుతున్నాయో పరిశీలించే అవకాశం మనకు లేకుండా చేస్తున్నారు. వాటికి ఇంతింత పెట్టుబడి పెట్టటానికి అనుమతి పొందటం తప్ప ఆ పొందిన మొత్తం సక్రమంగా వినియోగం అవుతున్నదా లేదా అనేది తిరిగి పరిశీలన జరిపే అవకాశం శాసనసభకు లేకుండా చేశారు. ఇది చాలా తప్పుడు పద్ధతి అని మనవి చేస్తున్నాను. వాటి వ్యవహారాలను, ఖర్చులను శాసనసభ పరిశీలించేటట్లుగా అందుకు అధికారమిచ్చే ఒక బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టి వాటిని క్రమ పద్ధతిలో నిర్వహించటానికి తగిన చర్యలు తీసుకోవాలని. ఇది చాలా ముఖ్యమని మనవిచేస్తున్నాను. డెవలప్‌మెంట్ ప్రోగ్రాములన్నీ కంపెనీస్ యాక్టు క్రింద రిజిష్టరు కాబడిన ఈ కార్పొరేషన్స్ క్రింద జరుగుతున్నాయి. కాని వాటిపై ప్రభుత్వ అజమాయిషి కాని, పరిశీలన కాని లేకుండా పోతున్నది. వెనుకబడిన వర్గాలకు ఇస్తున్న స్వల్ప మొత్తాలు నిజంగా వెనుకబడిన వర్గాలకే వినియోగపర్చ బడుతున్నాయా లేదా అనేది పరిశీలించటానికి చట్టబద్ధమైన చర్యలు తీసుకొని శాసన సభ పరిశీలించేటట్లుగా తగిన చర్యలు తీసుకోవాలని ఆర్థిక మంత్రిగారిని కోరుతున్నాను.

ఎస్టిమేట్స్ తయారుచేయటంలో ప్రభుత్వం ఎంత ఉదాసీన వైఖరి, ఎంత నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నదో చెప్పటానికి అనేక నిదర్శనలు వున్నాయి. 1976-77లో అంచనాలలో క్లోజింగ్ బ్యాలెన్స్ కోటి రూపాయలని తెలియ చేచారు. యాక్చ్యువల్‌గా 56 కోట్ల 67 లక్షలని తేలింది. ఏవో లెక్కలు చూపించాలి కదా అనే దృష్టితో ఈ శాసనసభ ముందు లెక్కలు చూపిస్తున్నారు తప్ప దేనివల్ల ఎంత అదాయం వస్తున్నది అనేది స్పష్టంగా తెలియపర్చడం లేదు. రెవెన్యూ రెసిప్ట్సుకు సంబంధించి అంచనాలలో 76-77 లో 688 కోట్ల 7 లక్షలు అని చూపబడింది. కాని యాక్చ్యువల్‌గా చూస్తే అది 727 కోట్లకు పెరిగింది. ఇలా ఇంత వ్యత్యాసంగా చూపటానికి కారణాలు ఏమిటో మంత్రిగారు తమ సమాధానంలో తెలియచేయాలని కోరుతున్నాను. ఇది 74 కోట్ల 41 లక్షల లోటు బడ్జెటు అన్నారు. పైన చెప్పిన పరిస్థితుల బట్టి ఇది నిజంగా లోటు బడ్జెటేనా అని సందేహించ వలసివస్తున్నది. ఈ లోటును ఎలా తీరుస్తారనేదానిని వేక్‌గా ఒక మాట చెప్పారు, కలెక్షన్ ఎక్కువ జాగ్రత్తగా చేయటం వల్ల, నాన్‌ప్లాన్ ఎక్స్‌పెన్‌డిచర్ క్లుప్తంగా జరపడం వల్ల సర్దుబాటు చేస్తామని అన్నారు. జాగ్ర త్తగా వసూలు చేయడం వల్ల ఎంత ఆదాయం సాధించగలరో ప్రభుత్వ అంచనా లలో చెప్పకపోవడం వల్ల ప్రభుత్వం యొక్క ఆర్థికశాఖకు అగౌరవం, అప్రతిష్ఠ కలిగించారని చెప్పక తప్పదు. వారు ఈ లోటును చూపడంలో అజాగ్రత్తగా వ్యవహరించారని మనవిచేస్తున్నాను. లోటును భర్తీచేయటానికి సక్రమంగా వసూలు చేస్తామని అంటున్నారు కాని ఈ సంవత్సరం మధ్యకాలంలో కొత్త పన్నులు వేయము అని చెప్పడంలేదు. సామాన్యంగా బడ్జెటులో కొత్త పన్నులు వేయలేదని చెబుతూ సంవత్సర మధ్యకాలంలో పన్నులు వేసే పద్ధతి అవలంబిం చడం మన ప్రభుత్వానికి ఇటీవల ఒక ఆచారమైంది. బడ్జెటు అంటే స్పష్టమైన

స్వరూపం శాసనసభ ముందు పెట్టాలి అంతేకాని అందాజగా గాలిలో వున్నట్లుగా బడ్జెటు ప్రతిపాదనలు చేయడం బడ్జెటు ఉద్దేశానికి, ఆదర్శానికి విరుద్ధమని చెబుతున్నాము. బెటర్ కలెక్షన్స్ అంటే ఇప్పుడు చేస్తున్న జప్తులు, జబర్దస్తీల మాదిరిగా చేస్తారా? అదే అయితే ఇవి అమాయకుల మీదా, పేద వారి మీద చేస్తున్నారు, బలవంతులను, ధనవంతులను ఉదాసీనంగా వదిలి పెడుతున్నారు 1978-79 ఆర్థిక సంవత్సరంలో ఎప్పుడూ కొత్త పన్నులు వేయము అనే మాట గాని, లేదా వేస్తామని కాని ఏదో ఒకటి స్పష్టంగా చెప్పండి. కాని ఏమీ చెప్పకుండా మధ్యలో పన్నులు వేయడం బడ్జెటు ప్రతిపాదనలో వున్న పవిత్రతకు ద్రోహం చేయడమే అవుతుందని మోసం చేయడమే అవుతుందని చెప్పవలసి వుంటుంది. అటువంటి ప్రతిపాదనలు ఏవైనా వుంటే ఈ బడ్జెటులోనే స్పష్టపరచాలనీ, మధ్య కాలంలో వేయడం మన శాసనసభా గౌరవాన్ని భంగపరచటమే అవుతుందని ఆర్థికమంత్రిగారికి మనవిచేస్తున్నాను. బ్యూరో ఆఫ్ ఎకనమిక్స్ వారి లెక్కల ప్రకారం 77-78లో మన రాష్ట్ర ఆదాయం 8.21 పర్సెంట్ పెరిగిందని మంత్రిగారు చెప్పారు. 74-76లో, 75-76లో బాగా పడిపోయినా, 76-77 లెక్కలు ఆధారము చేసుకొని దానిపై 8.2 పర్సెంట్ అని చెప్పటం జరిగింది. కాని 74-75 సంవత్సరపు లెక్కలు చూస్తే యావరేజ్ గ్రోత్ 3.4 పర్సెంట్ కంటే ఎక్కువ లేదని మంత్రిగారు గమనించాలని కోరుతున్నాను.

(Sri A. Eswara Reddy in the Chair).

10-10 a.m. మన పర్ కేపిటా ఇన్కం చూస్తే 1961 లో 275 రూపాయలు, ఇప్పుడు 78లో 321 అంటే 17 సంవత్సరాలలో 46 రూపాయలు తలసరి ఆదాయము మన రాష్ట్రములో పెరిగిందని చెప్పుకోవలసి వుంది. ఈ రోజు లెక్క వేసుకుంటే ప్రతి వ్యక్తి డేలీ ఇన్కం 89 పైసలు అని మంత్రిగారు గుర్తించి వుంటారనే నా విశ్వాసం. జనాభా చూస్తే 71 వ సంవత్సరము నుండి ఏటా మూడు పర్సెంటు నాలుగు పర్సెంటు యింక్రీజ్ అయి ప్రస్తుతం మన రాష్ట్రములో 5 కోట్ల జనాభా వుంది. నేషనల్ సర్వే లెక్కల ప్రకారము 40 శాతం మంది ప్రావర్టీ కంటే తక్కువ లెవలులో వున్నారు. అందువల్ల మన రాష్ట్ర లెక్కలు చూస్తే రెండు కోట్ల మంది ప్రజలు రోజుకు 60 పైసల కంటే తక్కువ ఆదాయముతో బ్రతుకుతున్నారని తెలుస్తుంది. అంటే ఎకనామిక్ గ్రోథ్ చెప్పుకోదగిన పరిస్థితిలో లేదు. మన రాష్ట్రము ఆర్థికంగా వ్యవసాయం మీద ఆధారపడినదని అందరు చెబుతారు. అటువంటప్పుడు అగ్రికల్చర్ ప్లాను, ప్రొడక్షను గురించి మంత్రిగారు స్పష్టపరచకపోవడం చాలా నిరాశాజనకంగా వుంది. లెక్కలబట్టి ధాన్యం వుత్పత్తి పెరిగిందని చెప్పవచ్చు, బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ ప్రకారం మెట్ట ధాన్యాలు, పప్పు ధాన్యాలు వుత్పత్తి పడపోతున్నది. వ్యవసాయ ప్రాతిపదికగా ఆర్థికాభివృద్ధి ఆధారపడి వున్న రాష్ట్రములో వ్యవసాయం గురించి ఏ విధంగా ఏ ఏ పంటల మీద ఏ విధమైనటువంటి అభివృద్ధిని ఎంతవరకు సాధించగలమనే ప్లాను వివరణ బడ్జెటులో లేదు. చదివినంతవరకు యీ పుస్తకాలలో వివరాలు లేవు. దయచేసి మంత్రిగారు స్పష్టపరచాలి.

కమర్షియల్ క్రాప్స్ గురించి అందరు చెప్పారు. మన దేశములో యీనాడు వున్న పరిస్థితి చాలా ఘోరంగా వుంది. కావలసిన వ్యవసాయ పరికరాలు, ఎరువులు సరైనటువంటి ధరలకు దొరకక బ్లాకు మార్కెటులో కొనవలసిన పరిస్థితి రైతాంగానికి పట్టింది. కాని పంటలకు మాత్రము విలువ లేకుండా పోతున్నది. వ్యవసాయ శాఖ మంత్రిగారు, నేను ఆందోళన పడుతున్నానని చెప్పారు. దానికి తగిన చర్య ఏమిటీ అనేది బడ్జెటులో కనబడలేదు. ఏ పంటకు ఏ ధర అనేది నిర్ణయించి అవలంభించే దానిలో మన ప్రభుత్వం విఫలం అయిందని చెప్పడములో సందేహం లేదు. మన వ్యవసాయ ఆర్థికాభివృద్ధి సాధించడానికి అవకాశం లేకుండా పోతున్నది. ధరవరల స్థిరీకరణ ఏ విధంగా సాధించగలమనేది, ఏ పద్ధతి అవలంభిస్తే వ్యాపార పంటలు పడిపోకుండా రైతుకు గిట్టుబాటు ధర లభిస్తుందనేది మంత్రిగారు స్పష్టంగా వివరించాలి. మేజరు ఇండస్ట్రీస్‌లో వేల కోట్ల రూపాయలు పెట్టి పెద్ద లాభాలు సంపాదించి డివిడెండ్సు పంచిన విధంగా రైతుకు లాభాలు కావాలని అడగడం లేదు. ఏ పంట ఎంతవరకు పండిస్తే ధర నిలబడుతుందనే దానికి ఒక ప్లాను లేదు. అందువల్ల వ్యాపార పంటలు, పత్తి, మిర్చి, వేరుసెనగ మొదలైనవి, ఎంతవరకు ఎన్ని వేల ఎకరాలలో పండిస్తే రైతులకు గిట్టుబాటు వుంటుంది అనే ప్రణాళిక గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తే తప్ప దారి లేదని మనవి చేస్తున్నాను.

పోతే ల్యాండు రిఫార్మ్స్ గురించి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటి నుండి అయిదుసార్లు చట్టాలు చేశాము. మొదట సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు చేయడం జరిగింది, సంజీవయ్యగారు వచ్చిన తరువాత ఒక సవరణ తెచ్చారు. బ్రహ్మానందరెడ్డిగారు ఒక సవరణ తెచ్చారు పి. వి. నరసింహారావుగారి కాలములో ఒక సవరణ అయింది. వెంగళరావుగారి కాలములో ఒక సవరణ అయింది. వెంగళరావుగారి కాలములోనో పి. వి. నరసింహారావుగారి కాలములోనో, రెండు కోట్ల ఎకరాల వరకు బంజరు భూముల పంపకము చేశామని శాసనసభలో చెప్పారని పత్రికలలో చూచినట్లు గుర్తు. ఈనాడు మంత్రిగారు యిచ్చినదానిలో రెండు లక్షల 95 వేల ఎకరాల భూమిని స్వాధీనపరచుకున్నట్లు చెప్పారు. ఇంకా వారు చెప్పిందేమంటే తీసుకోడానికి వీలైన భూమి చాలా వుందని, కోర్టు తగాదాలలో వుందని చెప్పారు. చాలా అంటే ఎంత వుందో చెప్పలేదు. ఆ వివరాలు చెప్పాలి. ల్యాండు రిఫార్మ్స్ చట్టాలు అమలుపరచడానికి ఏర్పాటు చేసుకున్న సిబ్బంది యంత్రాంగం మీద నాకు కలిగినటువంటి అంచనా ప్రకారము రెండున్నర కోట్లు ఖర్చు పెట్టారు. అంత ఖర్చు పెట్టి రెండు లక్షల 95 వేల ఎకరాలు స్వాధీనము చేసుకున్నారు. దానినిబట్టి చూస్తే ఎకరం 8 వేల రూపాయలు ఖర్చుపెట్టి అదనపు భూమిని స్వాధీనం చేసుకున్నారని తెలుస్తున్నది. నిజంగా ఎక్వయిర్ చేసి యిస్తే యింత కంటే రెండు మూడు రెట్లు భూమి బీదవారికి వచ్చి వుండేదేమో. ఈ సంవత్సరం ఒక స్కీము పెట్టారు. భూమిని స్వాధీనపరిచే స్కీము, పది రోజులు పెట్టారు. భూములు ఎంతవరకు స్వాధీనం అయింది, సాగుబడి లెక్కలు చెప్పడం లేదు. మీరు యిచ్చిన భూమిని హరిజనుడు గాని బీదవాడు గాని సాగుబడి చేసుకున్నాడా ? రెండు లక్షల 95 వేల ఎకరాలలో ఎంత భూమి సాగుబడిలోకి వచ్చింది ? దానివల్ల ఎంత పంట అదనంగా పండిస్తున్నారు? ఇవి వారు చెప్పినటువంటి ఉపన్యాసములో లేకపోవడం

సాగుబడిలోకి రాలేదని చెప్పడం మానివేశారో లేక సాగుబడి లెక్కలు ఎందుకు, అవసరము లేదని చెప్పలేదో మంత్రిగారు చెప్పాలి. వాటివల్ల ఎన్ని కుటుంబాలు బాగుపడ్డాయో చెప్పలేదు. 30 సంవత్సరాలుగా భూములు పంచుతున్నామనే మాట అధికారములో వున్న కాంగ్రెస్ వారు చెబుతున్నారు. ఎంత పంచినప్పటికి తరుగుదల లేని పరిస్థితులు వున్నవి. పంపకం పూర్తి కాలేదు. నిజంగా భూములు పంచి బీదవారిని బాగుచేయాలని త్రికరణశుద్ధిగా వుంటే తప్పకుండా ఏ భూమి ఎవరికి యిస్తున్నారో దానిని హ్యాండోవరు చేయడమనేది మంచిది. కాని హ్యాండోవరు చేయడములో ఎవరికి ఎటువంటి తగాదా రాకుండా చూడాలి. మేము ఎక్కువ భూములు సేకరించాము, ఎక్కువ భూములు పంపకం చేశాము అని చెప్పుకునే ఉద్దేశంతో ఆత్రుతపడి గవర్నమెంటు జి. ఒ. ప్రకారం ఎవరైతే ఆ భూమి దున్నుతున్నాడో వాడికే ఆ పట్టా ఇవ్వవలసిన అర్హత ఉన్నప్పటికీ ఇవ్వకుండా వేరొకతనికి పట్టాలు పంచడం అనే ఆచారం ప్రారంభం అయింది. తగాదాలు జరుగుతున్నాయి, కొట్లాటలు పెంచుతున్నారు. బీదవాడు, బీదవాడు
10-20 a.m. కొట్టుకొంటున్నారు. పోలీసుస్టేషనుకు వెళ్ళి గిన్నె, తెపాలా అమ్ముకునే పరిస్థితులలో నేడు గ్రామాలలో వందలకొలది ఉన్నారు. ఆ విషయం మంత్రిగారికి కూడా తెలుసు. ఈనాడు ఎవరైతే భూమిని సాగుబడి చేసుకుంటున్నారో వారందరికి పట్టాలు ఖాయపరచండి. ఒక బీదవాడి దగ్గరనుంచి లాక్కొని మరొక బీదవాడికి ఇచ్చి తగాదాలు పెట్టే పరిస్థితి లేకుండా చూడండి. మీరు బలవంతుల దగ్గర స్వాధీనం చేసుకుంటే ఎవరూ అభ్యంతరం పెట్టరని మనవిచేస్తున్నాను. మీరు ఆ భూమిని వారికి హ్యాండ్ ఓవర్ చేయడమే కాకుండా వారి పెట్టుబడికి, ఎరువులకు, ఇతర పరికరాలకు కావలసిన పెట్టుబడి ఇచ్చి సాగుబడికి దోహదం చేయాలి. ఇప్పుడు స్మాల్ ఫార్మర్సు డెవలప్‌మెంటు ఏజన్సీ స్కీము ఉంది. మీరు ఆ స్మాల్ ఫార్మర్సు డెవలప్‌మెంటకు డబ్బు ఇవ్వలేనప్పుడు బ్యాంకుల ద్వారా అయినా ఇప్పించండి. వారు వ్యవసాయంచేసి నాలుగు గింజలు పండిస్తున్నారో లేదోనని ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను. లేకపోతే ఈ పంపకాలు అనేది ఒక బోగస్ పద్ధతిలోకి వెళ్ళిపోతుందని మనవిచేస్తున్నాను. బ్యూరో ఆఫ్ ఎకనమిక్సు అండ్ స్టాటిస్టిక్సు డిపార్టుమెంటువారు ఇచ్చిన సాగుబడి లెక్కలు చూస్తే చాలా ఘోరంగా కనిపిస్తున్నాయి. ఇవి నిజమో, అబద్ధమో మంత్రిగారు చెప్పాలి. 1971 లో సాగుబడి అయిన ఏరియా 117 లక్షల 35 వేల ఎకరాలు అని ఉంది. అందులో కల్టివబుల్ వేస్ట్ అనేది 11 లక్షల 16 వేల ఎకరాలు ఉంది. ఇప్పటివరకు బీడు పడిపోయిన భూమి 16 లక్షల 81 వేల ఎకరాలు ఉంది. 1970-71 వ సంవత్సరంలో 36 లక్షల 80 వేల ఎకరాల కల్టివబుల్ లాండు సాగుబడి కాలేదని బ్యూరో ఆఫ్ ఎకనమిక్సు అండ్ స్టాటిస్టిక్సు డిపార్టుమెంటువారు చెబుతున్నారు. 1975-76 లో అది పెరిగిందితప్ప తగ్గలేదు. అది 43 లక్షల 36 వేల ఎకరాలకు పెరిగింది. సాగుబడి కాకుండా బీడుగా విడిచిపెట్టిన భూమి 7 లక్షల ఎకరాలు పెరిగింది-5 సంవత్సరాలలో. ఇవి సరైన లెక్కలు అవునో కాదోననే సందేహం నాకు కలుగక

పోలేదు. మన డిపార్టుమెంటువారు అధికార రీత్యా పుస్తకాలలో వ్రాసిన లెక్క ఇది. మనం ఈ లెక్కలను చూసుకుంటే దిగజారుడు పద్ధతిలో ఉంది తప్ప అభివృద్ధి పథంలో లేదని మనవిచేస్తున్నాను. భూములు పంపకం చేస్తున్నాము, భూములు పంచాము అని లెక్కలు చెప్పుకొనడం కాదు. అది ఎంతవరకు సాగుబడిలోకి వచ్చింది ? దానివల్ల ఎంత అదనంగా పంట వచ్చింది, అది ఎలాగ ఉపయోగించింది అని ప్రభుత్వం చూడకపోతే దానివల్ల నిరుపయోగం అవుతుందని మనవిచేస్తున్నాను. ఈ వ్యవసాయ రంగానికి సంబంధించినంతవరకు మన ప్రభుత్వం 35 కోట్ల 10 లక్షల రూపాయలు కేటాయింపు చూపించింది. క్రిందటి సంవత్సరం కన్నా ఇది 9 కోట్ల 8 లక్షల రూపాయలు అదనం చూపించింది. ఇందులో స్మాల్ ఫార్మర్సు, మార్జినల్ ఫార్మర్సుకు 25 లక్షల రూపాయలు మాత్రమే అన్నారు. స్మాల్ ఫార్మర్సుకు చిన్న మొత్తం చూపిస్తే సరిపోతుందని అనుకున్నారా ? ఈనాడు స్మాల్ ఫార్మర్సు, మార్జినల్ ఫార్మర్సు ఎంతమంది ఉన్నారు ? వారికి ఏ విధమైన ఆర్థిక అభివృద్ధి చూపించాలని ప్రభుత్వం ఉద్దేశించింది? దానికి ఎంత డబ్బు ఖర్చు అవుతుంది? మన బడ్జెటులో దానికి కేటాయింపు చాలకపోతే వరల్డు బ్యాంకునుంచి, నేషనలైజ్డు బ్యాంకులనుంచి రుణాలు తెప్పించి ఈ చిన్న రైతులకు, మార్జినల్ రైతులకు అదనంగా సహాయం చేస్తామనే మాట ఈ బడ్జెటులో ఎక్కడా కనిపించలేదు. అందుకు స్పష్టమైన వివరాలు ఉండాలి. గాలిలో ఉపన్యాసాలు చెప్పుకుంటే లాభం లేదని మనవిచేస్తున్నాను. దీనికి 25 లక్షల రూపాయలు మీరు కేటాయింపు చూపించారు. దీనివల్ల మీకు స్మాల్ ఫార్మర్సు పట్ల ఉన్న చిత్తశుద్ధి రుజువు అవుతున్నది. ఆ విధంగా చిన్న రైతులకు 25 లక్షల రూపాయలు కేటాయించి స్వర్గలోకానికి పంపుతారో, స్వర్గలోకానికి నిచ్చెనలు కడతారో మీకు తెలియాలి. ఇది మీరు రాజకీయ ప్రచారానికి ఉద్దేశించి చేస్తున్న ప్రచారం తప్ప మరొకటి కాదు. మీరు చెబుతున్న మాటలకు చేస్తున్న పనులకు ఎక్కడా సంగర్భ శుద్ధి లేదని రుజువు అవుతున్నది. దీనిని గురించి స్పష్టంగా చెప్పండి. అసలు స్మాల్ ఫార్మర్సు ఎంతమంది ఉన్నారు, మార్జినల్ ఫార్మర్సు ఎంతమంది ఉన్నారు, వారికి ఈనాడు ఉన్నటువంటి పెర్ కాపిటా ఆదాయం ఎంత, మీరు దానిని ఎంతవరకు పెంచదలచుకున్నారు ? దానికి మీ స్కీములు ఏమిటి ? దానికి ఎంత డబ్బు కావాలి, దానిలో మీరు ఎంత ఇవ్వగలరు, మిగతాది ఎలాగ తెస్తారు అనేది మీరు చెప్పకుండా ఇది బడ్జెటు అని చెప్పుకుంటే సిగ్గుచేటని మనవిచేస్తున్నాను. ఈ వివరాల గురించి తుణ్ణంగా ఆలోచించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, జూన్ 28వ తేదీనాడు ఒక ప్రజా ప్రదర్శన తెచ్చి జనతా పార్టీ వారు, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా వారు ఒక జాయింటు మెమోరాండం ముఖ్యమంత్రి గారికి సమర్పించాము. ఆ జనాన్ని సర్దార్ వల్లభ భాయ్ పటేల్ విగ్రహం దగ్గర కూర్చోబెట్టి ముఖ్యమంత్రి గారిని ఆహ్వానించి మెమోరాండం అందజేస్తే వారు బ్రహ్మాండమైన ఉపన్యాసం చెప్పారు. ఇప్పటికి అవి చెవిలో గింగురు మంటున్నాయి. అందులో ఒక్క మాట కూడా భూతద్దం పెట్టి చూద్దామంటే అమలులో ఎక్కడా కనిపించడం లేదు. అధ్యక్షా, ఇది

గమనించాలని కోరుతున్నాను. ఆర్థికమంత్రి గారు ముఖ్యమంత్రిగారికి ఈవిషయం చెప్పాలి. ప్రతిపక్షంలో ఉన్నటువంటి రెండు పార్టీలవారు ఒక మెమోరాండం ఇస్తే-అవి బాగున్నాయి, న్యాయమైనవి, తప్పకుండా చేస్తామని బ్రహ్మాండమైన ఉపన్యాసం ముఖ్యమంత్రి గారు ఇచ్చారు. ఆయన ఫలానాది మేము అంగీకరించాము, ఫలానాది అంగీకరించలేక పోతున్నాము, ఫలానాది పరిశీలనలో ఉందనే సమాధానం వ్రాయకపోవడం విచారకరం. ఇంతకన్నా అసహ్యకరమైన పని ఇంకొకటి లేదని మనవిచేస్తున్నాను. చాలా తీవ్రమైన ఆలోచన చేయవలసి వచ్చింది. దీనికి నేను విచారిస్తున్నాను. చౌకబారు ప్రకటనలు చేసుకున్నందు వల్ల లాభం లేదు. మీరు ఏదైనా మాట చేయడానికి వీలుంటే చెప్పండి లేకపోతే చేయలేమని చెప్పండి. దానికి ఎవరైనా హర్షిస్తారు. కాని లేనిపోని మాటలు చెప్పడం మంచిది కాదు. సమాధానం వ్రాయకపోవడమనేది విచారకరమైనటువంటిది, గర్హించ వలసినటువంటి పరిస్థితి అని మనవి చేస్తున్నాను. పంటలు గిట్టుబాటు ధర గురించి కూడా అప్పుడు చెప్పాము. అది ఈ నాటిది కాదు. మనకు స్వరాజ్యం వచ్చినప్పటినుంచీ ఈ ఘోష జరుగుతూనే ఉంది. కాని దిక్కు మొక్కు లేదు. ఇప్పుడు తప్పకుండా దీనికి తగిన చర్య తీసుకుంటాము అన్నారు. ఇన్‌పుట్స్‌కి, ఎరువులూ వగైరాలు, వ్యవసాయానికి కావలసినవి అన్నీ అవసరమైన ధరలకు ఇవ్వమని చెబితే తప్పకుండా దానిని పరిశీలిస్తామన్నారు. అది న్యాయమైన కోరిక అన్నారు. అలాగే పరపతి సౌకర్యం గురించి ; 5 ఎకరాల లోపు పల్లానికి, పది ఎకరాల లోపు మెట్టకి పన్నులు రద్దు చేయమని మేము ఆ రోజు కోరాము. దాని గురించి ఆలోచిస్తాము అని అన్నారు. చేస్తాము అని అన్నారు అని నేను చెప్పలేనుగాని ఆలోచిస్తామని అన్నారు. ఈ ఆలోచన ఎంతకాలం చేస్తారు ? ఎంతవరకు చేస్తారు ? నిజంగా భూమి శిస్తు రద్దు అనేది పేదవాడియొక్క సిద్ధాంతం ఏమిటో, ఉద్దేశం ఏమిటో మీరు పరిశీలన చేయాలి. ఒక వ్యక్తికి తన కుటుంబానికి సరిపోయిన ఆదాయం వచ్చేంతవరకు ఆయన మీద ప్రభుత్వం అదనం అయినటువంటి పన్నులు రుద్ద కూడదు. వారి మీద ఆర్థిక భారము వెయ్యకూడదు అనే సూత్రానికి, సిద్ధాంతానికి సంబంధించి ఈ పన్నులు రద్దు అన్నది. అందువల్ల ఈ నాడు తమ బిడ్డలను చదివించుకోవాలన్నా, నలుగురితో బాటుగా తాను కూడా గౌరవమైన వ్యక్తిగా నాగరికత గలిగిన వ్యక్తిగా నిలబడాలి అన్నా, కనీసం 5 ఎకరాల మాగాణి లేనిదే ఆ కుటుంబానికి అవకాశం ఉండదు అనే దృష్టితో మేము 5 ఎకరాలు అన్నాము. మీరు 2½ ఎకరాలు ఉన్నవారికి శిస్తు మాఫీ చేస్తాము అని అధికారంలోనికి రాగానే ప్రకటన చేశారు. ఆ ప్రకటన చూసి రాష్ట్రము అంతటా కూడా నిజంగా 2½ ఎకరాలవారికి శిస్తు పోయిందేమో అనుకొని భ్రమ పడితే రెవిన్యూ వారు జప్తులు జబరదస్తీలు, కిరాతకులు లాగా ఇళ్ళ మీద పడే సరికి ఇది ఏమిటి ఈ అన్యాయం, ఈ మధ్య 2 1/2 ఎకరాలకు శిస్తు రద్దు చేశామని చెప్పారు వీరు జప్తులు మాత్రం చేస్తూనే ఉన్నారు ఏమిటి అనేది ఆ ప్రజలకు అర్థము కాలేదు. అప్పుడు ప్రభుత్వము వారేమో ఇది వచ్చే సంవత్సరం గురించి ఆలోచించాము గాని ఈసంవత్సరం మంచికాదు అన్నారు. ఏ సంవత్సరం

అయితే మీరు వచ్చారో ఆ సంవత్సరం చెప్పిన మాట కూడా ఆ సంవత్సరంలో మీరు నిలబెట్టుకోలేదు. అమలు పరచలేదు. ఈ నాడు ఈ కొత్త ఫసలీలో అయినా దీని అమలు గురించి ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకున్నారో స్పష్టపరచ వలసిన అవసరం ఉన్నదని మాత్రం నేను మనవి చేస్తున్నాను. అట్లా స్పష్టపరచకుండా ఊరికే ఉపన్యాసాలు కాదు. మరి నిజంగా పేద రైతు కనీసం ఒక మనిషిగా, మానవుడుగా బ్రతకడానికి వీలుగా ఉండాలి అనే ఉద్దేశం ప్రభుత్వానికి త్రికరణ శుద్ధిగా ఉన్నట్లయితే 5 ఎకరాల మాగాణీకి 10 ఎకరాల మెట్టకుకూడా శిస్తు రద్దు అమలు పరచాలని మనవి చేస్తున్నాను. డ్రయినేజి సెస్ రద్దు చేయాలి అన్నాము. ఈ విషయం ఆర్థిక మంత్రిగారికి తెలుసు. అప్పుడు వారు ప్రభుత్వములో ఉన్నారు. ఒక డ్రయినేజి గురించే ఈ సెస్సు పెట్టాము గాని ఇది రెండు సంవత్సరాలలోనే రద్దు అయిపోతుంది, ఇది ఉండదు అని హామీలు ఈ శాసనసభలో ఇచ్చిన సంగతి ఇప్పుడు ఆర్థిక మంత్రిగారికి స్పష్టంగా తెలుసు. అందువల్ల అది రద్దు చేయడం అనేది ఎందుకు జరగలేదో, అది ఒక ఆదాయంగా పెట్టుకొని దానిని కొనసాగించడం అనేది శాసన సభకు ఇచ్చిన హామీలను దాని ప్రతిపత్తిని భంగపరచడం తప్ప మరొకటి కాదు. జాయింటు పట్టాల గురించి చాలా చర్చలు జరిగినాయి. ఇది చాల కాలము నుండి వస్తున్నది. ఇప్పటికి కూడా ప్రభుత్వము లాండు ఎసైనుమెంటుకి సంబంధించినంతవరకు జాయింటు పట్టాలు విడదీసే విషయంలో, నిజంగా రెండున్నరఎకరాలకు శిస్తు రద్దు చేయడానికి ఈ సంవత్సరం పూనుకున్నప్పుడు, ఈ పట్టాలు విడుదల అనేది చాల ప్రధానంగా జరిగి తీరాలి. ఎవరి పేరుతో ఏ కాలంలో ఉన్నాయో. ఆ పట్టాలో 5 ఎకరాలు ఉన్నది కాబట్టి ఆ 5 ఎకరాలు ముగ్గురు పంచుకున్నా, ఇద్దరు చచ్చిపోయినా ఒకడు బ్రతికి ఉన్నా వాడు చెల్లించుకోవాలి అనే దౌర్భాగ్య పరిస్థితి దుర్మార్గ పరిస్థితి రాకుండా చూడాలి అని మాత్రం నేను ఆర్థిక మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఇది లెక్కలు తేల్చేప్పటికి మళ్లీ ఈ రెవెన్యూ డిపార్టుమెంటు చుట్టూ ఈ పేద రైతులు దండాలు పెట్టుకొని దసుకులు పెట్టుకొని మామూళ్ల క్రింద వాటి క్రింద ఎన్ని బాధలు పడవలసి ఉంటుందో దయచేసి మీరు గుర్తులో పెట్టుకోవాలి. అందువల్ల ఈ పట్టాలు విడదీయడం అనేది వాటి లెక్కలు ఈ సంవత్సరం డిసెంబరులోగా మీరు తయారు చేయకపోతే మీ రెండున్నర ఎకరాల శిస్తు రద్దు పద్ధతి విఫలం అవుతుంది. దీనివల్ల పేదవాళ్ళకు వారు బాగుపడే అవకాశ 10-30 a.m.
ఉండదు. పేదవాళ్ళకు దీని లాభం రాదు.

విద్యుచ్ఛక్తి విషయంలో గౌరవ మంత్రిగారు ఈ రోజు 1563 మెగా వాట్లు ఉత్పత్తిని చేస్తున్నాము అని వారు చాల ధైర్యాన్ని సంతోషాన్ని వెల్లడి చేశారు. ఈ ఉత్పత్తి పెరగలేదు అని నేను అనడం లేదు. కాని మనం ఇరుగు పొరుగు రాష్ట్రాలతో లెక్కలు కనుక చూసుకున్నట్లయితే ఆంధ్ర ప్రదేశ్ లో ఈ రోజున ఉన్న పెర్ కాపిటా లెక్క మనం అది 73 కిలోవాట్లు. మన పొరుగున ఉన్న తమిళనాడులో 147 కిలోవాట్లు వినియోగంఉంది. కర్నాటకలో 92 కిలో వాట్లు వినియోగం ఉంది. అందువల్ల మనం యింకా అదనంగా ఉత్పత్తి చేసుకునే అవకాశాలు, వనరులు మనకు ఎన్ని ఉన్నప్పటికీకూడా దానికి తగినట్లు

వంటి సరిఅయినటువంటి ఫండ్సు ఎలాట్‌మెంటుగాని, ఫండ్సు, ఎలాట్‌మెంటు ఉంటే, మెటీరియల్‌గాని, వచ్చిన మెటీరియల్ విడుదల చేసుకోవడంగాని, విడుదల చేసుకున్నది వినియోగించడానికి దానిని ఎస్టాబ్లిష్ చేసుకోడానికి తగినటువంటి చర్యలు సకాలంలో చేసుకోకుండా ఖర్చులు విపరీతంగా పెంచుకుంటున్నారు. ఉత్పత్తి సకాలంలో మనకు అందడం లేదు. అందువల్ల దీనిమీద పూర్తి శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఇప్పుడు మనం ఎక్కువ హైడ్రో పవర్ మీద ఆధారపడి ఉన్నాము. హైడ్రోపవరు అనేది ప్రకృతియొక్క ప్రభావం మీద ఉన్నదని అందరికీ తెలిసినదే. అందువల్ల ప్రతిచోట కూడా దురదృష్టవశాత్తు ఇదివరకు మనకు ఉన్నటువంటి డీసెల్ ఇంజనులు అయితేనేమి ఇతర అవకాశాలు అయితేనేమి నెల్లూరులో పెట్టినట్లుగా, బెజవాడలో పెడతాము అంటున్నారు అది ఇంకా పూర్తికాలేదు, అట్లా ప్రతిచోట హైడ్రోపవర్‌కి ప్రత్యామ్నాయ ఉత్పత్తి కేంద్రం మనం పెట్టుకోకపోయినట్లయితే మన పరిశ్రమల అభివృద్ధికి మన వ్యవసాయ అభివృద్ధికి చాల ఇబ్బందులు కలుగుతాయి.

అధ్యక్షా, తమకు తెలుసు, రైతులకు గాని, చిన్న పరిశ్రమదారులకు గాని మధ్యతరగతి వారికి గాని ఎవరికి గాని మీరు ఇస్తున్నటువంటి ఎలక్ట్రిసిటీ సకాలంలో సక్రమంగా అందడం లేదు. 10 గంటల నుండి 12 గంటల మధ్యలో అది ఆగిపోవడం ఒక అలవాటు అయిపోయింది. ఎప్పుడైతే ఫ్యాక్టరీలో పని చేయవలసి ఉంటుందో, ఎప్పుడైతే వ్యవసాయదారుడు పొలములో పని చేయవలసి ఉంటుందో అప్పుడు కరెంటు ఫేల్యూరు ప్రతిరోజు ఇది కంపల్‌సరీగా జరుగుతున్నది. ఎందుకు అట్లా జరగవలసి వచ్చింది ? ఈ డిఫెక్ట్సు ఎక్కడ ఉన్నాయి ? మనం ఉపయోగిస్తున్న పరికరాలలో ఉన్నటువంటి డిఫెక్టా ? లేకపోతే మన సిబ్బందియొక్క విధి నిర్వహణలో ఉన్న డిఫెక్టా ? అనేది ఏమీ పరిశీలన అనేది ఇప్పటికీ జరగలేదు. ప్రతి రోజు కూడా ప్రతి చోట రాజధానిలో గాని, తాలూకా గాని గ్రామంగాని ఎక్కడైనాసరే ఇట్లానే ఉంది. గ్రామానికి అసలు దిక్కుమొక్కులేని పరిస్థితి ఉంది. ఆఖరికి హాస్పటలులో ఆపరేషను చేస్తుంటే కరెంటు ఆగిపోయి ఆపరేషను ప్రమాద పరిస్థితికి వచ్చిన సంఘటనలు లేకపోలేదు. అందువల్ల వాటిని రెక్టిఫై చేయడానికి ఏమిచర్య తీసుకుంటున్నారు ? దాన్ని గురించి ఆలోచన చేశారా ? చేస్తే చెప్పండి. చేయకపోతే ఇప్పుడైనా చేసి అటువంటి ఫెయిల్యూర్ అనేది లేకుండా పవరు ఉన్నంతవరకు సరఫరాలో ఫేయిల్యూర్ లేకుండా చూడడం కనీసమైన అవసరం. ఎలక్ట్రిసిటీ వినియోగం విషయంలో మనం ఇరుగు పొరుగు రాష్ట్రాలు కేరళ తమిళ నాడుతో చూస్తే మనం చాలా వెనుకబడి ఉన్నాము. దానిని అభివృద్ధి చేయవలసిన అవసరం ఉన్నది. ఈ సంవత్సరం ఎలక్ట్రిఫైడు విలేజెస్ మనకు 14,876 అంటే 54.2 పర్సెంటు మాత్రమే మనం చేసుకోగలిగాము. మనకు ఉన్నటువంటి గ్రామ సంఖ్యనుబట్టి చూస్తే 54.2 పర్సెంటు మనం ఇప్పుడు ఎలట్రిఫై చేశాము. కానితమిళనాడులో చూస్తే 98.96 పర్సెంటు ఎలక్ట్రిఫై చేసి ఉన్నారు. పంజాబులో 100 పర్సెంటు ఎలక్ట్రిఫై అయి ఉంది. అందువల్ల మనం గ్రామాలు ఎలక్ట్రిఫికేషన్ విషయంలో కూడా మనం చాల వెనుకబడి ఉన్నాము. పంపుసెట్స్ విషయం ఆలోచిస్తే 3 లక్షల 89 వేల 119 పంపు సెట్లకే మనం మాత్రం పవరు

సప్లయి చేసినాము. ప్రక్కన ఉన్న తమిళనాడు, మనరాష్ట్రంకన్నా చిన్న రాష్ట్రం అది 7 లక్షల 80 వేల 816 పంపు సెట్లకు ఎలక్ట్రిసిటీ సరఫరా చేస్తూ ఉన్నది. లైను లాసెస్ చూస్తే మనది 1972-73 లో 26 పర్సెంటు ఉన్నది అది 1976-77 కి 29 పర్సెంటుకి పెరిగింది. దీనికి సమాధానం చెబుతారు. అందుకే నేను మొన్న బిల్లు పెట్టాను ఇది తగ్గించడానికిఅని. మరి అది పెరుగుతాదో తరుగుతాదో మనకు వచ్చే సంవత్సరం దాని లెక్కలు రుజువు అవుతాయి. మీరు లైను లాసెస్ తగ్గించే ఉద్దేశంతో బిల్లు పెట్టినా అది ఉద్యోగులకు అదనముగా ఆదాయం సమకూర్చి పెట్టడానికే పనికి వస్తుంది తప్ప దాని వల్ల అమాయకులగు రైతులను పీడించడానికి అవుతుంది తప్ప మరొకటి కాదని ఈ సందర్భంలో నేను మరొకసారి మనవిచేస్తున్నాను. ఈ లాస్‌ని నివారణ చేయడానికి మనకు ఇప్పుడు అన్నిటిలోఉన్నట్లుగా విజిలెన్సు సిబ్బందిని పెడితే, ఈ విజిలెన్సు అనేది ప్రత్యేకంగా ఒక సిబ్బందిగా పెట్టి మీరు సాధించడానికి అవకాశం ఉన్నదో లేదో పరిశీలించాలి. మనకు ఉన్న ఉత్పత్తి తక్కువ. ఉత్పత్తి సరఫరాలో ఎక్కువ దొంగతనాలు జరుగుతున్నాయి. 2 కోట్లు 3 కోట్లు రూపాయలు బకాయిలు పెట్టారని శాసన సభలో చెప్పడం దానిని వసూలు చేశారో లేదో అంటే దానిని గురించి ప్రయత్నాలు జరుగుతున్నాయి అనడం ఆఖరికి ఆ సంప్రదింపులలో ఎవరికి ఎంతవరకు మర్యాదలు జరిగాయో నా దగ్గిర లెక్కలులేవు గాని లోకము చెప్పుకున్నటువంటి మాటలునేనుఇక్కడచెప్పడంబాగుండదుగానిఇవిరైటాఫ్ ల క్రిందవదిలివేస్తున్నారు. 10.40 a.m.
ఎందుకు ఈ రైటాఫ్ క్రింద వదిలివేయవలసిన అవసరం ప్రభుత్వానికి కలిగిందో మీరు ఆలోచనచేసి చూస్తే తప్పకుండా తెలుస్తుంది. చేనేత పరిశ్రమ విషయంలో చూస్తే 60 లక్షల మగ్గాలు ఉన్నాయి. 40 లక్షలు కుటుంబాలు వీటిమీద ఆధార పడి బ్రతుకుతున్నారు. బడ్జెటు ప్రొవిజన్ మాత్రం 150 లక్షలు మాత్రమే కేటాయించారు. కేంద్రంలో కొత్త పథకం వేసి మిల్లువాళ్ళు, ఫ్యాక్టరీవాళ్ల కొన్ని రకాల బట్టలు తయారు చేయకూడదని, నిషేధిస్తూ, ఈ ఏడాది బడ్జెటులో చేనేత పరిశ్రిమను అభివృద్ధి చేయడానికి, రక్షించడానికి 27 కోట్లు కేటాయింపు చేశారు. అందులో మనం ఎంతవరకు రాబట్టగలమో ప్రభుత్వం ఆలోచన చేసిందా చేస్తే చెప్పమని కోరుతున్నాను. మనకు సరైన వాటా అందులోనుంచి తెచ్చి మనయొక్క ఎలాట్‌మెంటు కూడా పెంచాలి. మంత్రుల ఇళ్ళగురించి 80 లక్షలు కేటాయింపు ఉన్నది. మంత్రులకు వసతులు ఇవ్వద్దని కాదు. మంత్రుల సంఖ్య పెరుగుతున్నప్పుడు ఇళ్ళ సంఖ్య కూడా పెరుగుతుంది. 80 లక్షలు మంత్రులకు పెట్టగలిగిననాడు, 40 లక్షల మందికి 150 లక్షలతో బాగుచేస్తామంటే అది చాలా అవమానకరమైన విషయం. చేనేత పరిశ్రమపట్ల, చేనేత ఉద్యమంపట్ల న్యాయం చేయలేకపోతున్నామని స్పష్టంగా చెప్పవలసి యుంటుంది. ఇక పరిశ్రమల విషయానికి వస్తే మనదేశంలో ఇంతవరకు 1045.51 కోట్లు పెట్టుబడితో ప్రస్తుతం మన రాష్ట్రంలో పరిశ్రమలు ఉన్నట్లు లెక్కలను బట్టి తెలుస్తున్నది. 500 వర్కర్సు కంటే ఎక్కువ ఉద్యోగ వసతి కలిగించగల పరిశ్రమలు 328 మాత్రమే ఉన్నాయి. 5000 మంది కంటే ఎక్కువ వసతి కల్పించే పరిశ్రమలు 4 మాత్రమే ఉన్నాయి.

దేశంలో పెరుగుతున్న నిరుద్యోగ పరిస్థితి చాలా ఎక్కువగా ఉంది. ఇటీవలనే మన రాష్ట్రంలో ఇండస్ట్రియల్ బేస్ కాస్త ఏర్పడింది కానీ తగినంత పురోభివృద్ధి మాత్రం కనపడదు. ఒక ప్లాన్‌డుగా సెంట్రల్ గవర్నమెంటువారు కూడా ప్రతి జిల్లాలో డిస్ట్రిక్టు సెంటర్సు పెట్టాలని, ప్రతి తాలూకావారీగా మధ్యతరగతిగానీ, చిన్నతరగతి గానీ పరిశ్రమలు అభివృద్ధి చేయడానికి ఒక స్కీము తయారు చేశారు. ఆ స్కీము మీరు ఏ విధంగా వినియోగించుకోదలచుకున్నారో ఈ బడ్జెటులో చెప్పకపోవడం శోచనీయమైన విషయం. మీరు జనరల్‌గా మాట్లాడారు తప్ప ఈ ఏడాది సెంటర్ నుంచి కేటాయించిన డబ్బు ఎంత తెచ్చుకోడానికి వీలు ఉన్నది, దానిని ఏ విధంగా ఖర్చుపెట్టదలచుకున్నది చెప్పలేదు. ఇటీవల పత్రికలలో వచ్చింది ఈ ఏడాది సగం జిల్లాలలో అంటే 11 జిల్లాలలో తీసుకుంటామన్నట్లుగా వచ్చింది. ఆ సగం జిల్లాలు ఏవో తెలుపండి. అది మీ ఇష్టాయిష్టాలమీద ఆధారపడి ఉంటుంది అభిమానాలు, అవసరాలు మీరు ఎంతవరకు పరిశీలిస్తారు. అలాంటివి ఏవీ ఉండవని ఆర్థిక మంత్రిగారు అంటారు. కానీ ఆచరణలోకి వచ్చేవ్వటికి తప్పనిసరిగా ఉంటాయి. ఎంప్లాయిమెంటు పొటెన్షియాలిటీ పెంచడానికి బడ్జెటులో స్పష్టంగా వివరణ లేకపోవడం మాత్రం చాలా దురదృష్టకరం. మీరు చేస్తున్న ఉపన్యాసాలకు చెబుతున్న మాటలకు, ప్రచారాలకు ఇప్పుడు ఇచ్చిన బడ్జెటు కేటాయింపు చాలా నిరాశ కలిగించింది, చాలా ఆశాభంగం కలిగించింది. దీనిక్రింద ఒక స్పష్టమైన వివరణ రావాలి. వస్తే తప్ప దానిమీద ప్రజలకు న్యాయం చేయడం జరగదు. చిన్న పరిశ్రమల విషయంలో అనేకచోట్ల బేకువర్డు ఏరియాస్‌లో పొటెన్షియాలిటీ ఉన్నాయి. ఉదాహరణకు శ్రీకాకుళం జిల్లాలో ఉన్న వెదురు రాజమండ్రికి లారీలలో ఎగుమతి అవుతున్నది తప్ప శ్రీకాకుళం జిల్లాలో ఉన్న బుట్ట, తట్ట నేసుకునే వాడికి వెదురు కొనుక్కోవాలంటే 150 పైసలు ఇచ్చి కొనుక్కోవలసి వస్తున్నది. ఆ వెదురే లారీల మీద ఏవరేజిన లెక్కవేస్తే 60 పైసలకు, 70 పైసలకు ఒక పరిశ్రమకు చేరిపోతున్నది. శ్రీకాకుళం నుంచి ఒక పరిశ్రమకు చేరేందుకు దాని ఖరీదు 60 పైసలు, 70 పైసలు అయితే అక్కడ మందసాలో, ఏజన్సీ ప్రక్కన ఉన్న నేసుకునే వాడు 150 నుంచి 170 పైసలు ఇచ్చి కొనుక్కోవలసిన గతిపడుతున్నది. ఈ చేతివృత్తులకు, గృహపరిశ్రమలకు సంబంధించినంతవరకు మీరు తీసుకున్న జాగ్రత్తలు ఇందులో కనపడడం లేదు. ఉపన్యాసాలు కనపడుతున్నాయి గానీ దానిలో స్పష్టమైన వివరణ మాత్రం లేదు. ఇది చాలా శోచనీయమైన పరిస్థితి అని చెప్పకతప్పదు. ఈ రూరల్ ఇండస్ట్రీస్ గురించి ఒక స్పష్టమైన నిర్వచనం మంత్రిగారి సమాధానంలో అయినా కొంత అవకాశం కల్పించాలి. ఆ ప్రాంతాలలో ఉన్న ప్రజలకు ప్రయివేటు సెక్టారులో గానీ, పబ్లిక్ సెక్టారులో గానీ, సహకార రంగంలో గానీ దానికి తగినటువంటి మెషినరీ ఏర్పాటు చేయాలి. ఈరోజు ఉద్యోగస్థుల దగ్గరకు ఆఫీసులకు వెళ్ళి, ఏదైనా భోగట్టా తీసుకోవాలంటే ఎన్ని ప్రయాసలు పడవలసి వస్తున్నదో మంత్రిగారికి తెలియకపోలేదు. ప్రతి జిల్లాలో ఆ డెప్యూటి డైరక్టరు గానీ, అసిస్టెంటు డైరక్టరు గానీ ఆయన ఉన్న జిల్లాలో ఆయన ఎంత ప్రొగ్రెసు చూపించాల్సి, అవిధంగా స్కీమ్సు తయారుచేసి పబ్లిష్ చేయాలి. పలాసాలో

జీడిపంట ఎక్కువగా ఉంది. భారతదేశంలో కిలాన్ మొదటిది అయితే పలాసా భారతదేశం మొత్తానికి రెండవది. ఈ జీడిపిక్క అనేక దేశాలకు ఎగుమతి అయిపోతున్నది. జీడితొక్కను ఎసెన్సుగా విదేశాలతో తీసి మన దేశానికి దిగుమతి చేసి అమ్ముతున్నారు. దానికి తగినటువంటి కాంప్లెక్సు ఇండస్ట్రీ ఒకటి పలాసాలో పెట్టడానికి ప్రభుత్వం ఎందుకు ఆలోచించడం లేదో నాకు అర్థం కావడం లేదు అలాగే చీమపెండలం సీజన్ వచ్చినప్పుడు లారీలలో కలకత్తాకు, బీహారు ప్రాంతాలకు ఎగుమతి అవుతున్నది. అలాగే అనేక రకాల ముడి పదార్థాలు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయి గానీ మన రాష్ట్రంలో వాటికి సంబంధించిన పరిశ్రమలు పెట్టడానికి స్కీములు తయారు చేయలేదు. ఏ డిపార్టుమెంటువారు ఏ తాలూకాలో ఏ పరిశ్రమ పెడితే అది లాభదాయకంగా, స్వయం పోషకంగా ఉంటుందో స్కీములు తయారు చేసి ప్రజల ముందు పెట్టి, మీరు ముందుకు రండి, కావాలంటే కోపరేటివ్ సొసైటీ పెడతాము, లైసెన్సు ఇస్తాము అని చెప్పాలి గానీ, లైసెన్సుకోసం సంవత్సరాల తరబడి తిప్పుకొని వారిని సర్వనాశనం చేసే పాత పద్ధతి మాత్రం మారలేదు. ఆ మార్పు వస్తే తప్ప మన రాష్ట్రములో ఈ గ్రామీణ ప్రాంతంలో కనీసం 20 శాతమైనా ఎంప్లాయిమెంట్ పొటెన్షియాలిటీ పెరగదు. ఈ నాడు ఏ బస్తీలలో చూసినా విశాఖపట్టణంలో గాని, విజయవాడలో గానీ, హైదరాబాదులో గాని పల్లెటూర్లలలో బ్రతకలేక వచ్చినవారు మురికి కుండీల ప్రక్కన, మురుగు దొడ్ల ప్రక్కన, కిరసనాయిలు రేకుల క్రింద కాపరాలు చేస్తున్నారు. ఈ పరిస్థితిని ఇంకా ఎంతకాలం నడిపిస్తారు? ఇంతకన్నా ఘోరమైన విషయం మనకు ఇంకొకటి ఉంటుందా? కనుక వీటి మీద మీరు ఏమీ శ్రద్ధ తీసుకోకపోవడం నాకు చాలా విచారంగా ఉంది. దానికి తగిన శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. రోడ్ల విషయం మాట్లాడవలసి వస్తే ఇంతవరకు 24,714 గ్రామాలు ఉన్నాయి. వాటిలో 11 వేల గ్రామాలకు ఆల్ వెదర్ రోడ్సు ఉన్నాయి. 7 వేల గ్రామాలకు ఫెయిర్ వెదర్ రోడ్సు ఉన్నాయి. మిగిలిన 8,714 గ్రామాలకు ఏ వెదరూ లేదు. వాళ్ళకు భగవంతుడు ఇచ్చిన వెదర్ తప్ప ఏమీ లేదు. ఈ పరిస్థితి మనకు ఈనాడు ఉన్నది. ముఖ్యమంత్రిగారు ఇటీవలనే జనవరి ఆఖరుకు 8 వేల గ్రామాలకు బస్సులు పంపుతాము అన్నారు. ఆ బస్సుల విషయం తరువాత మనవి చేస్తాను. గ్రామాలలో రోడ్లకు ఎలాట్‌మెంట్ ఇచ్చింది 120 లక్షలు. ఈ 120 లక్షలతో ఎన్ని గ్రామాలకు రోడ్లు వేయగలము అనుకున్నారు? ఎన్ని గ్రామాలకు ఈ డబ్బుతో రోడ్లు వేస్తున్నారు. 8 వేల గ్రామాలకు బస్సులు పంపుతామంటే అవి భూమి మీద నడిచేవా లేక మంత్రంతో నడిచే బస్సులు ఏమన్నా గోదాములలో పెట్టి ఉంచారా? అది మాకు ఏమీ అర్థం కావడం లేదు. ఈనాడు మన గ్రామాలలో ఒక ఫెయిర్ వెదర్ రోడ్డు గాని, ఒక మట్టి రోడ్డు గాని ఉంటే అది ఏ సందర్భములో వేసినది అన్నది పరిశీలిస్తే కరువులు వచ్చినప్పుడో, కాటకాలు వచ్చినప్పుడో, ఉప్పెన లేక వరదలు వచ్చినప్పుడు ప్రజలు ఆకలితో అలమటిస్తే, 10.50 a.m. శన చేసే సెంట్రలు గవర్నమెంటు ఏదయినా గ్రాంటు ఇస్తే ఆ గ్రాంటుతో కరువు నివారణ కార్యక్రమాల క్రింద లేక వరద నివారణ కార్యక్రమాల క్రింద వేసిన

రోడ్లు మాత్రమే మనము చూస్తున్నాము తప్ప మన గ్రామాలలో ప్రభుత్వము తనకుతానుగా వేసిన రోడ్లు మాత్రము చాలా స్వల్పము. ఆ లెక్కలు విడదీయడానికి ఈ పుస్తకములో ఉన్న లెక్కల యొక్క ఆధారాలు నాకు కనబడడం లేదు. ఇది వాస్తవమైన పరిస్థితి. ప్రతి వారి కంటికి కనిపించే నగ్నసత్యం. ఆ నాడు వరదలు వచ్చిన రోజునో, కరువు వచ్చిన రోజునో ఆ కరువు నివారణ క్రింద మట్టి రోడ్లు మట్టిలో కలిసిపోతే మా దగ్గర మరమ్మత్తులకు డబ్బు లేదంటారు బ్లాకు వారు. వాటికి మరమ్మత్తు చేసే దిక్కులేదు. అవి దివాళా కొట్టిపోయాయి. దేశములోని అనేక లక్షల, కోట్ల రూపాయలు మీరు ప్రజల సౌకర్యార్థము నడుపబడే అనేక కార్యక్రమాలను శ్రద్ధ పెట్టుకొని వాటిని గట్టిపరచకొనే అవకాశం లేకపోయినందు వల్ల కోట్లాది రూపాయలు వృధా అయి ప్రజలకు నిరుపయోగమయ్యే పరిస్థితి మన రాష్ట్రములో సాగిపోతూ ఉన్న సంగతి తమకందరికీ తెలిసినదే. దీని కోసం మీరు ప్రత్యేకంగా ఈ గ్రామీణ ప్రాంతాలలో రహదారి సౌకర్యాలు ఆలోచించాలి. వీటికి ఎలాట్ మెంటు మాకు చాలవంటారా దానికి లోనో లేక ఏదో ఒక కార్యక్రమమో తీసుకోండి. ప్రపంచ బ్యాంకు నుండి లోను తీసుకొనే దానికి ఆలోచిస్తున్నామన్న మాట మంత్రిగారి స్టేటుమెంటులో ఉంది.

ఇక మంచినీటి విషయంలోకి పోతే అది మరీ ఘోరంగా ఉంది. రూరల్ వాటర్ సప్లయికి ఇందులో టోటల్ ఔట్ లే 725 లక్షల రూపాయలు చూపించారు. అందులో 425 లక్షల రూపాయలు ఇది వరకే చూపించినది కాగా ఇప్పుడు మరో 300 లక్షల రూపాయలు చూపించారు. అందులో 150 లక్షల రూపాయలు ఇరిగేషన్ డెవలప్ మెంటు కార్పొరేషనుకు రిగ్గులు కొనడానికి కేటాయించారు. ఇక మిగిలింది ఎంత అని చూస్తే 570 లక్షల రూపాయలు మాత్రమే. ఈ 570 లక్షల రూపాయలతో ఎన్ని గ్రామాలకు మనము మంచినీటి సౌకర్యము ఏర్పాటు చేయగలము. గ్రామాలకు సంబంధించి లెక్కలు చూస్తే 14,088 గ్రామాలు మంచినీటికి కూడా గతి లేకుండా ఉన్నాయి అందులో 6 వేల గ్రామాలు హరిజన వాడలు. వీరికి త్రాగే దానికి మంచినీటికి కూడా గతి లేదు. అందువల్ల వీటన్నిటికి మంచినీటి సౌకర్యము కల్పించే దానికి మీ దగ్గర ఒక ప్లాను కాని స్కీము కాని ఉందా? ఉంటే మాకు ఎందుకు స్పష్టముగా చెప్పరు. ఈ అంకెల గారడీ పెట్టి చేసినందు వల్ల ఉపయోగము లేదు. మేము మంచినీటి వసతికి ఫస్టు ప్రయారిటీ ఇస్తామని ఈ 30 సంవత్సరాల నుంచి వచ్చిన ప్రభుత్వాలు అన్నీ పదేపదే చెపుతున్నాయి. స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ గారు కూడా రెండు సంవత్సరాలలో ప్రతి గ్రామానికి మంచినీరు, రోడ్డు తప్పనిసరిగా ఏర్పాటు చేస్తామని చెప్పి ప్రతి ప్రణాళికలోను చేసిన ప్రకటనలు మనము చదివే ఉన్నాము. కాని అది ఇంతవరకు అమలుకాలేదు. ఇప్పుడు మీరు నిజముగా శ్రద్ధ తీసుకొని గ్రామాలకు మంచినీరు సరఫరా కార్యక్రమము చేపట్టవలసిందిగా చెపుతూ ఈ విషయంలో మంత్రిగారి దృష్టికి ఒక విషయము తీసుకువస్తున్నాను. చాలా చోట్ల పంచాయతి సమితులు కాని, సెంట్రలు గవర్నమెంటు గ్రాంటు క్రింద అయితే నేమి, రెవిన్యూ అధికారులు అయితే నేమి కోస్తలు ప్రాంతాలలో, మెట్ట ప్రాంతాలలో బావులు త్రవ్వారు. కాని ప్రకృతి యొక్క మార్పులు బట్టి ఈ వాటర్ టేబుల్ రోజు

రోజుకు క్రిందికి పడిపోతూ ఉన్నందువల్ల సుమారుగా రు. 20,40 వేలు మంచినీటి బావి త్రవ్వకానికి ఉపయోగించబడింది. వాటిని ఈ నాడు ప్రభుత్వము పరిశీలిస్తే నూటికి 90 బావులు ఏ రెండు మూడు సంవత్సరములలో కొంత నీరు సరఫరా చేశాయి తప్ప ఈ నాడు వాటిలో ఒక చుక్క నీరయినా లేకుండా పాడుపడిపోవడం జరిగింది. అందువల్ల డబ్బు అంతా వృధా అయిపోతున్నది మీరు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని దీనికి సంబంధించిన మంత్రిగారికి సలహా చెప్పి సుమారుగా 10,12 గ్రామాలకు 5 మైళ్ళ రేడియస్‌లో ఒక మంచినీటి జల కలిగిన ప్రాంతములో మీరు త్రవ్వండి. ఊట నీరు వచ్చే ప్రాంతాలు చాలా ఉన్నాయి. అటువంటి చోట అక్కడ ఉన్న జనాభాకు, ఉత్తరోత్రా పెరిగే జనాభాను దృష్టిలో పెట్టుకొని ఎంత నీరు అయితే సరిపోతుంది అనే దానిని అంచనా వేసుకొని పెద్ద బావులు త్రవ్వి ఓవర్ హెడు టాంకులు పెట్టి ప్రతి గ్రామానికి ఒక కులాయి ఇసె అది శాశ్వతమైన పరిష్కారంగా, మార్గంగా మంచి నీరు సరఫరా కొరత తీరుస్తుంది. ఖర్చు కూడా తక్కువ అవుతుంది. ప్రతి ఊరికి, ప్రతి వాడకు వేరే బావులు ఉంటున్నాయి. హరిజనులకు వేరు గిరిజనులకు వేరు, మరల హరిజనులలో అది ఆంధ్రులకు, అరుంధతీయులకు వేరుగా ఉన్నాయి. వేరువేరు బావులు ఇచ్చే పరిస్థితి నడుస్తూనే ఉంది. అందువల్ల ఈ పరిస్థితి లేకుండా మీరు ఒక వాటర్ సప్లయి స్కీము వేసుకొని 10 వేల జనాభా లేక 5 వేల జనాభా ఉన్న ఏరియా తీసుకొని మీరు వాటరు ఇచ్చినట్లయితే అది తప్పకుండా శాశ్వతమైన పరిష్కారంగా ఉంటుంది. నీటి సరఫరాను సరయిన విధానములో అమలులో పెట్టడానికి అవకాశము ఉంటుంది. మీకు మంచి పేరు వస్తుంది. రేపొద్దుట మరిన్ని ఓట్లు ఎక్కువ వస్తాయి. మీరు చెప్పిన మాట అమలు పరచినట్లు కూడా అవుతుంది. ప్రతిపక్షాల వారము వెక్కిరిస్తున్నాము అంటే మీకు వెక్కిరింపులే వస్తాయి. మీరు మంచి పని చేస్తే మేము వెక్కిరిస్తే రేపు ప్రజలముందు మేమే వెక్కిరించబడతాము. ఈ రోడ్లు, బావులు వేయడానికి నామినేషన్ల పద్ధతి బాగోలేదు. అచ్చన్న అధికారములో ఉంటే నామినేషన్లు అచ్చన్న శిష్యులకే వెడతాయి. రాజారామ్‌గారు అధికారంలో ఉంటే రాజారామ్‌గారి భక్తులకే నామినేషన్లు వెడతాయి. ఈ పద్ధతి మాత్రము మార్చమని మనవి చేస్తున్నాను. మీరు నామినేషన్లు వేయించి 10 వేల రూపాయిల స్కీముకు ఒకరి దగ్గర ఒక వెయ్యి రూపాయలు తెచ్చి ఒక డిన్నరు పేరిట పెట్టి ఆ డబ్బును సర్వనాశనము చేసి ప్రజలకు దక్కకుండా చేసే దౌర్భాగ్య పద్ధతి ఇకనైనా మరచిపొండి. అలా చేస్తే దానివల్ల మీకు ప్రజలలో మంచి పేరు వస్తుంది. ఇంక కోస్తా రోడ్ల విషయము వచ్చేసరికి మీ అగ్రికల్చర్ డిపార్టుమెంటు వారిని గాని, ఫారెస్టు డిపార్టుమెంటు వారిని గాని అడగండి. ఫారెస్టు ఏరియా అని రికార్డు మీద ఉంటుంది. అక్కడ ఫారెస్టూ లేదు మట్టీ లేదు. మీ రికార్డులో మాత్రము తగలబడ్డది. అది ఎప్పటికీ మారదు. అది ఒక చావు. దానివల్ల అక్కడి రైతులు ఫారెస్టు వారికి దణ్ణము పెట్టాలి. అగ్రికల్చర్ వారికి దణ్ణము పెట్టాలి. రెవిన్యూవారికి దణ్ణము పెట్టాలి. గోటూ గ్రామములో ఉండే మునసబుకు, గ్రామ కరణానికి దణ్ణము పెట్టాలి. ఆ వెంకటేశ్వరస్వామివారికైనా దణ్ణము పెట్టడం

మరచిపోవచ్చునేమో కాని వీరికి ధనము పెట్టడం మాత్రము మరచిపోరాదు. వారికి రోజూ ధనము పెడుతూనే ఉండాలి మీరు ఎన్ని పెట్టి చాకిరీలు నిర్మూలించినా ఇది మాత్రము ఇలాగే ఉంది. మీరు కోస్తా తీర ప్రాంతాలలో రోడ్లు వేయండి. నా అంచనా ప్రకారం మా ఒక్క జిల్లాలోనే ప్రతి సంవత్సరము తీర ప్రాంతములో బాగా వ్యవసాయానికి పనికి వచ్చే భూమి, 500, 600 ఎకరాలు సముద్రములో కలిసిపోతుంది. ఎరోడు అయిపోతోంది. అనేక ప్రాంతాలు కొట్టుకుపోతున్నాయి. కోస్తా తీర ప్రాంతాలలో అనేక వరదలు వస్తున్నాయి. ఎరోజన్ అయిపోతున్నది. కోస్తా తీర ప్రాంతాలలోని మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేయాలన్నా, అక్కడ వెనుకబడ్డ జాతులవారికి, ఎక్కువ ఆదాయం వారికి ఈ రోడ్లు వేసినందువల్ల చాలా లాభాలు కలుగుతాయి. రవాణా సౌకర్యాలు ఏర్పడతాయి. ఇప్పుడు రైలు, రోడ్లకి మాత్రమే రవాణా సౌకర్యాలు పరిమితమై ఉన్నవి. మీరు మైనరు పోర్టును పునరుద్ధరించండి. రెండు షిప్పులను మద్రాసు–కలకత్తా, కలకత్తా–మద్రాసుల మధ్య నడపండి. దానివల్ల ఆదనపు ఆదాయం కూడా వస్తుందని మనవి చేస్తున్నాను. కోస్టల్ రోడ్ ఉంటే గాని యివన్నీ డెవలప్‌మెంట్‌కు అవకాశం ఉండదు. కోస్టల్ రోడ్ అనేది ప్రయారిటీ తీసుకొని ఇచ్ఛాపురం నుంచి తడ వరకు ఆ రోడ్ నిర్మాణం జరగాలి. ఆ రోడ్ నిర్మాణానికి అవసరం అయితే వరల్డు బ్యాంక్ ఋణం తీసుకుంటామని క్రిందటి మంత్రివర్గం చెప్పడం జరిగింది. దానిని గురించి ఆలోచన చేయాలని మనవి చేస్తున్నాను. ఇప్పుడు మన బడ్జెట్‌లో రూరల్ వాటర్ సప్లయికి 60 కోట్ల రూపాయలు కేటాయించి ఉన్నారు. అది ఏ మాత్రం సరిపోదు అని మనవి చేస్తున్నాను. దానిని గురించి పునరాలోచన చేయాల్సిన అవసరం వున్నదని మనవి చేస్తున్నాను.

ఇళ్ల స్థలాల విషయం.—ఇళ్ల స్థలాలు యిచ్చి వాళ్లు యిళ్లు కట్టుకోడానికి
11 00 a.m. ప్రభుత్వం ఎంతమాత్రం అవకాశం కల్పించింది అని ఆలోచిస్తే యిళ్లు కట్టుకోడానికి ఏమీ ఆలోచన చేయలేదు. కోటి రూపాయలు కేటాయించి ఉన్నారు, ఈ సంవత్సరం బడ్జెట్‌లో. నాకు అర్థం అయినంతవరకు ఏ స్థలాలు అయితే యిళ్ళు కట్టుకోడానికి యిచ్చారో అవి లెవెల్ చేయడానికి ఉద్దేశింపబడాలని కేటాయించారేమో ననుకుంటున్నాను. దానికి యిచ్చినా యిళ్ళ స్థలాలు లెక్క చూస్తే, హరిజనులు గిరిజనులు మొత్తం ఎనిమిదున్నర లక్షల మందికి యిచ్చామని చెప్పారు, నేల చదును చేసుకుంటే ఒక్కొక్కరికి 12 1/2 రూపాయలు దక్కవచ్చును, ఏవరేజ్‌న పంచితే. లెవెల్ చేయవలసిన భూములు లేవు, వారికి యివ్వవలసిన అవసరంలేదు. అనుకొని సగం మందికి యిచ్చినా 25 రూపాయలు వస్తాయి. ప్రభుత్వం కేటాయించిన కోటిరూపాయలు నాలుగు లక్షల మందికి పంచినా 25 రూపాయలు వస్తాయి గాని అవసరంగా రాదు. మీరు ఏమిటి చేస్తున్నట్లు? ఊరి బైట అమ్మవారి గుడిసెల లాగా కట్టినారు. వాటి మీద కప్పులు వుండవు. ఇటికలు ఉండవు. ప్లాన్ ప్రకారము కట్టాము. గాలికి ఎగిరిపోతూ ఉంటాయి అంటున్నారు. అందులో మనుష్యులు ఉండరు. కుక్కలు, గాడిదలు ఉంటాయి. గ్రామాన్ని అనుకొని గిరిజనులు, బాక్‌వర్డు క్లాసెస్ వారు కలిసి ఉండేటట్లుగా ఎందుకు యిళ్ల నిర్మాణం తీసుకోరు.

ఊరి బైట సెగ్రిగేట్ చేసి కడుతున్నారు. వారికి ఉపయోగం లేకుండా కడుతున్నారు. సెగ్రిగేషన్ మాత్రం శాశ్వతం అవుతున్నది. కొంచెం శ్రద్ధ తీసుకొని ఆలోచన చేయాలి. హరిజనుల గ్రాంట్స్ మరొకరికి దక్కేటట్లు చేయాలని నా ఉద్దేశ్యం కాదు. అది రిజర్వ్ చేయండి. హరిజనులు గ్రాంట్‌కు సంబంధించి ఎంత మొత్తం హరిజనులకు పెట్టారో అది వారికే ఉంచండి. బాక్‌వర్డ్ క్లాస్ వారు ఎడ్వాన్స్ కమ్యూనిటీస్ గిరిజనులు కలిసి ఉండేటట్లుగా ఉండాలి. పేదవారు అందరిలో ఉంటున్నారు. అందరికి పనికి వచ్చేటట్లుగా ఎందుకు చేయరు అని నామనవి. అది చెప్పినప్పుడు సంఘంలో ఐక్యతను సాధించడానికి అవకాశం ఉంటుంది గాని యిప్పుడు ఉన్న హౌసింగ్ కాలని వల్ల ఎక్కడా కూడా లాభం లేదని మనవి చేస్తున్నాను. దయచేసి దానిని గురించి ప్రత్యేకంగా ఆలోచించవలని కోరుతున్నాను. రాజారామ్‌గారు ఫైనాన్స్ మినిష్టర్ అయ్యారు వారికి వీకర్ సెక్షన్స్ అంటే ప్రేమ అని అంటున్నారు. ఈ విధంగా చేస్తే ఏమి బలం ఉంటుంది. వారు వీక్ అయి పోతారు. హాస్టల్స్ గురించి అదనంగా 75 లక్షల రూపాయలు ఎలాట్‌మెంట్ పెంచారు. అది పప్పు దగ్గర ఉప్పు దగ్గర పచ్చడి లాగా పెంచినందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. హాస్టల్స్ నిర్మాణం పద్ధతి బాగా ఉన్నదా ? పేదలకు డబ్బు దక్కుతున్నదా ? దానిని గురించి ఆలోచన చేశారా ? ఎప్పుడైనా పరిశీలన చేశారా ? ఏవో తగాదాలు వచ్చి, దుర్మార్గాలు జరిగితే ప్రభుత్వం పరిశీలన చేస్తుందని చెప్పడం అలవాటు చేసుకొన్నారు. కాని దుర్మార్గం జరిగింది. దోపిడీ జరిగింది, హరిజనులకు గాని, గిరిజనులకు గాని అన్యాయం జరిగింది. అంటే జరగకుండా ఏదైనా బందోబస్తు జరిగిందా ? ఎన్ని చెప్పినప్పటికి జరగవచ్చు అది వేరే సంగతి. దానిని నివారించడానికి చర్య ఏదైనా ఉన్నదా ? నోటీసు యిచ్చి యినస్పెక్షన్‌కు పెడతారు. నోటీసు యిచ్చి పెడితే హాస్టల్ నీటుగా ఉంటుంది. హాస్టల్‌లో లేని పిల్లలు కూడా హాస్టల్‌లో ఉన్నట్లుగా లెక్కలు చూపిస్తారు. ప్రభుత్వధనం పేదల గురించి ఎలాట్ చేసిన డబ్బు, ప్రజల సొమ్ము ప్రజలకు అందకుండా పోతుంటే ఉదాసీనంగా ఉండడం మంచిది కాదు. స్కాలర్‌షిప్స్ వ్యవహారం గురించి చూస్తే వీకర్ సెక్షన్స్ పట్ల వీరికి ఉన్న అభిమానం ఎంత వీక్ అయిపోయిందో అర్థం అవుతుంది. 1977-78 లో వెల్‌ఫేర్ ఆఫ్ షెడ్యూల్డ్ కాస్ట్‌కు రు. 9,75,98,000 ఎలాట్‌మెంట్ యిచ్చి ఉన్నారు. 78-79 కు రూ. 8,55,00,089 ఈ సంఖ్య ఎందుకు పడిపోయిందో కారణం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. వీకర్ సెక్షన్స్ మీద ఉన్న సింపతి వీక్ అయిందన్నమాట వెల్‌ఫేర్ ఆఫ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు 1977-78 లో రు. 5,76,29,000 ఎలాట్‌మెంట్ ఉంటే 78-79 రు. 4,91,88,000 లు. షెడ్యూల్డ్ ట్రైబ్స్ సంఖ్య తగ్గిపోయిందా ? వారు బలపడిపోయారా ? ఎందుకు ఎలాట్‌మెంట్ తగ్గిపోయిందో నాకు అర్థం కావడం లేదు. పంచ మహా పాతకాలలో ఒక పాపం రాజారామ్‌గారికి పట్టుకుంటుంది, బాక్‌వర్డ్ క్లాసెస్ వారికి 1977-78 లో రు. 3,14,03,000 యిచ్చి ఉన్నారు. ఈ ఏడాది రు. 290 లక్షలు. ఎలాట్‌మెంట్ పడిపోయింది. అది పెంచాము యిది పెంచాము అని ప్రభుత్వం

వారు మాటలు చెపుతున్నారు. ఈ సందర్భంలో నేను ఒక విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి. కాకినాడలో ఐ. టి. ఐ కాలేజిలో యింతవరకు బాక్‌వర్డ్ క్లాస్ వారికి ఒక్కసారి కూడ స్కాలర్‌షిప్ యివ్వలేదని నాకు రిపోర్టు వచ్చింది. అది నిజం అని నమ్మడానికి వీలు లేనట్టుంటిది. నేను చీఫ్‌మినిస్టర్ గారికి ఉత్తరం వ్రాసి నెలరోజులు అయింది. కాకినాడ ఐ. టి. ఐ. కాలేజిలో బాక్‌వర్డ్ క్లాస్ వారికి ఎవరికి స్కాలర్‌షిప్ యివ్వలేదని నాకు కంప్లయింట్ వచ్చింది, నిజమా? నిజమే అయితే ఎంత ఎలాట్ చేశారు, ఎందుకు యివ్వబడలేదు. దాని వివరాలు తెలియజేస్తారా? అని డి. ఓ. లెటర్ వ్రాసి నెలరోజులు అయింది, ఎక్నాలెడ్జిమెంట్ తప్ప దానిమీద అవును కాదు అని జవాబు లేదు. ఈ మిషనరి డిఫెక్టు ఎక్కడ వున్నదో నాకు అర్థం కావడం లేదు. ఈనాడు దేశంలో వీకర్ సెక్షన్స్ బాక్‌వర్డ్ క్లాసెస్, షెడ్యూల్డ్ కాస్ట్, షెడ్యూల్డ్ ట్రైబ్సేనా పేద వారు, పేదవారు మిగతా జాతులలో లేరా? వారికి న్యాయం జరగకూడదా అని విమర్శ వస్తున్నది. బాక్‌వర్డ్ క్లాసెస్ సంస్థ గాని, షెడ్యూల్డ్ ట్రైబ్స్ సంస్థ, షెడ్యూల్డ్ కాస్ట్ సంస్థలో మరొక వర్గంలో బీదవారు లేరని చెప్పారు. లేరని ఎవరున్నారు? ఎవరూ అనలేదు. ఈ ప్రచారం వల్ల జరుగుతున్నది ఏమంటే స్కాలర్‌షిప్స్ అంటే బాక్‌వర్డ్ క్లాస్ వారికి షెడ్యూల్డ్ క్లాస్ వారికి షెడ్యూల్డ్ ట్రైబ్స్ వారికే గాని మరొకరికి ఉండవద్దా అనే ప్రచారం వల్ల ప్రజలలో దురభిప్రాయం కలిగించి విద్వేషం కలిగించే ప్రయత్నం జరుగుతున్నది. దానికి స్వస్తి చెప్పే ప్రయత్నం జరగాలి, బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎడ్వాన్స్‌డ్ క్లాసెస్‌లో వీకర్ సెక్షన్స్‌కు బడ్జెట్‌లో ఎలాట్‌మెంట్ లేదు. స్కాలర్‌షిప్స్ అన్నీ బాక్‌వర్డ్ క్లాసెస్ వారికి షెడ్యూల్డ్ కాస్ట్ వారికి షెడ్యూల్డ్ ట్రైబ్స్ వారికి యిస్తున్నారు. ఎస్. టి. ఎస్. సి. లకు సెపరేట్ డైరెక్టరేట్, సెపరేట్ కార్పొరేషన్స్ ఉన్నాయి. కాబట్టి ఎడ్వాన్స్‌డ్ క్లాసెస్‌లో ఉన్న బీదవారికి యిస్తాము అన్నారు. యివ్వమంటున్నాము. దానిని ఎవరు విమర్శించడం లేదు. వీరికి జరగలేదు. వారికి జరగలేదు, వీరికి జరుగుతుందనే భావం కలగడం వల్ల మన సామాజిక దృష్టి ఎలా వుంటుందో మీరు ఆలోచన చేయాలి.

అధ్యక్షా, నేను మనవిచేసేది — అగ్ర వర్ణస్థులలో వున్న పేదవారు పేద వారు కావని కాదు. అగ్రజాతుల కుటుంబంలో నుంచి వచ్చే విద్యార్థి—నాగరికత సంస్కృతి, విద్య, అక్షరజ్ఞానం కలిగివున్న విద్యార్థిని, యివేమీ లేని కుటుంబంలో పుట్టిన విద్యార్థిని సమానంగా చూడాలనడం యిది సోషల్ జస్టిస్ అవుతుందా? అని నేను, సూటిగా అడుగుతున్నాను—తమద్వారా యీ ప్రభుత్వాన్ని. మీరు ఆలోచించండి. అక్షరజ్ఞానం లేని, అనాగరికతతో కూడిన వాతావరణం గల కుటుంబంలో పుట్టిన పేద కుర్రవాడు అసలు పరీక్ష పాస్ కావడమే కష్టం. బాక్‌వర్డ్ క్లాస్ అయినంతమాత్రాన చేత, పరీక్ష పాస్ కాని వారికి యిస్తున్నారా లేదా. పావర్టీ సర్టిఫికేట్ వుంటే, ఎలిజిబుల్ మార్కులు వుంటే అందులో కూడా మీరు అందరికి స్కాలర్‌షిప్స్ యిస్తున్నారా? లేదే, మాటకి వతిపోవున్నది

ఎలిజిబిలిటీ వున్న వారికి, పరీక్ష పాస్ అయినవారికి, పావర్టి సర్టిఫికేట్ వున్న వారికి యిస్తున్నారు. పావర్టీ సర్టిఫికేట్‌లో మోసం వుంది అంటారా? వుంది, మీరు విచారించండి. కొండ రెడ్లు అనేవారు గిరిజనుల క్రింద వస్తారు కాబట్టి, కొండ రెడ్డి సర్టిఫికేట్ దొంగతనంగా తెచ్చుకుంటున్నారు. అలాగే పావర్టీ దొంగ సర్టిఫికేటు తెచ్చుకొంటున్నారు. ఇచ్చిన వారినీ, తెచ్చిన వారినీ విచారించి మోసం చేస్తే ప్రాసిక్యూట్ చెయ్యమని—పోరబాటునో, గ్రహపాటునో—నేను మంత్రిగా వున్నప్పుడు వ్రాశాను. దానిపై యింతవరకూ చర్య లేదు. సాంఘిక న్యాయం జరిగాలన్నప్పుడు వీకర్ సెక్షన్స్ విషయంలో హేతుబుద్ధితో, సహృదయతతో, దూరదృష్టితో, ఉదారబుద్ధితో ఆలోచించవలసిన అవసరం యీనాడు సమాజానికి ఉంది. ఆ విధంగా ఆలోచించకపోతే ఉత్తరోత్తరా కొత్త చిక్కులు వస్తాయని నేను మనవి జేస్తున్నాను. అసలు వారి జనాభా ఎంత? వారికి యిచ్చిన ఎలాట్‌మెంట్ ఎంత? దయచేసి, యీ బాక్‌వర్డ్ క్లాసెస్ సమస్యపై ప్రభుత్వం లీడ్ తీసుకుని, మేము వీకర్ సెక్షన్స్‌కు యింత గ్రాంట్ యిచ్చి వున్నాం, యింత సొమ్ము అగ్ర జాతులలోని పేదవారికి సంబంధించి స్కాలర్‌షిప్పుల నిమిత్తం యిస్తున్నాం అని తెలియజేయండి. కావాలంటే దానిని పెంచండి. ప్రతిభ గలిగిన పేదవాడు ఎక్కడ వున్నా ప్రభుత్వం అతన్ని తప్పక ప్రోత్సహించాలి అందుకు సహకరించాలి. నా విజ్ఞాపన ఏమిటంటే—ఒక అనాగరికమైన, విద్యావిహీన కుటుంబంలో పుట్టిన పిల్లవాడు—నాన్నా అని కూడా అనలేడు, ఏరా అయ్యా అని తప్ప—ఆ కుర్రవాడిని, సంస్కృతి, నాగరికత, ప్రపంచంతో సన్నిహిత సంపర్కం వున్న అగ్రజాతిలో పుట్టిన పేద కుర్రవాడిని యిద్దరినీ సమానంగా చూడాలనడం ఏ విధంగా సోషల్ జస్టిస్ చేయడం అవుతుందని నేను సూటిగా అడుగుతున్నాను. ప్రతిభ వున్నది కాబట్టి వారికే ఇస్తాము అని అంటే ప్రతిభ లేని వారిని శాశ్వతంగా పాతాళానికి తొక్కేయడమే నన్నమాట. ఇందులో సోషల్ జస్టిస్ ఏమి ఉందో ఆలోచించవలసిందిగా తమను కోరుతున్నాను.

అధ్యక్షా, నేనొక టెలిగ్రాం యిచ్చాను ముఖ్యమంత్రిగారికి, 17వ తేది కాబినెట్ మీటింగ అవుతున్నది, మీరు రెండు జిల్లాలు—హైదరాబాద్ రూరల్, హైదరాబాద్ అర్బన్ జిల్లాలు ఏర్పాటు చేస్తున్నందుకు అభినందిస్తున్నాం, వెల్‌కం చేస్తున్నాం. అదే విధంగా, స్వాతంత్ర్యం రాకముందు నుంచీ కూడా విజయనగరం జిల్లా వేరే కావాలని ఒక డిమాండు, ఆందోళన ప్రజలలో వుంది. విజయనగరం డివిజన్‌ను తమరు ఒకసారి పరిశీలిస్తే అక్కడ పరిస్థితి ఏ విధంగా వుంది తెలుస్తుంది. ఎక్కడయినా డెవలప్‌మెంటు జరుగుతున్నదేమోగాని, విజయనగరం పరిస్థితి మాత్రం అదే విధంగా వుంది. మూడు నాలుగు చిన్నచిన్న [illegible], వైద్రాబాదు సెక్టర్ నుంచి పెట్టారు తప్ప, అక్కడ డెవలప్‌మెంట్ ఏమీ లేదు. రెండు జిల్లాల జనాభా మీరు లెక్కలోకి తీసుకుంటే దగ్గర దగ్గర [illegible] లక్షలకు పైగా వుంది. ఇంత జనాభా వుంది అక్కడ. ఎప్పటి నుంచో [illegible] విజయనగరం జిల్లా ఏర్పాటు చేయవలసిందిగా [illegible] అక్కడ కోఆపరేటివ్ సంస్థలు [illegible]

షుగర్ ఫ్యాక్టరీస్ వున్నాయి. ఆముదాలవలస, భీమసింగు, తుంపాల, ఏటి కొప్పాక ఇటువంటివి వున్నాయి. వీటికి ఏమి వచ్చిందోగాని-కారణాలు ప్రభుత్వానికి తెలిసి వుండాలి—ఒక్కొక్క దగ్గర-ఉదాహరణకు, భీమసింగ్ వద్ద సుమారు 50 లక్షల రూ.లు చెరకు ఉత్పత్తిదారులకు బాకీపడి వున్నది. తుంపాలలో కూడా 30 లక్షలు బాకీపడి వున్నది. ఆముదాలవలసలో కూడా యిదేవిధంగా బాకీపడి వున్నారు ఇలాగే, రాష్ట్రంలో చాలాచోట్ల, యీ కోఆపరేటివ్ సంస్థలు వున్నచోట, యీ ఫ్యాక్టరీస్ దివాలాతీసి దెబ్బతిని వున్నవి వీటి గురించి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటున్నదో తెలియడం లేదు. సీతానగరం ఫ్యాక్టరీ మూసి వేశారు. మిస్ మానేజ్‌మెంట్, బొబ్బిలిలో విపరీతమైన ఆందోళన గత ఏడాది జరిగింది. క్రిందటి ప్రభుత్వం బోధన్ సంస్థ ద్వారా బొబ్బిలి షుగర్ ఫ్యాక్టరి నిర్వహించడానికి ప్రయత్నించారు. శీతానగరం విషయంలో అతీగతీ లేదు. ఉన్న కొద్ది పరిశ్రమల పరిస్థితి యీ విధంగా వుంది. అక్కడ వున్న కార్మికులకు ఉపాధి కల్పించే అవకాశాలు నశించిపోతున్నవి. దీనికి ఏమీ పట్టనట్లుగా, చూసిచూడకుండా ఉదాశీనత వహించడం ఎంతమాత్రం మంచిది కాదు. నేను నా టెలిగ్రాంతో యీ విషయాలను వారికి తెలియజేశాను ఇవి చాలా భయంకరమైన పరిస్థితిలో వున్నాయి. అవసరమైన ఫండు వీ కొరకు కేటాయించి, తప్పకుండా వీటిని నిర్వహించేట్లు, చెరకు ఉత్పత్తిదారుల . ఆ ఫ్యాక్టరీ కార్మికులకు జీతాలు భత్యాలు చెల్లింపు జరిగేటట్లు చూడాలని, ఆ విషయం కాబినెట్‌లో డిస్కస్ చేయాలని చెప్పాను.

ఇంక, టాపర్స్ అక్షన్స్‌కు సంబంధించి నిన్న మంత్రిగారు స్పష్టంగా స్టేట్‌మెంట్ యిచ్చారు. దానిపై చర్చకు అవకాశం యివ్వవలసిందిగా నేను నోటీసు పంపించాను. స్పీకరుగారు ఎప్పుడు అవకాశం యిస్తారో, నేను మనవి జేసేదేమిటంటే-ప్రభుత్వం రెండున్నర ఎకరాలు మాగాణి, అయిదు ఎకరాలు మెటకు శిస్తు రద్దు చేశామన్నారు. దీని యొక్క ఉద్దేశం ఏమిటి ? ఎటువంటి ఆస్థిలేని రెండున్నర ఎకరాలు మాగాణి, అయిదెకరాల మెట్ట మాత్రమేగల పేద వారికి న్యాయం జరగాలని, భారం తగ్గించాలనే యిది చేయడం జరిగింది. అటువంటప్పుడు-ఏ ఆస్థి పాస్తి లేని టాపర్ 20 చెట్లు గీసుకోవడానికి మీకు పన్ను యివ్వాలా ? ఇదేనా మీరు చూపే సానుభూతి పేదవాడికి ? ఇదేనా మీ దయ పేదవాడి పరిస్థితి గురించి ఇంతకంటే మోసం వేరే ఏమైనా వుందా ? ఇంతకంటే దగా ద్రోహం ఏమైనా వుంటుందా ? బలహీనవర్గాల కొరకు పట్టా పుచ్చుకుని భగవంతునివద్ద నుంచి వచ్చామంటున్నారు; ప్రచారం చేసుకుంటున్నారు. కాంట్రాక్టరు కట్టవలసిన శిస్తును మాఫీ చేయమని నేను అడగడంలేదు. ట్రీ ఫర్ టాపర్ అమలు జరుపుతామని గత అయిదు సంవత్సరాలనుంచి చెబుతున్నారు. దాని గురించి ఏమి చేశారు ? వాడిగోచీపాత ఒక అంగుళమైనా పెరిగిందా ? అని నేను అడుగుతున్నాను. అందువలన దీనిపై తప్పకుండా ఆందోళన వచ్చే అవకాశం వుందని నేను హెచ్చరిస్తున్నాను. నేనే లేవదీస్తాను ఆందోళన. ఇది న్యాయమైన ఆందోళన. ఆందోళన చేశారు అని తరువాత అనడంవల్ల లాభం

లేదు. ఇంతకంటే పక్షపాత బుద్ధి మరొకటి వుంటుందా ? అని నేను అడుగుతున్నాను. రెండున్నర ఎకరాలు మాగాణికి, అయిదెకరాల మెట్టకు శిస్తు రద్దు అన్నారు. మంచిది. కడుపేద అయివుండి, చెట్టుగీసుకుని బ్రతుకుదామని ప్రయత్నిస్తున్నవాడు మీకు శిస్తు కట్టాలా ఇంతకంటే పక్షపాతబుద్ధి యింకేమయినా ఉంటుందా చెట్టు ఒక్కొంటికి పది రూపాయలు శిస్తు కట్టాలా ? ఒక చెట్టు నాలుగు మాసాలకంటే ఎక్కువ కల్లు యివ్వదే. అది కూడ రోజు విడిచి రోజు తప్ప యివ్వదే. అంటే నెలలకు మించి యివ్వదే. దానిపై మీరు పన్ను వేస్తారా? ఇ తకంటే సిగ్గుమాలిన పని వుంటుందా ? ఇది పేదవాడి అభివృద్ధికి కృషి చేస్తున్నామని మీరు గుండెపై చెయ్యివేసుకుని చెప్పగలరా ? దీనిని మీరు రద్దు చేయండి.

శ్రీ కె. బాపిరాజు :— అధ్యక్షా, వారు పెద్దవారు, అటువంటి భాష మాట్లాడటం తగువా ?

గౌతు లచ్చన్న :— గౌరవ సభ్యులకు సందేహం వచ్చింది, తీర్చండి. 11.20a.m.

శ్రీ టి. అమృతరావు (తాడికొండ) :— ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సార్. అపోజిషన్ లీడర్ గా వుండి, బాధ్యతగలిగినవారుగా వుండి, శాసనసభలో యీ విధంగా వారు "సిగ్గుచేటు" అని ఇటువంటి భాష మాట్లాడడం సబబు కాదు. దయచేసి వారు విత్ డ్రా చేసుకోవాలి.

శ్రీ గౌతు లచ్చన్న :— గౌరవ సభ్యులు లేనిపోని బాధ్యతలు తమ మీద వేసుకో కూడదు. అది చెప్పవలసిన వారు అధ్యక్షులవారు.

మిస్టర్. చైర్మెన్ :— సిగ్గు చేటు అన్న మాట అన్ పార్లమెంటరీ కాదు.

శ్రీ గౌతు లచ్చన్న :— గౌరవ సభ్యులు ఆలోచించి మాట్లాడాలి. నాలో ఏదైనా తప్పు ఉంటే చెప్పవచ్చును. ఏమైనా తప్పుంటే అధ్యక్షులు చెప్పాలి కాని మనమే చెబితే తొందరపాటు అవుతుంది. వారు అడుగబట్టి నేను చెప్పవలసి వచ్చింది. లేకపోతే నాకీ ఛాన్స్ వచ్చేది కాదు.

శ్రీ టి. అమృతరావు :— ఇటువంటి మాటలు వినడం సిగ్గుచేటుగా ఉంది.

శ్రీ జి. రాజారాం :— నవ యువకులు వచ్చారు, వారికి అనుభవం లేదు. లచ్చన్న గారికి తిట్టే అలవాటు ఉంది, మాకు వినే అలవాటు ఉంది.

శ్రీ గౌతు లచ్చన్న :— ఉన్న శిస్తు రద్దు చేయడమే కాదు, ట్రీ టనర్ టాక్స్ సెంట్ పర్సెంట్ పెంచడానికి సిద్ధమైనారు. ఆర్డర్లు చేయబోతున్నారు. చట్టం మారుస్తాం అంటున్నారు. ఇంతకంటె దుర్మార్గమైన మాట లేదని చెబుతున్నాను. ఈ చర్య వల్ల బలహీన వర్గాలంటే మీరు కక్షతో ఉన్నట్లు రుజువు అవుతుంది. ట్రీ టాక్స్ రద్దు చేసే పరిస్థితి కావాలి. ట్రీ టనర్ టాక్స్ ఇవ్వాలంటే ఇవ్వండి. స్మాల్ ఫార్మర్స్‌కు చేయడం లేదా? 25 వేల జనాభా

కలిగిన ప్రాంతాలలో ఆక్షన్ పెట్టకపోతే పేదవారు ఎక్కడికో దూరం పోయి చెట్ల నుండి కల్లు తెచ్చుకోలేరు. వ్యాపారం చేయలేరు కనుక వేలం పెడతాం అంటున్నారు. వీరికి కూడా స్మాల్ ఫార్మర్స్‌కు పెట్టినట్లుగా ఏమైనా స్కీములు పెడితే మీకేమైనా రోగం వచ్చిందా అంటున్నాను. బాంకుల నుంచి తీసుకో వచ్చును కదా. స్వార్థపరులు, దుర్వినియోగం చేసే వారుంటే చర్య తీసుకోండి. ప్రాసిక్యూట్ చేయండి. జైలుకు పంపండి. నాకు అభ్యంతరం లేదు. 25 వేల జనాభా ఉన్న చోటనే కల్లు వ్యాపారానికి ఆదాయం వస్తుంది. అక్కడే మధ్యవర్తులను దళారీలను పెంచడానికి పోషించడానిని వారితో పరీక్ అవుతుంటే టీర్రి ఫర్ టాపర్, కోఆపరేటివ్ సొసైటీలు పెట్టాం అంటూ పనికిరాలిన మాటలు చెప్పడం ఎందుకు? 25 వేల జనాభా ఉన్న చోట 8 కి. మీ. దూరంలో ఉన్న వారిని కలుపుతాం అంటున్నారు. వ్యాపారం అన్న తరువాత పోటీ లేకుండా ఎట్లా ఉంటుంది? పోటీ లేదని చెప్పే వాడెవరు? స్థానికంగా ఉండే ఉద్యోగి. ఉద్యోగుల చేతులలో పేదవారిని పీడించే పద్ధతి సాగనివేయాలి. దీనిని పూర్తిగా సవరణ చేయవలసిన అవసరం ఉంది. శాసన సభ సెక్రటేరియటు గురించి ఒక ముఖ్యమైన మాట చెప్పాలి. శాసన సభా సెక్రటేరియటు శాసన సభ్యులకు సహకారిగా సలహాదారుగా ఉంటుందా, లేక శాసనసభ్యులు ఏది అడిగినా మొదటనే తిరగగొట్టాలా అనేది ఆలోచిస్తే ప్రస్తుతం రెండవపద్ధతిలోనేఉందని చెప్పవలసి ఉంది. నేను మొట్ట మొదట సారిగా 1948 లో శాసన సభ్యునిగా ఎన్నికైనప్పుడు అక్కడ శివషణ్ముఖం పిళ్ళే అని ఒక హరిజన నాయకుడు, ఎడ్వకేటు, ఉత్తమోత్తములు, ఉత్కృష్టమైన సాంప్రదాయాలు నెలకొల్పిన వ్యక్తి స్పీకరుగా ఉండేవాడు. నా అనుభవం మనవిచేస్తాను. రూల్సు చదువుకోకుండా, అందుకు భిన్నంగా ఏదైనా ప్రశ్న వేస్తే ఆయన ఛాంబరుకు పిలిపించి రూల్సుకు అనుగుణముగా ఉండేట్లు ప్రశ్నను మార్పు చేయించేవారు. అంతేకాని రూల్సుకు వ్యతిరేకంగా ఉన్నాయనే పేరుతో రిజెక్టు చేసే పద్ధతి ఆయన అధ్యక్షతలో జరుగలేదు. శాసన సభ్యులు అడిగిన ప్రశ్నలలో ఏ విధంగా మార్పు చేస్తే సరిగా ఉంటుందో అధ్యక్షులవారు, శాసనసభ సెక్రటేరియట్ సలహా ఇస్తే శాసన సభ్యులకు ఉపయోగకరంగా ఉంటుంది. అంతేకాని టైం లేదనో మంత్రిగారిని తృప్తి రచడానికో అడ్డంకులు కల్పించే పద్ధతి ప్రజా స్వామ్య సాంప్రదాయాలకు శాసనసభా సాంప్రదాయాలకు చాలా విరుద్ధం. దీనిని సవరించుకోవలసి ఉంటుందని మనవిచేస్తున్నాను. ఈ మంత్రి వర్గంవచ్చింది కనుక మంత్రివర్గంవల్లనే అరాచకాలు జరుగుతున్నాయని చెప్పాలని నా ఉద్దేశంకాదు. దురదృష్టవశాత్తు జరుగుతున్నాయి. పేపరు విప్పడానికి భయం వేస్తున్నది. ఎక్కడవో రేప్ కేసు, లేదా రయటింగ్ కేస్, అంతఃకలహం. వివరాలలోనికి వెళ్ళను. శాంతి భద్రతలు లోపిస్తున్నాయి అంటే ఎందువల్ల ? వాటిని మెయింటేన్ చేయవలసిన సిబ్బంది ఉండవలసిన జాగ్రత్తలో ఉంటున్నారా లేదా అనేది ప్రభుత్వం పరిశీలన చేయించిందా ? అట్లాకాకుండా ఏదైనా జరిగితే, మంత్రిగారి పర్యటనకు డిప్యుటేషన్ వస్తే, లేదా శాసనసభలో వస్తే, అప్పుడు రిపోర్టు కాల్ ఫర్ చేసే పద్ధతి అనుసరిస్తున్నారు. రోగం వస్తే అప్పుడు మందుకు వెతుకుతున్నారు. రోగం రాకుండా ఆరోగ్యకరమైన పరిస్థితి గురించి

ప్రభుత్వం ఆలోచించడంలేదు. ఏ ఒక్కరిపైన నింద వేయాలనీ నా ఉద్దేశ్యం కాదు. ఏ ఒక్కరో బాధ్యులుకాదు. ప్రతిదానికి ఒక అర్జీ ఉండాలా? కొన్ని రిపోర్టులు రావడం లేదు. ఇది మన రాష్ట్రానికి అవమానకరమైన పరిస్థితి అని మనవి చేస్తున్నాను. శాంతి భద్రతలను రిపోర్టు చేయడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోదలచుకున్నది మంత్రిగారు సమాధానంలో చెప్పాలని కోరుతున్నాము. ఏదైనా వ్రాస్తే కొందరి నుంచి ఎకనాలెడ్జిమెంటు వస్తుంది. ముఖ్యమంత్రి గారినుంచి తప్పకుండా వస్తుంది. ఫలానా అధికారికి పంపాము, ఆయన నుంచి మీకు జవాబు వస్తుందని ఉంటుంది, ఆ సమాధానం వచ్చేసరికి మేము బ్రతికి ఉంటామో లేదో తెలియదు. ఈ పద్ధతి మంచిదికాదు. ప్రభుత్వ యంత్రాంగానికి అవమానకరం. గ్రామాలలో అక్కడికక్కడే సమస్యల పరిష్కారం చేస్తాం అంటారు. అసలు సమాధానాలే రావు. కన్సల్టెటివ్ కమిటీలను పెట్టుతున్నారు. ఇదేదో తమాషాగా చేయడం మంచిదికాదు. మీరు న్యాయమని ఒప్పుకున్న దానిపైన చర్య ఉండాలి. తుఫాను సందర్భంగా ముఖ్యమంత్రిగారు డిస్ కలర్డు, డామేజ్‌డ్ పాడీ గురించి ఎవరూ భయపడనక్కరలేదు, ఎన్ని లక్షల టన్నులనైనా సరే మేము కొంటామని అన్నారు ఆ విధంగా ఎన్ని టన్నులు కొన్నారో ఎప్పుడైనా చెప్పారా? వెనుకబడిన తరగతుల మీద సానుభూతి పలకపోస్తున్నారు కదా. పంటలు పోయినవారికి రెమిషను ఇచ్చారు కాని చెట్లు పడిపోయిన వానికి ఏమైనా ఇచ్చారా, పిటిషన్లు పెట్టుకున్నప్పటికీ? వెనుకబడిన తరగతుల వారికోసం మేము పుట్టామని చెప్పుకుంటూ వారికీ పుట్టగతులు లేకుండా ఉండే పద్ధతి అవలంబిస్తున్నారు. ఇటువంటి పాశికమైన దృష్టి ఎందుకు? చేయదలచుకున్నదేదైనా ఉంటే చెప్పండి. చేయండి. ప్రజల చేత మన్ననలను పొందండి. ఊరికే ప్రచారాలు, పునాదిరాళ్లు. అటువంటివి ఎన్నో సమాధి రాళ్లు అయిపోయాయి. ఎన్నో వ్యవసాయ ప్రాజెక్టులు చేస్తాం అంటున్నారు. చేయండి. ఊరికే చెప్పడం మాత్రమే జరుగుతుంటే వెనుకటి అందరి కూడిరే మీరు ప్రజల దృష్టిలో పలచన అయిపోతారని మనవి చేస్తున్నాను. నేను చెప్పిన విషయాలపై, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల గురించి చెప్పిన వాటిని, తగినచర్య తీసుకోవాలని ఆర్థిక మంత్రిగారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యస్. ఆల్వార్ దాస్:—అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు గౌరవనీ 11.30 a.m.
యులు శ్రీ బచ్చన్నగారు ఈ బడ్జెటు మామూలుగానే వుందని, అంత ఇన్‌స్పైరింగ్‌గా లేదని అన్నారు. కాని దీనికి సొల్యూషన్ కమిటీలో వారు కలిపిన్వలేదు. 5 సంవత్సరాలలో కనీస అవసరాలు తీర్చడానికి గాని, 10 సంవత్సరాలలో పశ్చిమ దేశాల స్థాయికి చేరుకోడానికి గాని, మరొక 5 సంవత్సరాలలో స్వీడన్, అమెరికాల స్థాయికి చేరుకోవడానికి గాని ఏమి చేయాలనేదానిలో నిర్మాణాత్మకమైనగా వారు సలహాలు ఇవ్వలేదు. రొటీన్‌గా క్రిటిసిజమ్ వుంది. అయితే వారిదగ్గరనుంచి ఆశించడము కూడ అంత సబబు కాదు. సుందరయ్యగారు, రాజేశ్వరరావుగారు ఏమైన చెబుతారేమో చూద్దాం. మా ధ్యేయము సామ్యవాద సమ సమాజాన్ని స్థాపిస్తామని, అత్యము [illegible] చెబుతున్నారు, వెంటనే [illegible]

కనీస అవసరాలు తీర్చడము. ఈ ధ్యేయాన్ని మనస్సులో పెట్టుకుని చేసినదా, లక్ష్యమువైపు పురోగమిస్తున్నామా, వెంటనే మనము చేసే కార్యక్రమాలు కనీసావసరాలు తీరుస్తాయా ఈ బడ్జెటుద్వారా అని ఆలోచిస్తే ఇది విప్లవాత్మకమైన బడ్జెటు అని చెప్పలేను కాని ఆ పోకడలు కన్పిస్తున్నాయి. ఆ దారిన పోతున్న ధైర్యము కలుగచేస్తున్నది. వ్యవసాయోత్పత్తి దిగజారిపోయిందని చెప్పారు. మరల 98 లక్షలకు పెరుగుతుందనే ఆశను కలగచేశారు. తప్పకుండా కోటి టన్నులకు పెరగాలి. 2 కోట్ల టన్నులకు పెరగాలి. ఈనాడు మనము చెప్పుకుంటున్న సర్ప్లస్ నిజమైన సర్ప్లస్ కాదు. ప్రతివారు రెండుపూట్ల భోజనము చేస్తే సర్ప్లస్ వుండదు. డెఫిసిట్ వుంటుంది. కొనుగోలుశక్తి లేక ఈ సర్ప్లస్ కన్పిస్తున్నది. వ్యవసాయోత్పత్తి ఇంకా ఎక్కువ చేయవలసిన అవసరం వుంది. ద్రవ్యోల్బణము క్రిందటిసారి మనవిచేసినట్లు ప్రపంచ దేశాలన్నింటిలో భారతదేశములోనే కొంతవరకు అదుపులో పెట్టగలిగాము. అదుపులో పెట్టామని సంతోషించవలసిన విషయం కాదు. ఎప్పటికప్పుడు జాగ్రత్త తీసుకోకపోతే విజృంభిస్తుంది. దాని ఫలితాలు పేదవారిమీద వుంటాయి. యీ విషయములో చాల జాగ్రత్తగా వుండాలి. వీకర్ సెక్షన్స్‌కి సాంఘిక సంక్షేమ కార్యక్రమాలద్వారా ఏమైనా చేయడానికి అవకాశం వుంటుంది. దీనిక్రింద ఖర్చు 68 కోట్లు కల్పించారు. చాల సంతోషము. అయితే అది కూడ చాలదు. మనందరం ఎవరి కాళ్ళమీద వారు నిలబడాలి. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ అంటున్నాము. రిక్షా తొక్కడానికి యిస్తామంటున్నాము. ఫిషర్‌మన్‌కి సదుపాయాలు కల్పిస్తామంటున్నాము. ఇందిరాగాంధి గద్దె దిగనప్పటినుంచి చూస్తే లోన్స్ ఎవరికి దొరకడములేదు. ఎండమావులలాగ కన్పిస్తున్నది. ఒక ఫ్యాక్టరీలో పనిచేసేవానికి గాని, ఆఫీసులో పని చేసేవానికి గాని ఒక సోషల్ సెక్యూరిటీ వుంటుంది. ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం వుంటుంది. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ వుంటాయి. శలవు, మెడికల్ ఎయిడ్ వుంటాయి. ఎవరి కాళ్ళపైన వారు నిలబడాలి అంటే రిక్షా త్రొక్కుకునేవారు ఒక రోజు రిక్షా త్రొక్కకుండా పడుకుంటే సంపాదన వుండదు. పని నుంచి విరమించుకుంటే సోషల్ సెక్యూరిటీ లేదు. అందువల్ల వీరికి కూడ సోషల్ సెక్యూరిటీ స్కీమును పెట్టవలసిన అవసరం ఎంతైనా వుంటుంది. సోషల్ వెల్‌ఫేర్ హాస్టల్స్ ఉన్నాయి. ఇందులో 3వ తరగతినుంచి అడ్మిట్ చేస్తారు. 1, 2 తరగతులు చదివించుకోనకుండా 3వ తరగతిలోకి ఎట్లా వెడతారు. 1, 2 తరగతులు చదివించుకునే పిల్లలను కూడ హాస్టల్స్‌లోకి తీసుకోవాలి. ఈ హాస్టల్స్ సరిపోవడములేదు. ఇతోధికము చేయాలి. ఈ హాస్టల్స్‌పైన చెకింగ్ సరిగా లేదు. దానికి తగిన చర్యలు తీసుకోవాలి. భూములు యిస్తున్నట్లు చెబుతున్నారు. దానికి సెక్యూరిటీ వుండడంలేదు. భూమిని ఆక్యుపై చేసుకునే ధైర్యము కలగచేయాలి. భూమి యిచ్చినా సత్ఫలితాలు తెచ్చుకునే శక్తి వుండడము లేదు. వారికి ఎరువులు, విత్తనాలు సరఫరా చేయాలి. వారి కాళ్ళమీద వారు నిలబడేంతవరకు సహాయము చేయాలి. ఇండ్ల స్థలాల విషయము చూస్తే కొంతవరకు అప్పుడు జరిగింది. ఈనాడు కాస్త మందగించింది. ప్రతివానికి నీడ [illegible]

స్థలము యిచ్చినంతలో వారు యిళ్లు కట్టుకొనలేరు. బ్యాంక్స్ ముందుకు వస్తున్నాయి. 3 వేలు లోన్ యిస్తామంటున్నాయి ఏమి లోన్ యిచ్చినా వారిదగ్గర కొంత మార్జినల్ మనీ వుండాలి. లేనిది బ్యాంక్స్ యివ్వవు. ప్రభుత్వము దగ్గర దీనికి ఒక కార్యక్రమం ఏమీ లేదు. అందువల్ల ఇళ్ళు కట్టుకునే దానికి మార్జినల్ మనీ కూడ ఏర్పాటు చేయాలి. హరిజనులకు గిరిజనులకు ఊరికి దూరముగా ఇళ్ళు కట్టడంవల్ల సెగ్రగేషన్ క్రింద వుంటోంది. గ్రామము మధ్యలోనే వారికి అవకాశం కల్పించాలి. తగిన సమీపాయాలు కల్పించాలి. గిరిజనులు ఏ కారణము చేతనో చిట్టడవులలోకి పోయి ఏ సౌకర్యాలు లేక నాగరికతకు దూరంగా వుంటున్నారు. వారిని కూడ ప్లెయిన్స్‌లోకి తీసుకువచ్చి విద్యాధికులను చేసి మెయిన్ స్ట్రీమ్‌లోకి తీసుకురావడానికి ప్రయత్నం చేయాలి. ఉద్యోగ వసతి. క్రిందటిసారి గవర్నరుగారి స్పీచ్‌లో చెప్పారు. వీరికి భృతి కల్పిస్తామన్నారు. ఇది పెద్ద సమస్య. ఇప్పుడు ప్రభుత్వం వెనుకకు పోయింది 1968-69 నుంచి రిజిస్టర్ చేసుకొన్నవారికి ఇంతవరకు ఏ భృతి లేకపోతే ఎన్ని రోజులు ఆకలితో వుండగలరు ? ఒక నోవల్ స్కీము పెట్టామన్నారు. దాని ప్రకారం కొన్ని స్కీమ్సులో ట్రెయినింగ్ యిస్తామన్నారు. ఉద్యోగము అవసరమైన ప్రతివారికి ఈ ట్రెయినింగ్ ద్వారా భృతి కల్పించే ఏదో దారి చూపించకపోతే చాల కష్టమవుతుంది. అలాంటిది జరగడానికి వీలులేదు. వికలాంగులకు సహాయము 30 లక్షలకు పెంచామన్నారు అది చాల స్వల్పము. వలంటరీ సర్వీస్ ఆర్గనైజేషన్స్ సహకారం పొంది వారి ద్వారా ఈ పని చేస్తే ఎంతో బాగుంటుంది. రెండున్నర ఎకరాల పల్లము, 5 ఎకరాల మెట్టభూమి వరకు శిస్తు వుండదన్నారు. గవర్నమెంటు పుస్తకాలు చూస్తే వారు చెబుతున్న 70 శాతం దీనిలోకి రాదు. రికార్డ్స్ అప్ టు డేట్ లేవు. భూములు తాత, ముత్తాతల పేరనే వుంటాయి. రికార్డ్స్ అప్ టు డేట్ చేయాలి. భూమి ప్రస్తుతము ఎవరి పేరనవుందో వారి పేరనే నమోదుచేసి వారికి పాస్ బుక్స్ ఇవ్వాలి. లేకపోతె 20 శాతము కూడ దీనివల్ల లాభంపొందలేరు వెంటనే చేయవలసిన అవసరం ఎంతైనావుంది. లిటరసీ, ఎలక్ట్రిసిటీ అభివృద్ధిచెందడానికి చాల అవసరం. మనము హైడ్రో ఎలక్ట్రిసిటీ మీద ఆధారపడి వున్నాము. థర్మల్ పవర్ జనరేట్ చేసుకొనడానికి మనకు చాల బొగ్గు వుంది. అది కూడ ఇంప్రూవ్ చేయాలి. మన ప్రక్క రాష్ట్రంలో ఆటమిక్ ఎనర్జి ద్వారా ఎలక్ట్రిసిటీ ప్రొడ్యూస్ చేస్తున్నారు. మన రాష్ట్రములో ఇటువంటి స్కీములు తీసుకొనలేదు. కృష్ణమూర్తి నాయుడుగారు ఎలక్ట్రిసిటీ మినిష్టర్‌గా వున్నప్పుడు మనవి చేశాము. సీలేరు, చింతపల్లి వస్తుంది, రాయలసీమలో వస్తుందని అన్నారు. అటువంటి కార్యక్రమము కన్పించడం లేదు. ఈ మూడు సోర్సెస్ ద్వారానే కాటిన్‌పై కాదు. సోలార్ ఎనర్జిని కూడా తీసుకున్నప్పుడే మన అవసరాలు తీరతాయి. ఏ దేశపు ప్రోగ్రెస్ అయినా ఎలక్ట్రిసిటీ ప్రొడక్షన్ మీదనే ఆధారపడి వుంటుంది. ఇంగ్లండు మొత్తంగా కన్స్యూమ్ చేసే ఎలక్ట్రిసిటీ ఒక్క న్యూయార్క్ నగరం కన్స్యూమ్ చేస్తుంది. ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే మనం చాలా వెనుకబడి 11-40 a.m.

వున్నాము. ఎలక్ట్రిసిటి విషయంలో ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

ఇక, మనకు సుదీర్ఘమైన కోస్తా ప్రాంతం వుంది. కాని చేపల పరిశ్రమను అభివృద్ధి చేయలేదు. మెకనైజ్డు బోట్స్, మామూలు బోట్స్ వున్నా తీరానికి తెచ్చే సదుపాయలు లేవు. విశాఖ పట్టణంలో, కాకినాడలో ఫిషింగ్ హార్బర్స్ పెడతామని చెప్పారు. అంతవరకూ రెండు మైళ్లకో కర్ర చొప్పునైనా ఏర్పాటు చేసి చేపలను నిల్వ చేయటానికి స్టోరేజ్ సౌకర్యాలు కలుగచేస్తే చాలా మందికి లాభంగా వుంటుంది. కోస్తా వెంబడి రహదారి నిర్మిస్తే చాలా ఉపయోగంగా వుంటుంది. ముఖ్యంగా ఫిషర్ మెన్‌కు లాభదాయకంగా వుంటుంది. ఎస్. ఎఫ్. డి. ఎ. క్రింద ముప్పయి మూడుంపావు సబ్సిడి ఇచ్చేవారు. మెకనైజ్డు బోట్స్ తీసుకోడానికి వీలు వుండేది. గత రెండు సంవత్సరాల నుండి ప్రభుత్వం దానిని ఆపివేసింది. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఎయిడ్ కూడా పొందటం లేదు. 5 పర్సెంటు వారు పెట్టుకుంటే 15 పర్సెంటు మార్జినల్ మనీ ప్రభుత్వం ఇస్తే మిగిలిన 80 పర్సెంట్ బ్యాంకుల ద్వారా ఇప్పించినా ఆ 5 పర్సెంటు కూడా పెట్టుకొనే పరిస్థితిలో ఫిషర్ మెన్ లేరు. మార్జినల్ ఎమౌంట్ మేమే పెట్టుకొని 80 పర్సెంటు బ్యాంకుల ద్వారా ఇపిస్తామని ఫిషరీస్ కార్పొరేషన్ వారు చెబుతున్నారు. అది ప్రైవేట్ పీపుల్‌కే ఇవ్వాలని నేను మనవి చేస్తున్నాను.

ఇక, టెక్నికల్ ఎడ్యుకేషన్ విషయం వుంది. ఏవో కారణాల చదువు లేక ఫ్యాక్టరీలలో కార్మికులుగా పని చేస్తున్నవారు చాలా మంది వున్నారు. వారికి కూడా తమ బిడ్డలను చదివించుకోవాలనే కోర్కె వుంటుంది. ఇదివరలో పాలిటెక్నిక్‌కు ప్రైవేటుగా వెళ్లే అవకాశం ఉండేది కాని మొన్న మార్చి నుండి గవర్నమెంటు ఆ పద్ధతిని తీసివేశారు. ఇది అభివృద్ధి చర్య కాదని నేను అభిప్రాయ పడుతున్నాను. విశాఖ పట్టణంలో కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు అనేకం వున్నాయి వీటివల్ల అక్కడ జనాభా పెరిగింది. కేంద్ర ప్రభుత్వ ఎక్స్ట్రా ఎయిడ్ లేకపోతే ఆ బర్డెన్‌కు తట్టుకోవడం కష్టం అందుకు కేంద్రం కనీసం 4,5 కోట్లు అయినా ఇవ్వాలి. తిరుపతి దేవస్థానం వారు తిరుపతి మునిసిపాలిటీకి అలా ఇస్తున్నారు కనుక కేంద్ర ప్రభుత్వం నుండి విశాఖపట్టణం మునిసిపాలిటికి కనీసం 4,5 కోట్లు అయినా ఎయిడ్ వచ్చేట్లు ప్రయత్నించాలని కోరుతున్నాను.

స్లమ్ విషయం చూస్తే ఇది విశాఖపట్టణంలో ప్రైవేటు ఆస్తులమీదనే ఎక్కువగా వుంటున్నది. ప్రైవేటు భూములపైవున్న స్లమ్‌పై మునిసిపాలిటి ఖర్చు పెట్టటానికి వీలులేదు. అందువల్ల లైట్లుగాని, ట్యాప్స్‌గాని ప్రొవైడ్ చేయడంలేదు. 1956 లో స్లమ్ ఇంప్రూవ్ మెంట్ యాక్టు వచ్చినా ఇంతవరకూ నోటిఫై చేయలేదు. వాటిని ఇప్పటికైనా నోటిఫై చేసి పట్టాలకు ఇవ్వాలి. ప్రతి గ్రామానికి లైట్ సౌకర్యం కలుగచేస్తామన్నారు. ప్రైవేటు ఓనర్స్‌కు ఎందుకు ఇస్తున్నారని కొందరు అడుగున్నారు. ప్రభుత్వంవద్ద ఆర్థికస్తోమత లేనప్పుడు ప్రజ లఅవసరాలు

తీర్చటానికి ప్రైవేటు సంస్థల ద్వారా, ప్రైవేటు వ్యక్తుల ద్వారా ఆ అవకాశం కల్పిస్తే తప్పేమిటని అడుగుతున్నాను. పల్లెటూరిలో ఒక స్త్రీని అర్జెంటుగా హాస్పిటల్ లో చేర్చాలంటే రవాణా సౌకర్యం వుండాలా అక్కరలేదా? ముందుగా మన అవసరాలు తీరే మార్గం ఆలోచించాలి. డబ్బు వున్నప్పుడే వాటిని నేషనలైజ్ చేసుకోవచ్చు. మనరాష్ట్రంలో 6500 గ్రామాలకు రోడ్లు లేవన్నారు, ఒకటి రెండు సంవత్సరాలలో ఆ కొరత తీర్చటానికి ప్రభుత్వం పూనుకోవాలని కోరుతున్నాను. విద్యావసతులు కూడా ఎక్కువ చేయాలి. ఎక్కువ కాలేజీలు ఓపెన్ చేయాలి. ప్రైవేటు వ్యక్తులు ముందుకు వస్తే వారికి సహాయపడాలి. వైద్య సౌకర్యాలు చాలా ముఖ్యం ఇంగ్లండులో మాదిరి హెల్త్ ఇన్స్యూరెన్స్ తీసుకురావాలి, ఇప్పుడు త్రిటయర్ సిస్టం పెడుతున్నారు, దీనివల్ల పేద ప్రజలు నష్టపడకుండా చూడాలి. హెల్త్ ఇన్స్యూరెన్స్ ప్రవేశ పెడితే ప్రతి డాక్టరుకు ఉద్యోగం ఇవ్వటానికి అవకాశం వుంటుంది. ప్రైవేటు ప్రాక్టీసుకల డాక్టర్లు సరిగా హాస్పిటల్స్ లో పనిచేయని పరిస్థితులువున్నాయి. వారు వున్నస్థలాలనుండి కదలమంటారు. ఇలా ఇంగ్లండులో లేదు. మనది మొదట బానిన దేశం కనుక, దొరలు పరిపాలించారు కనుక వారి సౌకర్యం కోసం ప్రైవేటు ప్రాక్టీసు ఇక్కడ ప్రవేశపెట్టారు. ఒక్క డాక్టర్లు తప్ప మిగిలినవారికి అలాంటి అవకాశం లేదు కదా. ఇంజనీరు ప్రైవేటుగా చేయటానికి వీలులేదు. కదా. డాక్టర్లు ప్రైవేటు ప్రాక్టీసును రద్దు చేయటానికి ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతున్నదో అర్థం కావడం లేదు. మనకు ఆరవ ప్రణాళికలో 4 వేల కోట్లు కావాలని అంటున్నాము. కేంద్రం 2 వేల కోట్లు ఇస్తామంటున్నది. కేంద్రం సవతి నడక నడుస్తున్నదని మనం చూస్తూ వూరుకోకుండా వారు ఎంత ఇచ్చినా తీసుకొని మనప్లాను ప్రకారం మనం వెళ్ళాలి, విశాఖపట్టణానికి పోలవరం బ్యారేజ్ ప్రాణం, స్టీల్ ప్లాంటు ప్రాణం. డబ్బులేదని వాటిని అట్లాగే వుంచకుండా బిల్లాను పట్టుకొని ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి పనులు చేయించాలి. మన అవసరాలు తీర్చుకోవాలి, తరువాత కావాలంటే నేషనలైజ్ చేయవచ్చు. మనకు స్కిల్ లేదని కాదు, పాలసీస్ లేదని కాదు. అన్నీ వున్నాయి, కాని హ్యూమన్ ఫైలూర్ వల్ల, మనుష్యులు సరిగా పని చేయకపోవడం వల్ల, పేట్రియాటిజం, సిన్సియారిటి లేకపోవడం వల్ల ప్రొగ్రెస్ నెమ్మదిగా వుంది. కనుక ప్రభుత్వం మన రాష్ట్రాన్ని సర్వతోముఖాభి వృద్ధికై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్):—అధ్యక్షా, ప్రస్తుతం ఆర్థిక శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన యాన్యువల్ ఫైనాన్సియల్ స్టేటుమెంటు వివ 11-50 a.m.
రాల్లోకి పోకుండా స్థూలంగా ఒక ముఖ్య విషయం మనవిచేస్తాను. మన రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ రాజ్య స్థాపనే ధ్యేయంగా పెట్టుకొని యీ బడ్జెటరీ ఎలొకే షన్సుకు కొత్త ఓరియంటేషను యిచ్చే వుద్దేశముతో చాలా ఆమూలాగ్రంగా పున: పరిశీలన చేసి 74 కోట్ల లోటు బడ్జెటుతో మనకు సమర్పించింది. వివిధ రంగాలలో మనము అభివృద్ధిని సాధించే కార్యక్రమాలను చేపట్టిన మాట నిజమే ప్రస్తుతం

యీ బడ్జెటులో ఒక ప్రత్యేక మైనటువంటి కొంగొ్రత్త పోకడ వ్యక్తమవుతున్నది చదువుకున్న నిరుద్యోగులకు జీవనభృతి కల్పించే సత్సంకల్పముతో రాష్ట్ర ప్రభుత్వము దాదాపు రెండు కోట్లు స్పెషల్ ట్రైనింగు ప్రోగ్రాంకు కేటాయించింది. దానిని సెల్ఫ్ ఎంప్లాయిమెంటు ప్రోగ్రాం అంటున్నారు. కాని ఆచరణలో ఎంతవరకు మనము యీ కార్యక్రమాన్ని జయప్రదం చేయగలుగుతాము ? మన సంకల్పం సిద్ధిస్తుందనే ఆశ మాత్రం కనబడడం లేదు. మనము నిరుద్యోగులలో ఆశలు ఎక్కువగా రేకెత్తించాము. రెండు కోట్లు గాదు. అయిదు కోట్లు ఖర్చు పెట్టడానికి సిద్ధముగా వున్నట్లు యిటీవల ముఖ్యమంత్రిగారు ప్రకటన చేశారు. మొన్న మహబూబ్ నగర్ లో జిల్లా కలక్టర్ ఉత్సాహముతో ట్రేనింగు కార్యక్రమం చేపట్టే సంకల్పముతో దాదాపు జిల్లాలో రిజిస్టరు కాబడినటువంటి అనెంప్లాయిడ్ మెట్రిక్యులేట్సును రెండు వేల వరకు పిలిచారు. వారు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. కాని వారికి దానిలో ఎందుకో నిరుత్సాహము కలిగిందో రెస్పాన్స్ యివ్వకుండా వెళ్ళిపోయారు. ఈ విషయములో చిన్న విజ్ఞప్తి చేయవలసి వుంది. ఇనిస్టిట్యూషనల్ సపోర్టు పేరుతో యీ ప్రోగ్రాం టేకప్ చేస్తున్నాం. మార్జిన్ మనీ ప్రభుత్వం నుండి చెల్లించే ఏర్పాటు చేస్తే వారికి ట్రైనింగు ఇచ్చి ఆ ట్రేడులో సెటిల్ అయ్యేదానికి అవకాశం కల్పిస్తామంటున్నారు. ఇన్స్టిట్యూషనల్ అసిస్టెన్స్ ప్రోగ్రాం అన్నప్పుడు కమర్షియల్ బ్యాంకుల సహాయం పొందవలసి వుంటుంది. కాని నేషనల్ బ్యాంకులు, కమర్షియల్ బ్యాంకులు అవలంభిస్తున్న నిరుత్సాహ వైఖరి మనకు తెలుసు. బ్యాంకులు నుండి లోన్సు పొందే గ్యారంటీ లేకపోతే ఏ ట్రేడు టేకప్ చేయాలన్నా సాధ్యం కాదు ఈ విషయములో నాకు డౌట్సు వున్నవి. సెల్ఫ్ ఎంప్లాయిమెంటు ప్రోగ్రాం ఎక్స్ పెరిమెంటల్ గా టేకప్ చేసినా కష్టమనే భావం ఏర్పడుతున్నది. దానికి మారుగా ప్రభుత్వం కేటాయించిన యీ పెద్ద మొత్తాన్ని ఇంకా కొన్ని ట్రేడ్సులో ట్రైనింగు యిచ్చేదానికి టెక్నికల్ యినిస్టిట్యూట్సును పెంచి, సీట్సును పెంచేదానికి వుపయోగిస్తే సమంజసంగా ఉండేది.

పోతే వ్యవసాయ రంగములో నేటికి మనము 1975-76 స్థాయికి చేరుకోలేదని బడ్జెటులో స్పష్టం చేయబడింది. కాని గత సంవత్సరం ప్రకృతి భీభత్సం వల్ల సర్కారు జిల్లాలలో ఆవహించిన పంటల నష్టాన్ని భర్తీ చేసుకోడానికి చాలా వరకు ప్రయత్నాలు జరుగుతున్నాయనేది హర్షదాయకం. అయితే భారత దేశములో ఇండియన్ ఎకనామిక్స్ చదువుకున్నప్పుడు నేర్చుకున్న పాఠాలను పునశ్చరణ చేయవలసివస్తున్నది. Indian agriculture is a gambling ఇప్పటికీ యిది గ్యాంబ్లింగ్ గా వుండిపోతే యింత ద్రవ్యం ఖర్చు పెట్టినా అభివృద్ధిని సాధించలేదని అపప్రద వుండిపోతుంది. ఈ పరిస్థితులలో అగ్రికల్చర్ డిపార్టుమెంటువారికి ఇన్నికోట్ల రూపాయలు కేటాయించి అగ్రికల్చర్ సెక్టరులో డెవలప్ మెంటును సాధించాలని బాధ్యత అప్పజెప్పితే యీనాడు ఏమి జరిగింది ? బ్లాకు, తాలూకా, జిల్లా రాష్ట్ర స్థాయిలో యినెఫిషియంటుగా నిర్వహించబడుతున్నదని అర్థం చేసుకోవాలి. పర్ ఫార్మెన్స్ సైడ్ ప్రాపర్ గా చెక్ చేయడంలేదు. కోట్లరూపాయలు

వెచ్చించినా లాభంలేదు. ప్రాక్టికల్‌గా రిజల్ట్సు చూడవలసి వుంటుంది. రిజల్టును, చూడకపోతే అభివృద్ధిని సాధించలేము. అభివృద్ధి ఫలితాలను అనుభవించలేము. ఈనాడు అగ్రికల్చర్, యిరిగేషను సైడ్ బై సైడ్ ప్రొసీడ్ కావలసివుంటుంది. ఇరిగేషను డెవలప్‌మెంటు కొరకు బ్రహ్మాండమైన ప్రాజక్టులను చేపట్టి మైనరు యిరిగేషను, మేజరు యిరిగేషను, మీడియం యిరిగేషను ప్రాజక్టులు నిర్మాణం చేస్తున్నాము. లిఫ్టు యిరిగేషను ప్రోగ్రాం టేకప్ చేసి మన రాష్ట్రములో నీటి వనరులను అభివృద్ధి పరచుకునే కార్యక్రమం సాగుతున్నది. ఈ అభివృద్ధి ప్రాపరుగా లేదు. బ్యాలెన్స్‌డ్ డెవలప్‌మెంటు సాధించడంలేదు. బచావతు కమిటీవారు కృష్ణా నదీ జలాల విషయములో స్పష్టంగా పరిష్కారం చేయడానికి ఎవార్డు ద్వారా మనకు ఆదేశాలు యిచ్చారు. పరిష్కరించారు కూడ. ఎవార్డును శిరసావహించాము. బచావతు కమిటీవారు యిచ్చిన ఎవార్డు ప్రకారము మహబూబ్‌నగర్ జిల్లా తెలంగాణా ప్రాంతములో పూర్తిగా వెనుకబడిన ప్రాంతం. అందుకని 18 టి యం సి ఎఫ్ టి వాటరు కృష్ణానది మిగులు నీరును మహబూబ్‌నగరు జిల్లాలోని జూరాల ప్రాజక్టు నిర్మాణం కొరకు వినియోగించుకోడానికి అవకాశం యిచ్చారు. జూరాల ప్రాజక్టు టేకప్ చేయడానికి క్లియరెన్సు వచ్చింది రాష్ట్ర ప్రభుత్వం యిన్వెస్టిగేట్ చేయించింది. ఇన్వెస్టిగేషను టేకప్ చేశారుగాని నేటివరకు డీటేల్డు ఎస్టిమేట్ ఫిగర్సును ప్లానింగు కమీషనుకు పంపించలేదు. ఎగ్జిక్యూషన్ స్టేజికి రాలేదు. రాయలసీమ వైపు నుండి కృష్ణా వాటరు కావాలని కోరుతున్నారు. ఈకోరికను తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం వుద్దేశముతో వుందని తెలుస్తున్నది. కాని ఏది ముందు ఏది తరువాత అనేది అర్థం చేసుకోవాలి. వెంటనే జూరాల ప్రాజక్టు నిర్మాణం కొరకు స్పష్టమైన అవగాహనతో కార్యక్రమం చేపట్టాలి. ప్రాక్టికల్ షేప్ యిచ్చే కార్యక్రమం చేయాలి.

ఇక మహబూబ్‌నగరులో డ్రింకింగ్ వాటరు విషయం మనవిచేయాలి. స్వాతంత్ర్యం వచ్చి 31 సంవత్సరాలు అయినా నీటి కొరతను తీర్చడానికి ప్రయత్నాలు చేస్తున్నాం. ఆ ప్రయత్నాలు ఫలప్రదం కావడంలేదు. పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చాలి. మంచినీటి వసతి కల్పించాలన్నప్పుడు క్రమమైన పద్ధతి అవలంభించి కార్యక్రమం పూర్తి చేయాలి. కోట్ల డబ్బు మనం వృధాగా ఖర్చుచేసాము. మనం టేకప్ చేసినటువంటి డ్రింకింగు వాటరు వెల్సు చాలా వరకు ఫెయిల్ అయినాయి, ఉప్పు నీరు వచ్చి చెడిపోయాయి, బండలు వచ్చి చెడిపోయాయి. ఈ లోపభూయిష్టమైన కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వంవారు బోర్ వెల్సు ప్రోగ్రాం టేకప్ చేసారు. ఇదికూడా చాలా వరకు జయప్రదం కావడంలేదు. ఈ బోర్ వెల్సు టేకప్ చేసినచోట పంప్స్ ఇన్‌స్టాల్ చేస్తున్నారు. అవి చెడిపోతున్నాయి. దానిని రిపేరు చేసిన మూడవ రోజున మళ్లీ చెడిపోతున్నాయి. అందుబాటులో ఉండడంలేదు. మీరు బోర్ వెల్సు కార్యక్రమాన్ని చేపట్టి దానిమీద డబ్బు వినియోగిస్తే చివరకు ఫలితం ఏమౌతుంది ? ఈ సమస్యను కూడా పరిష్కరించలేరు. ప్రభుత్వం ఫెయిల్ అవుతున్నది. పబ్లిక్ ఫండ్సు దుర్వినియోగం చేసిన పేరు మనకు వస్తున్నది. ఇండస్ట్రీస్‌కు ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టాలనే నిర్ణయానికి వచ్చాము. కాని రూరల్

సెక్టారులో ఇండస్ట్రీస్ స్థాపించడానికి స్పష్టమైన కార్యక్రమం ఉన్నట్లు కనిపించడం లేదు. ఈనాడు ఈ బడ్జెటులో రూరల్ ఇండస్ట్రీస్‌ను డెవలప్ చేయడానికి ప్రభుత్వము వారు ఆకాంక్ష కనబరిచారు కాని సరైన రీతిగా డబ్బు కేటాయించలేదు. ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ అనేది చాలా పెద్ద పరిశ్రమ. ఇది బృహత్తరమైన కార్యక్రమము. ఇతర రాష్ట్రాలలో ఈ ఖాదీ అండ్ విలేజి ఇండస్ట్రీస్‌ను చాలా బ్రహ్మాండంగా డెవలప్ చేస్తున్నారు. మన రాష్ట్రంలో కూడా ప్రతి గ్రామ పంచాయతీని ఒక యూనిట్‌గా తీసుకొని అక్కడక్కడ విలేజి ఇండస్ట్రీస్ కాంప్లెక్సును మనం బిల్డప్ చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం వారు ఉదారంగా ఖాదీ అండ్ విలేజి ఇండస్ట్రీస్ బోర్డుకు అదనంగా నిధులు సమకూర్చాలి. మన రాష్ట్రంలో ఈ రూరల్ ఇండస్ట్రీస్ ప్రోగ్రాం టేకప్ చేయడానికి మంత్రిగారు చాలా ఉత్సాహంగా ముందుకు వస్తున్నారు. కాబట్టి వారికి కేటాయింపు ఎక్కువ చేయాలని మనవిచేస్తున్నాను. అప్పుడే ఈ కార్యక్రమం జయప్రదం అవుతుంది.

ఆర్ అండ్ బి గురించి కూడా నేనుకొంత మనవి చేయాలనుకొంటున్నాను. నేడు గ్రామీణ ప్రాంతాలలో కమ్యూనికేషన్సు డెవలప్ చేయడానికి విరివిగా నిధులు కేటాయించారు. అది ఎంతవరకు జయప్రదం అవుతుంది? మీరు ఇచ్చిన డబ్బు కొత్తగా రోడ్డు నిర్మాణం చేయడానికా లేక ఇంతవరకు చేబట్టి వదలిన స్పిల్ ఓవర్ వర్క్సు పూర్తి చేయడానికా? ఆ స్పిల్ ఓవర్ వర్క్సుకు ఈ డబ్బు చాలదని మనవి చేస్తున్నాను. ముందు ఈ కార్యక్రమం చేబట్టి ఆ తరువాత కొత్త రోడ్లు వేయడానికి పూనుకుంటే బాగుంటుంది. మన గ్రామీణ ప్రాంతాలలో పంచాయతీ సమితులలో టేకప్ చేసిన రోడ్లు ఎర్త్ వర్క్ జరిగి సి. డి. వర్క్సు పూర్తిగా భ్రష్టు పడిపోతున్నాయి. లక్షలాది డబ్బు మునిగిపోతున్నది.
12.00 noon వాటిని పూర్తి చేయడానికి ఈ డబ్బు ఉపయోగిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

రోడ్డు ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటుకు ప్రత్యేకమైన ప్రాధాన్యత లభించింది. గ్రామాలలో బస్ సర్వీసులను అదనంగా ఏర్పాటు చేస్తున్నాము. ప్రయాణీకులకు సౌకర్యం కల్పించాలనేటటువంటి సంకల్పం మంచిదే. రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌కు ఎంత దుస్థితి పట్టిందో చెప్పడానికి వీలులేదు. ఆర్.టి.సి. మేనేజిమెంటు చాలా ఇనిఫిషియంటు మేనేజిమెంటు అని నేను ఛార్జి చేస్తున్నాను. ఈనాడు ఆర్.టి.సి. వారు నడుపుతున్న బస్‌లలోని రద్దీని చూస్తే చాలా విపరీతంగా ఉంటున్నది. చట్టరీత్యా బస్‌లలో సీట్ల కన్నా మించి పాసింజర్సు ప్రయాణం చేయడం తప్పు అని నిర్ణయించినప్పటికీ దానిని ఉల్లంఘిస్తున్నారు. ఇప్పుడున్న బస్‌లు చాలడం లేదు. ఇప్పుడున్న బస్‌లన్నీ పురాతన బస్‌లు. వాటిని కూడా సకాలంలో సక్రమంగా నడిపించడం లేదు. బస్ స్టాపులలో పాసింజర్సు నానా యాతనలు అనుభవిస్తున్నారు. నేను కూడా బస్‌లలో ప్రయాణం చేసి ఆ కష్టాలను అనుభవిస్తున్నాను కనుక నాకు తెలుసు. గ్రామీణ ప్రాంతాలకు ఈ బస్ రూట్సు పొడిగించి గ్రామీణ ప్రజలకు ప్రయాణ వసతి కల్పించాలి అంటుంటే మొదట ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసుకోవాలి. ఈ

మేనేజిమెంటు యొక్క ఎఫిషియన్సీని ఇంప్రూవ్ చేయాలి. స్లోగన్సుగా వాడుకుంటే చివరకు అప్రతిష్టపాలు కావలసివస్తుందని మనవి చేస్తున్నాను.

ఈనాడు మనం శరవేగంతో ఎలక్ట్రిసిటీ అభివృద్ధిని సాధిస్తున్నాము. చాలా గణనీయమైన అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం సాధించింది. దానిని యుటిలైజు చేసుకొని గ్రామీణ ప్రాంతాలను ఎలక్ట్రిఫికేషను చేయడం లేదు. క్లస్టర్ ప్రోగ్రాములు, ఇతర ప్రోగ్రాముల పేరుతో గ్రామాలను చేబట్టాము. కాని దురదృష్టవశాత్తు ఈనాడు గ్రామాలలో మీరు నిర్ణయించినటువంటి లక్ష్యం నెరవేర లేదు. మీరు అనుకున్న కాలపరిమితిలో ఎలక్ట్రిఫికేషను కాకపోవడంచేత సిబ్బందికి పని లేకుండా ఉన్నారు మీ దగ్గర ఎల్. టి. కండక్టర్సు లేవు. వాటి విషయంలో విద్యుత్ శాఖామాత్యులు ఒక స్పష్టమైన ప్రకటన చేస్తే బాగుంటుంది. దీనిమీద ఒక పాలసీ స్టేట్ మెంటు అవసరం. ఆ కండక్టర్సు లేక పోవడంచేత చాలామంది బాధ పడుతున్నారు. మెటీరియల్స్ సప్లయి లేని కారణం చేత ఈ బాధలు పడవలసి వస్తున్నది. ఈ కండక్టర్సు కొరత ఉందని మంత్రిగారు అంటున్నారు. కాబట్టి ఆ కొరతను తీర్చే మార్గం ఆలోచించాలని మనవి చేస్తున్నాను లేకపోతే మన ప్రోగ్రాం డిస్ లొకేట్ అయిపోతుందని మనవి చేస్తున్నాను.

ఇప్పుడు ప్రభుత్వానికి రావలసిన బకాయిలు వసూలు చేస్తే కొంత లోటు బడ్జెటు భర్తీ అవుతుందని అంటున్నారు. మిగిలిన లోటును టాక్సేషను ద్వారా భర్తీ చేసుకోవలసి వస్తుంది. కాబట్టి అగ్రికల్చర్ సెక్టారుతో-సన్నకారు రైతుల మీద, మధ్యతరగతి రైతులమీద పన్నుల భారం పడే ప్రమాదం లేదని శ్రీ రాజారాంగారు హామీ ఇవ్వాలని కోరుతూ తమరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి. చిన్న మల్లయ్య (ఇ దుర్తి) :— అధ్యక్షా, మన అర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెట్ లోని అంకెలు చూస్తే అంకెల గారడీ లాగ కనిపిస్తున్నది. ఇంతవరకు ఇందిరాగాంధీ పేరుతో అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల, వెనుకబడిన తరగతుల, కూలీల అభివృద్ధికి కొన్ని కోట్ల రూపాయల లెక్క చూపించారు. దానిని గురించి ఒక మాట చెప్పాలి. సమాజ పురోభివృద్ధికి ప్రవేశపెట్టిన ఈ బడ్జెటు లక్ష్యాలు చూస్తే ఆ విధంగా ఏమీ కనిపించడం లేదు. మనిషికి ప్రధానంగా కావలసిన కూడు, గుడ్డ, నీడ, ఆరోగ్యం. దాదాపు 30 సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం పరిపాలిస్తున్నప్పటికి మానవునికి కావలసిన కనీసావసరాలను పూర్తిచేసే పరిస్థితులలో లేదని మనవి చేస్తున్నాను.

ఎందుకంటే ఒక్కమాటతో చెప్పాలి అంటే ఇంత పెద్ద బడ్జెట్టులో దాదాపు 40 రోజులు చర్చించి ఆమోదించవలసిన బడ్జెట్టు అంతా చూస్తే దీనిలో కనీస వేతనాల పరిస్థితిని ఏమైనా మెరుగు పరచడానికి ఆలోచించించా అని చూస్తే ఏమీ లేదు. ఎక్కడవేసిన గొంగళి అక్కడే ఉన్నది. ఈ కనీస వేతనం పొందేవాడు ఎవరు ? [illegible]న కూలి లేదా వ్యవసాయ కార్మికుడు. గతంలో ఉన్న కనీస వేతనాలు చాల తక్కువగాలో ఉంటే, ఆ తక్కువలో ఉన్నటువంటి వేతనాలు అమలు చేయడానికి

తీసుకున్నటువంటి చర్యలు లోపభూయిష్టముగా ఉన్న చర్యలకు ఏమైనా కాస్తో కూస్తో మెరుగులు పెట్టిన పరిస్థితి ఈ బడ్జెటులో ఏమైనా కళ్ళబడుతుందా అంటే అటువంటిది ఏమీ లేదు. ఈ కనీస వేతనాలను అమలు చేయడానికి జిల్లాకు ఒక్క లేబరు ఎన్‌ఫోర్సుమెంటు ఆఫీసరుని పెడితే వారు ఏమి ఇంప్లిమెంటు చేశారో, సమితులకు ఇచ్చిన బాధ్యతలు ఎట్లా పూర్తి అయినాయో, తిరిగి ఎంత మందికి మనం ఇప్పించ గలిగినాము అని ఏమి చెప్పలేదు. ఈ ప్రభుత్వం ఇదివరకు చేసినదానిని గురించి చెప్పడమే గాని రేపు దీనిమీద దీనిని గురించి ఏమైనా చర్యలు తీసుకుంటున్నాము అని చెప్పే పరిస్థితి ఏమీ కనిపించడంలేదు. కనీసం నూటికి 40 మందిగా ఉండి, పాలేరులు, దిన కూలీలుగా ఉండి, రోడ్డు పనేవాడిగా కార్మికుడిగా ఉండి నానా అవస్థలు పడుతున్న వ్యవసాయ దిన కూలీల గురించినటువంటి ప్రసక్తి లేనప్పుడు నూటికి 40 శాతము ఉన్న ఆ కార్మికుల శ్రేయస్సును చూసే పరిస్థితే లేనప్పుడు ఎన్ని కోట్లు ఏ పరిస్థితిలో ఇస్తున్నాము ఇదివారికి ఏమైనా ఉపయోగ పడుతుందా అని చూస్తే అటువంటిది ఏమీ లేదు.

ఈ లేబరు ఎన్‌ఫోర్స్‌మెంటు కాకుండా ఇంకొకటి ఉంది, ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి. అది కూడా చూద్దాము. ఒది ఎంత దుబారా, ఎంత అన్యాయము, ఎంత దుర్మార్గం జరుగుతోంది అంటే అది చెప్పలేము. ఎవరైనా హెచ్.ఎస్.సి. యో ఇంటరుమీడియటో పాస్ అయి, లక్షలాది కోట్లాది మంది వెళ్ళి పేర్లు నమోదు చేసుకున్నా, వారిపరిస్థితి ఎట్లా ఉంది.ఈ నాడు ప్రభుత్వం లక్షమంది నిరుద్యోగులను ఉద్యోగులుగా చేస్తాము అంటున్నారు. కాని ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిలలో జరుగుతున్న పరిస్థితి ఏమిటి ? బ్యాక్‌వర్డు వెనుకబడిన కులాలవారి పరిస్థితి ఎట్లా ఉంది. 1969లో వారి పేర్లు నమోదు అయి ఉంటే తరువాత 75 లోను, 76 లోను నమోదుచేసుకున్న వారికి ముందు ఇస్తారు. 1969లో నమోదుచేసుకున్న వారికన్న 75 లోను 76 లోను చేసుకున్నవారు అప్పాయింట్ అవడం చూస్తే ఎంత ఘోరము ఎంత అన్యాయము.

12.10 p.m. ఈనాడు ప్రభుత్వ భూముల పంపకం విషయం చూస్తే 30 సంవత్సరాల నుంచి ప్రభుత్వం మిగులు భూములు, ప్రభుత్వ భూములు, ఇళ్ళ స్థలాలు ఇస్తామని చెబుతూ వారిని మభ్యపెడుతూ ఆశపెడుతూ ఉన్నామేగాని మీకు ఇది ఇస్తాము అది ఇస్తాము అని అనడమేగాని ఏమీ లేదు. ఎంతో చొరవతో ధైర్యముతో వెనుకబడి కార్యక్రమం చేయించుకుంటే తప్ప స్థలాలు దొరకలేదు. మిగులు భూముల పరిస్థితి చూస్తే చాల ఆశ్చర్యం. నేను ఈ సందర్భంలో చెప్పాలి. కోర్టులో కేసు వేసి, 18 ఏళ్ళ లోపు అతనికి 18 ఏళ్ళకు పైన వున్నాయని తప్పు అభూస్వామి ఆ కామందు ఆ భూమిని కాజేస్తున్నాడని రిట్ వేస్తే రెండున్నర సంవత్సరాలు అయినా దాని విచారణ ఇంతవరకు పూర్తి కాలేదు. అట్లా కోర్టులలో వున్న భూములను, ఇతర భూములను అన్నిటిని లెక్కలు పెడితే ఎన్నాళ్ళు అయినా ఇది పూర్తి అయి ఆ పేదలకు దక్కుతుందా అనేటటువంటి నిరాశాజనకమైన వాతావరణమే కనబడుతూ వుందికాని ఈ ప్రభుత్వమైనా దానిని పకడ్బందీ కార్యక్రమాన్ని తీసుకొని అమలు చేయడానికి తగు చర్యలు తీసుకునే పరిస్థితిలో దానిని యంత్రాంగాన్ని నడిపించే మార్గం ఈ బడ్జెటులో కళ్ళబడడంలేదు. ఇప్పుడే అచ్చన్నగారు

మనవిచేశారు, వెనుకబడిన కులాలవారియొక్క పరిస్థితి గురించి. వెనుకబడిన కులాలు అంటే మిగతా చాకలి, కమ్మరి, కుమ్మరి ఇవి అన్నీ వున్నాయి. వాళ్ళ గురించి మన ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా అంటే బ్యాంకులలో అప్పులు ఇప్పించడం అదీ ఏమైనా చేస్తుందేమోగాని ఆ విధానాన్ని, తిరిగి తిరిగి కాళ్ళు అరిగి అప్పులు దొరకక పెట్టిన దరఖాస్తులకు 10, 20, 30 నష్టం పెట్టి అప్పులకు పోయి అప్పులు తెచ్చుకొని అప్పులు కూడా చెల్లించుకునే పరిస్థితిలో కాలం గడుపుతున్న ఈ బ్యాక్ వర్డు కులాల పరిస్థితిని అధ్వాన్నం అయిన పరిస్థితిని మనం ఏమాత్రం పరిశీలించిన పాపాన పోయినట్లు ఈ బడ్జెటులో కనబడడంలేదు.

గీత కార్మికులయొక్క పరిస్థితి ఎంత ఘోరము, ఎంత కష్టతరము. నిజంగా ఈనాడు ఈ ప్రభుత్వానికి ఎంత కఠినమైన గుండెలున్నాయో ఎట్లా ఆలోచిస్తున్నది అనేదానికి ఇది ఒక మచ్చుతునక చాలు. దాదాపు మన ప్రభుత్వానికి 108 కోట్ల రూపాయలు మద్యపానం పేరుతో డబ్బు వస్తుంది. ఇంత డబ్బు ఇస్తున్నటువంటి వాడు ఆయన చెమటను ధారపోసి ఆ చెమటను నీరుచేసి ఈ ప్రభుత్వానికి యింత తెస్తున్నాడు. సరే అందులో ఏదో కల్తీ కలిపో మన్ను కలిపో అనండి, ఎందుకు ఆ కల్తీ కలుపుతున్నారు? ఎందుకు కల్పుతున్నాడా, ఈ ప్రభుత్వము యందు కతతో. ఆ బ్యాక్ వర్డు కులాలయొక్క పరిస్థితి ఏమాత్రం పట్టించుకోని పరిస్థితిలో వేలముపాట వేయడంవల్ల. వేలము పాటలో ఎవరో ముఠాదార్లు, దోపిడిదార్లు వచ్చి పాడినందువల్ల, ఆ పాడినవారికి మునాఫా చెల్లించలేక, ఈ పాటలో పాడిన డబ్బును చెల్లించలేక తిరిగి ఏదోవిధంగా పరోక్షమైన పరిస్థితులకు మరి ఇంకోవిధమైన నకిలీ కార్యక్రమానికి పూనుకోవలసిన పరిస్థితి మన ద్వారానే ఇంకో పద్ధతి చేయించే పరిస్థితి ఏర్పడుతూ ఉంది. 30 సంవత్సరాలు అయినా ఈ నాటికి కూడా వాడి వృత్తిని వాడిని చేసుకోనివ్వాలి అనేది ఈ ప్రభుత్వం ఆలోచించలేకపోయింది. 25 వేల మంది జనాభా ఉన్నటువంటి ప్రాంతంలో సొసైటీలు ఇవ్వమని, ఎందుకు ఇవ్వరు? ఎందుకంటే వారు గీసుకొని తీసుకోలేరు. మన ప్రభుత్వానికి ఇది సాధ్యము కాదా? వెనుకబడిన కులాలను ఉద్ధరించాలి అని అనుకుంటే వారికి ఒక కార్పొరేషను పెట్టి వాళ్ళకు లారీలు ఇచ్చి సరిఅయిన అజమాయిషీ చేయించి ఆ వచ్చిన లాభాలను అక్కడ ఉండే గీత కారులకు చెల్లించే అధికారం మనకు లేదా? కాదు ఇది అంకెలతో గారడి చేసి తమ యొక్క రాజ్యాంగ కాలము గడుపుకుందాము అనే వ్యవహారం కనబడుతూ ఉంది. అది గాక వృత్తిని వేలము వేయడము అంటే అది ఎటువంటిదో ఆలోచించండి. వృత్తి తల్లిలాంటిది. ఆ తల్లిలాంటి వృత్తిని బజారులో పెట్టి వేలము పెట్టినారు. ప్రభుత్వానికి ఇచ్చున్నగారు అన్నట్టు ఎంత సిగ్గు చేటు అయిన విషయమో ఆలోచించండి. ఒక వృత్తిని వేలము వేయడము అంటే ఆలోచించవలసిన విషయం. వాడు బ్రతుకుతున్నాడు, వాడు బ్రతుకుతూ మన ప్రభుత్వానికి కాష్టో కూష్టో డబ్బు ఇస్తున్నాడు. అది వేలము వేసి వాళ్ళకు అన్యాయం చేయడం అంటే, పెట్టుబడిదార్ల చేతుల్లో పెట్టడం అంటే దోపిడిదార్ల చేతుల్లో పడుతున్నాడు అంటే అది మన చేతుల్లో మనం చేస్తున్నాము అనడానికి ఆస్కారము ఉందా లేదా ఆలోచించండి. ఈ వృత్తుల పెట్టమీద పెత్తనాలి అనే ఆలోచన ఒకటి వచ్చింది. ...

ఎందుకు పెంచుతున్నారు ? రైతులకు ఇవ్వాలి. రైతులకు నష్టము వస్తుంది మేము కూడా రైతులకు ఇచ్చేదానిమీద వ్యతిరేకులము కాము. రైతుకు ఇచ్చేది ఒక వైపు అడ్డ పన్ను ఇవ్వాలి రెండో వైపు, చెట్టు పన్ను ఇవ్వాలి మూడవ వైపు హాత్యమాలిక్ అని మరో పన్ను ఇవ్వాలి. ఏమి పన్నులు ? ఈ ప్రజాపాలనలో పన్నులే పన్నులు. పన్నులు లేనటువంటివి ఏదైనా ఉందా అని ఆలోచించవలసిన అవసరం ఉంది. చెట్టుమీద పన్ను, మొక్కమీద పన్ను, బయట ఏదైనా అమ్ము కుంటే పన్ను, ఏదైనా కలిపితే ప్రాసిక్యూషను ఎన్ని ఇబ్బందులు పాలు, ఎన్ని ఇక్కట్ల పాలు చేస్తున్నారు ? చెట్టుమీద దారి విధానంలో పెట్టుబడిదార్లు ఏలాగైతే జలగలలాగ రక్తాన్ని త్రాగుతాడు. ప్రభుత్వం కూడా అదే విధంగా గీత కార్మి కుడిపట్ల ప్రవర్తిస్తున్నది. వేలము పాట రద్దు చేయాలి. చెట్టుకి పన్ను వేరే వేస్తారు. ఇవి అన్నీ వేసినా చెట్టుకి రక్షణ ఉందా ? చెట్టుకి రక్షణ లేదు. ఇంత శ్రమపడి చమట ఓడ్చి చమటను నీరు చేసుకొని ప్రభుత్వాన్ని పోషిస్తూ వాడు బ్రతుకుతున్న వాడిపైన ఈ విధమైన పన్నులు ప్రాసిక్యూషనులు ఎంత దౌర్భాగ్యమైనటువంటి పరిస్థితి జరుగుతూ ఉంది అంటే, ఇంకా మీరు వెనుకబడిన కులాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నాము అంటే దానిని గమనాలో తెలియడంలెదు. ఇవి వెనుకబడిన కులా లకు ప్రాతినిధ్యంవహించే ప్రభుత్వం అయితే ఈ వేలము పాట ఎందుకు ? డబ్బే ప్రధానమా ? వారి జీవన పరిస్థితులను మెరుగు చేయడమా : పేదవారి యొక్క జీవన పరిస్థితులను మెరుగు చేయడం అనే దానిని మీరు ఆలోచించడంలెదు. వేలము పాటను రద్దు చేయాలి. అన్నన్నగారు చెప్పినట్లు, ఈనాడు వాస్తవంగా, వాడు మనిషి కాడా ? రక్తాన్ని మనకు ధారపోయడం లేదా, ప్రభుత్వం అడిగినమటుకు ఇవ్వడం లేదా ? అవి ఇచ్చినా వాడికి సరిఅయిన సౌకర్యాలు ఉన్నాయా ? వారి జీవన పరిస్థితులు మెరుగు చేయాలనే ఉద్దేశం ఏమైన మన ప్రభుత్వానికి ఉంటే ఈ కార్యక్రమాలు ఎందుకు చేయకూడదు ? ఇప్పుడే మనం ఆర్డరు ఎందుకు ఇవ్వ కూడదు ? వేలము పాట రద్దు. ఎవరైతే వృత్తి చేసుకుంటున్నారో ఆ వృత్తిమీద వారు బ్రతకాలి, ఆ వృత్తిమీద ప్రభుత్వానికి ఇంత మాత్రం ఇవ్వండి. మీరు బ్రత కండి, మీకు కావలసిన సౌకర్యాలు ఇస్తాము, కార్పొరేషను ఏర్పాటు చేస్తాము అని ఇది అంతా చెప్పండి. పైగా ఈ మధ్య కేంద్రం మద్యనిషేధం అనే పేరుతో ఆంధ్ర రాష్ట్రంలో ఒక విధమైన మద్యనిషేధాన్ని తీసుకురావడానికి సారాయి కల్లు దుకాణాల యొక్క బోర్డుల నిషేధం అని, చెట్లమీద పెంచాలి, ప్రాసిక్యూ షనులు చేసి, దీనిని మటుమాయం చేసే పరిస్థితులను చేస్తున్నారు. ఆలోచించి ఏదైనా దీనికి ఒక మార్గం చూడవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

12.20 p.m. రెండున్నర ఎకరాల వారికి, 5 ఎకరాల వారికి, అంతకన్నా ఎక్కువ వారికి కూడా మీరు మాఫీ చేసినా అభ్యంతరం లేదు కాని, ఇటువంటి వారికి, ఎంత చెడిపోయినా, తుఫాను వచ్చినా, ఎంత నష్టపోయినా, ఒక చెట్టుమాకు ఇవ్వండి, కనీసం దానికి కట్టబడే డబ్బు మాకు ఇవ్వండి అంటే ఇవ్వడానికి నిరాక రిస్తున్నారు. తుదకు వారు చేయిజారి, కాలుజారి చెట్టునుంచి పడి ప్రాణం కోల్పో యినా ఏదో వెయ్యో 15 వందలో అని ప్రకటించారు. కాని మన లెక్కలుచూస్తే చచ్చిపోయిన వారి సంఖ్య కూడా మన దగ్గర లేదు. వాడు మనకు రక్తం ధార

పోశాడు. వాడి కుటుంబాన్ని ఇప్పుడు పోషిద్దాము 5 వేలో 10 వేలో ఇచ్చి అనే కనీస మర్యాద ఉన్నటువంటి పరిస్థితిలో మన ప్రభుత్వం లేదు. అందువల్ల ఈ కార్యక్రమాన్ని ఈ సభలో ఈ బడ్జెట్టులో తప్పక సరిగా అమలు చేయడానికి మన ప్రభుత్వం పూనుకోవాలి. ఇది కార్మికుల విషయం. రైతాంగం పరిస్థితులను గురించి ఒకసారి పరిశీలించండి. వారి పరిస్థితి ఎట్లా ఉంది. ఈ నాడు ఎక్కువ పంటలు పండించారు. ఎక్కువ పంటలు పండిస్తే ఎన్ని అప్పులు తీర్చాడు. పంటలు పండించిన రైతులు యింకా అప్పులు పాలు అవుతున్నాడు అని చెప్పడానికి ధైర్యం సాహసం కూడా వస్తూ వుంది. ఎందుకంటే ధరలు లేవు. ధరలు లేనందువల్ల వాడు పెట్టినటువంటి పెట్టుబడులు రావడము లేదు. నానా భీభత్సం పాలవుతున్నారు. రైతుకు గిట్టుబాటు ధర యిచ్చే పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఎందుకు పని చేయకూడదు. పోనీ రైతుకు సరైన వసతులు కలిగిస్తున్నదా? ఆ వసతులు ఎలాంటివి అంటే ఋణాలు యిస్తాము అంటున్నారు. ఎస్.ఎఫ్.డి ఎ. ఋణాలు ఇచ్చారు. కానీ అవి ఎక్కడికి పోతున్నవో, ఎవరికి పోతున్నవో పరిశీలించకపోతే మనం ఇచ్చేది అంతా వరదలోకి పోతున్నది. అవి స్మాల్ ఫార్మర్సుకు ఎవరికి చెందడం లేదు. 29 వందల రూ. ల ఇంజను 4 వేల రూ. లకు ఫార్మరుకు దొరుకుతున్నది. ఈ వచ్చే 13 వందలు, 14 వందలు ఇంజన్ కంపెనీవారికి కొంత, మధ్య దళారలకు కొంత ఈ ముగ్గురూ మూడు భాగాలుగా పంచుకుంటున్నారు. బ్యాంకులలో ఉండే యజమానులు, మధ్యన వుండేవారు కుమ్మక్కయి పంచుకుంటున్నారేగాని స్మాల్ ఫార్మరుకు చెందడంలేదు. కరంటు పరిస్థితి అభివృద్ధి అయింది నిజమే. ఒక బావికి కరంటు కావాలంటే 5 వందలు, 6 వందలు లంచం యివ్వకపోతే మంజూరు కావడంలేదు. దీనిని పరిశీలించి సరైన మార్గం ఏర్పాటు చేయకపోతే ప్రయోజనం లేదు. కరంటు అభివృద్ధి బాగానే వుంది. కానీ పన్నుల విధానం చూస్తే పన్నులు పెరుగుతున్నాయి. ఇంత బాధపడుతున్న రైతుకు ఫ్యాక్టరీ యజమానికి పోటిపెట్టి చూస్తే ఫ్యాక్టరీ యజమానికి 4 పైసలు వుంటే రైతుకు 16 పైసలు 12 పైసలు వుండడం అంటే ఎంతో ఘోరం. రైతు దేశానికి వెన్నెముక అంటున్నాము. అన్నదాత అంటున్నాము. ఆ అన్నదాత అయిన రైతును పూసబొక్క విరగకొట్టే పద్ధతిలో చేస్తున్నాము. అప్పు కావాలని ఆఫీసులకు వెళితే లంచం, అవినీతి, దుర్మార్గం ఎదురవుతున్నాయి. స్మాల్ ఫార్మర్సును దేవుడు కనికరించినా పూజారి కనికరించనట్లుగా వున్నది. ప్రభుత్వం స్మాల్ ఫార్మర్సుకు డబ్బు యిస్తే మధ్య దళారులు కాజేసుకుపోతున్నారు. మనకు ఎంత బడ్జెటు వున్నా అవి ప్రజలకు చేరకపోతె బడ్జటు పుస్తకాలలోనే వుంటుంది గాని దానివల్ల దేశం ఎంత అభివృద్ధి అవుతుందో గౌరవసభ్యులు, అధికార పక్షం వారు ఆలోచించాలి. మేము ప్రతిపక్షంలో వున్నాము. మేము చెప్పేదంతా డప్పులు మొరిగిన కుక్కల్లాగా అయిపోకూడదు. ఈ రైతులకు కార్మికులకు, కూలీలకు వస్తున్న పరిస్థితి ఇంకా ఎంతోకాలం మన్నించడానికి వీలులేదు అన్నది రుజువు అవుతున్నది. ప్రజలు ఎన్నో ప్రభుత్వాలను మారుస్తున్నారు. ఎంతోమందిని దించి వేస్తున్నారు. రైతులు, కూలీలయెడల ఈనాడు సక్రమమైన పద్ధతిలో వ్యవహరించి వలసియున్నది. రైతులకు నీటి వనరుల పరిస్థితికూడా అధ్వాన్నంగానే వుంది.

కరీంనగర్ జిల్లానుంచి ఖమ్మంకు నీరు పోతున్నదిగాని కరీంనగరు జిల్లాలో కరీంనగరు తాలూకాలో కొన్ని ప్రాంతాలకు, హుజూరాబాద్ తాలూకాకు నీరు దొరకడం లేదు. అక్కడి ప్రాజెక్టులుకూడా లేవు. ప్రాజెక్టులు చూపిస్తే డబ్బు లేదని ప్రభుత్వం సాకు వెదుకుతున్నది ఆ ప్రాజెక్టులు పూర్తిచేసి లేదా 2, 3 మైళ్ళు యీ లోయరు మానేరునుంచి నీరు లిఫ్టు యిచ్చి, లేదా చెరువులకు నీరు పంపే పథకమైనా సృష్టించి రైతాంగాన్ని కాపాడాలి. వంద రూ. లు ఒక్కొక్క నీటి పారుదలపైన ఒక ఎకరానికి వేస్తున్నారు. ఎస్. ఎఫ్. సి. బ్యాంకు ఆదేశం ప్రకారం, ప్రపంచ బ్యాంకు ఆదేశం ప్రకారం మళ్ళీ డబ్బు పెంచే పద్ధతి మన ప్రభుత్వం కూడా అంగీకరిస్తున్నదని తెలుస్తున్నది, వాళ్ళకు లోనై తప్పకుండా ప్రభుత్వం పెంచే పరిస్థితికి దారి తీస్తున్నది. పన్నులు చేసే విధానానికి అంగీకరిస్తాము గానీ చాలా గందరగోళం పరిస్థితి ఉంది. ఆరోగ్యం గురించి, విద్య గురించి ఇంకా అనేక ప్రధానమైన విషయాల గురించి మాట్లాడవలసి ఉంది. నేను 16, 17 ప్రశ్నలు పంపిస్తే ఒక్క ప్రశ్న కూడా రావడం లేదు. హైదరాబాదు జిల్లాను వేరు చేశారు. అక్కడి రైతాంగం పరిస్థితులు మెరుగై వారు డెవలప్ కావడానికి వీలవుతుంది. అదే పద్ధతిలో మా జిల్లాలో మహాదేవపూర్ అడవులలో ఒక తాలూకా చేయాలి. హుస్నాబాదు వెనుకబడిన బ్లాకు. దానిని తాలూకా చేయాలని విజ్ఞప్తి చేశాము. డెవలప్‌మెంటు చేయడానికి 10 బ్లాకులు ఇచ్చారు. 11 వదిగా మా బ్లాకు కూడా డెవలప్ చేయడానికి చేర్చాలని మనవి చేస్తున్నాను.

శ్రీ వడ్డే రంగారావు (బందరు) :—అధ్యక్షా, నేను బడ్జెటు మీద జరుగుతున్నటువంటి ఈ చర్చలో ముఖ్యంగా 30 సంవత్సరాలు మనం పరిపాలన చేసిన తరువాత దేశం ఏ స్వరూపం దాల్చింది అనే విషయాన్ని పెద్దలు అందరూ గమనించాలి మానవుడు మానవుడుగా తన స్థాయి పెంచుకొని దేశంలో స్వతంత్ర వ్యక్తిగా జీవించడానికి కావలసిన సౌకర్యాలు మనం ఏమన్నా కల్పిస్తున్నామా ? ఈ బడ్జెటువల్ల మానవుడి నైతిక స్థాయి పెరిగిందా లేక జారి పోయిందా ? ఇప్పుడు ఉన్నటువంటి పేద ప్రజానీకానికి, బలహీన వర్గాలకు, హరిజనులకు అనేక రూపాలలో ప్రత్యేకంగా వారికి వొరగబెడుతున్నట్లు చాలా కొత్త పదాలు కలిపాము. ఏ పేద ప్రజలని చెబుతున్నామో, ఏ హరిజనుడని చెబుతున్నామో, బేక్‌వర్డు కేస్టు అని చెబుతున్నామో అటువంటి ప్రజానీకానికి వాడు సంపాదించుకున్న సొమ్ము ఇంటికి పట్టుకు పోవడానికి సరైన వాతావరణాన్ని ఈ దేశంలో సృష్టించామా ? ఒక ప్రక్క ఒక రూపాయి చేతిలో పెట్టి రెండో ప్రక్కనుంచి ఆ రూపాయి ఇంటికి వెళ్ళకుండా తీసుకుంటున్నామా అనేది చూడాలి. అటువంటి సౌకర్యం ఈ బడ్జెటులో ఆర్థికమంత్రి కల్పించారా ? కల్పించ లేదు. పై పెచ్చు మనం ఏమి చేస్తున్నాం? ఈ పేదవారు తమ స్థాయిని పెంచుకోకుండా దిగజార్చేందుకు వారు ఇంకా అథఃపతనం అవడానికి మన ప్లాను, మన ఆలోచన, మన పథక నిరూపిస్తున్నది. ఇది మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇప్పుడు రిజావాలు ఉన్నాడు. కూలివాడు ఉన్నాడు. వాడు పొయిం[డ్రానికి 5 రు. లు గానీ 10 రూ. లు గానీ సంపాదిస్తే

ఇంటికి వెళ్ళే లోపల వాడికి ఎన్ని ఆహ్వానాలు వస్తున్నాయో గమనించండి. ఒక ప్రక్క లాటరీ ఆహ్వానిస్తుంది. ఒక ప్రక్క క్లబ్బులు ఆహ్వానిస్తున్నాయి. ఒక ప్రక్క త్రాగుడు దుకాణాలు ఆహ్వానిస్తున్నాయి. వాడు ఇంటికి వెళ్ళే లోపల తప్పతాగి అన్నా వెళుతున్నాడు, క్లబ్బుకు వెళ్ళి సంపాదన పోగొట్టుకొని వెళుతున్నాడు. ఎలా బాగు చేస్తారు అతన్ని? అప్పు ఇచ్చి బాగు చేస్తారా? ఇళ్లస్థలమిచ్చి బాగు చేస్తారా? లేదా కుంట భూమి ఇచ్చి బాగుచేస్తారా? అసలు మీరు ఎట్లా బాగుచేస్తారు అనేది పెద్దలు ఆలోచించాలి. ముప్పయి సంవత్సరాలు మనము పరిపాలించిన 12-30 p.m. తరువాత కూడా ఈ రోజున రేప్ కేసులు, అనేక దొంగతనాలు అనే ఖూనీ కేసులు ఈ దేశములో జరుగుతున్నాయి. ఎందుకు జరుగుతున్నాయి అన్న ఆలోచన ఎవరూ చేయడం లేదు. పోలీసులు ఏమను తీసుకున్నారు, లేదా, అక్కడ ఏమి జరిగింది ఏ కులము అన్నదే మనము చర్చిస్తున్నాము. అసలు ఏందుకు జరుగుతున్నాయి అన్న దాని గురించి ఎవరూ ఆలోచించడం లేదు. 30 సంవత్సరాలు మనము పరిపాలన చేశాక కూడా ఈనాడు ఎవడో ఇంటిలోకి వచ్చి ఆడవారినో, పిల్లలనో, చెరిస్తే, అత్యాచారాలు చేస్తూ ఉంటే మనము ఎందుకు జరుగుతున్నది గమనించడం లేదు. దీనికి మూల కారణము ఏమిటి అన్న ఆలోచన వస్తే మనము వెంటనే వీటిని అరికట్టలేక పోవచ్చు. కనీసం ఆలోచన అయినా వచ్చినదా అని అడుగుతున్నాను. ఆ ఆలోచన ఈ ప్రభుత్వానికి రాలేదని నేను అనుకుంటున్నాను. ఆ ఆలోచన ఇప్పటి ప్రభుత్వానికే కాదు. ఇంతకు ముందు ఉన్న ప్రభుత్వాలకు కూడా రాలేదు అని మనవి చేస్తున్నాను. కొత్త ప్రభుత్వము వస్తే ఏమయినా వస్తుందేమో కాని ఈ ప్రభుత్వానికి మాత్రము లేదని కూడా మనవి చేస్తున్నాను. ఇవి ఎందుకు కలుగుతున్నాయంటే దేశంలో నైతిక స్థాయి దిగజారిపోతోంది. త్రాగుడు మీద, సారా మీద, కల్లు మీద ఏవయితే మనిషి యొక్క నైతిక స్థాయి దిగజారుస్తాయో ఏవయితే మనిషి యొక్క పతనానికి దారి తీస్తాయో, ఏవయితే మనిషిని సర్వ నాశనమే చేస్తాయో వాటి మీద వచ్చే సొమ్ముతో పరిపాలన చేస్తున్నామంటే ఇంతకంటే చెప్పవలసింది ఏమి ఉంది. ఇంతకంటె విచారకరమైనటువంటిది ఏమి ఉంది? అందువల్ల మనిషి నైతిక స్థాయిని పెంచడానికి మనము మార్గాన్ని అన్వేషణ చేయాలి. అప్పుడు మార్గము సక్రమమైనది దొరుకుతుంది. క్లబ్బులోకి వెళ్ళి డబ్బు పెట్టి జూదమాడి పోగొట్టుకొన్న వాడు ఏమి చేస్తాడు? ఏ ఇంటిలోనో జొరబడి ఎవరి మెడలో త్రాడో, నగలో దొంగలించుకు పోవడం ప్రారంభిస్తాడు. అలాగే తప్ప తాగిన వాడు రోడ్డు మీద పోతూ పిల్ల కనబడితే మీద పడడానికి ప్రయత్నము చేస్తాడు. వీటన్నిటిని మీరు అరికట్టకుండా పోలీసులు అక్కడ ఇది చేశారు, అది చేశారు అంటే ఉపయోగమేమీ లేదు. అందువల్ల పెద్దలందరు ముందు మౌలికంగా మార్పులు తెచ్చి దేశములో నైతిక స్థాయి పెంచడం కోసము ఆలోచన చేయాలి. అంతేకాని కల్లు మీద, సారా మీద వచ్చే డబ్బుతో రాజ్యము చేయాలి అనుకుంటే ఇంతకంటె నీచము మరొకటి ఉండదని నేను ఇంకొకసారి మనవి చేస్తున్నాను, మరొక విషయము, తమకందరికి తెలిసినదే

చెప్పదలచుకొన్నాను. హైదరాబాదు, విశాఖపట్టణము, విజయవాడ, కర్నూలు మొదలైన పట్టణాలలో ఉన్న క్లబ్బుల చరిత్ర ఏమిటి? ఈ క్లబ్బులను ఎందుకు అరికట్టలేక పోతున్నారు? మా పట్టణములో ఒక పోలీసు స్టేషనుకు ఆనెస్టు ఎస్. ఐ. ఉన్నాడు. ఆ ప్రాంతములో ఒక్క క్లబ్బు కూడా లేదు. ఒక చిన్న విషయము తమ దృష్టికి తెస్తున్నాను. తమరు ఆలోచన చేయండి. ఏదో మాట్లాడడం ప్రతివాడు మాట్లాడుతాడు, ప్రతి వాడి మాటలోని మంచిని పరిపాలకులు అవగాహన చేసుకోవాలి అది చాలా ముఖ్యమని మనవి చేస్తున్నాను. ఒక ఎస్. ఐ. తమ ఆనెస్టుమేన్ అవడం వల్ల తన ఏరియాలో క్లబ్బులు లేకుండా చేసినప్పుడు తక్కిమా చోట్ల అలా ఎందుకు జరగడం లేదు దీని వల్ల మనకు డైరక్టుగా తెలుస్తున్నది ఏమిటంటే తతిమా ఆఫీసర్సుకు తెలిసే ఈ క్లబ్బులు నడుస్తున్నాయి అన్న మాట, దీనికి ఒక శాసనము కావాలా, ఎవరయినా మీకు చెప్పాలా, ఇవి మీకు అర్థము కాదా? ఇది మీరు ఆలోచన చేయండి నైతిక స్థాయి పెరగడం లేదు. సారా మీద వచ్చే డబ్బుతో రాజ్యము చేయడం వల్లే ఇవి జరుగుతున్నాయి దీనిని ఖండించడమే నా ఉద్దేశము ఇక్కడ. ఇది చాలా అవసరం. ఇది దేశములో నైతిక స్థాయి పెరగనందు వల్లే జరుగుతోందని నా అభిప్రాయము. ఎవడైనా సరే తాను సంపాదించినది ఇంటికి తీసుకుపోయి భార్యాబిడ్డల కోసము ఖర్చుపెట్టుకొని కూర్చొని ఆలోచన చేస్తే వాడికి తెలుస్తుంది. ఆ ఆలోచనకే మీరు ఛాన్సు ఇవ్వడం లేదు. తప్పత్రాగి ఇంటికి పోయి పడుకోని తెల్లారగానే మరల డ్యూటికి చేరుకోవాలి. ఈ లోపల భార్య ఏమయిపోయింది, బిడ్డలు ఏమయిపోయారు అన్న ఆలోచన వాడికి రావడానికి మీరు ఛాన్సు ఇవ్వడం లేదు. అటువంటి నైతిక స్థాయిని పెంచడానికి పాటుపడని రాజ్యాన్ని ఏలడానికి అర్హత లేదని కూడా నేను మనవి చేస్తున్నాను. ఇంత వరకు దేశములో నైతిక స్థాయి గురించి మాట్లాడాను. ఇప్పుడు మన అవసరాలు ఏమిటి అన్న దాని గురించి మాట్లాడతాను.

ఉప్పెన ప్రాంతమైన కృష్ణా జిల్లా మసులిపట్నం వాడిని నేను. నేను అసెంబ్లీకి కొత్తవాడిని. నాకు తెలిసినంత వరకు ఈ బడ్జెటు చాలా అసంతృప్తిగా తోస్తున్నది. ఎందువల్లనంటే అసెంబ్లీలో కూడ ముఖ్యమంత్రిగారు రెండు వేల గృహాలు నిర్మిస్తామని చెప్పారు. అయితే ప్రభుత్వము ఈ బాధ్యతను తనకు తానుగా తీసుకోవడం లేదు. ఎలా నిర్మిస్తారు అంటే ఎవరయినా బైట నుంచి ధర్మదాతలు వస్తే, వారు కొంత భాగము సొమ్ము ఇస్తే ప్రభుత్వము వారు మరి కొంత భాగము ఇచ్చి ఇళ్లు ఏర్పాటు చేయడము అన్నది ప్రారంభించారు. ఇది చాలా అన్యాయం, అక్రమం అని నేను మనవి చేస్తున్నాను. ఇప్పుడు ఎక్కడయితే ఈ తుఫాను వచ్చి, వేల ప్రజానీకం చనిపోయి, మిగిలిన వారు ఇళ్లు లేక ఉండడానికి ఏమీ లేక, ఆస్తి లేక అనేక బాధలు వారు అనుభవిస్తుంటే ప్రభుత్వము వారు తనకు తానుగా బాధ్యత తీసుకొనక ఎవరైనా దాతలు సహాయము ఇస్తే పుచ్చుకొని తన బాధ్యత వదలి వేసి ముందుకు వచ్చిన వారికి కొంత సహాయము చేసి వారికి ఇచ్చి వారిని ఇళ్లు కట్టమని చెప్పడం అన్యాయమని మనవి చేస్తున్నాను. దానివల్ల ఏమి జరుగుతున్నదంటే అక్కడ వీ

స్థలము ఏ విధంగా ఉపయోగించాలి అక్కడి వారి అవసరాలకు ఇళ్లు ఏ విధంగా ఉండాలి అనేటటువంటి నిర్ణయము చేసుకోకుండా వారి విధానంగా డబ్బు వారు ఖర్చు పెట్టి చేయడం అన్నది సక్రమమైన మార్గంగా నడవడం లేదని మీరందరికి నేను మనవి చేస్తున్నాను. అదే విధముగా అక్కడ రైతులు ఉన్నారు. రైతులంటే నాలుగు సంవత్సరాల నుంచి మా ప్రాంతములో వారికి ఏ గిద్దెడు గింజలు ఆదాయము వచ్చిన పాపాన పోలేదు. మొట్టమొదట ఒకసారి ఉప్పెన గాలి వచ్చింది; రెండవసారి మరి ఉప్పెన గాలి వచ్చింది. దాని తరువాత దోమపోటు వచ్చింది; తరువాత ఉప్పెన వచ్చింది. మరం ఇప్పుడు వరదలు వచ్చాయి. ఈ అయిదు సంవత్సరాల నుంచి ఇలాగే సాగుతోంది. ఇంతవరకు అక్కడి రైతులు గిద్దెడు గింజలు పండించిన పాపాన పోలేదు. వారు అప్పుల మీద అప్పులు తెచ్చి తమ ఆస్తి, భార్యా బిడ్డలను అమ్ముకున్నా బైటపడే స్థితిలో లేదు. అటువంటి రైతులకు మన ప్రభుత్వము ఏ విధమైన సహాయము చేయడానికి ఆలోచన చేసింది, ఏమి సహాయము ఇచ్చింది అన్నది ఈ బడ్జెటులో దానికి ఏమయినా ప్రొవిజన్ ఉన్నదా అంటే ఏమిలేదు. వారు మరల రేపు ఉప్పెన గాలి వస్తే రక్షింపబడేలా చూడడానికి ఏమి చేయాలి అన్న దానికి మన గవర్నమెంటు వారి ప్లాను ఏమిటి? నేను వారికేమీ ఉచితముగా ఇవ్వమని చెప్పడం లేదు. వారికి ఏ విధమైన సహాయము చేస్తున్నారు ? వారు గృహాలు నిర్మించుకోడానికి ఏమి ఏర్పాట్లు చేస్తున్నారు ? దాని గురించి ఏ విధమైనది ఈ బడ్జెటులో లేదని మనవి చేస్తున్నాను. అందుకు ఆర్థిక మంత్రిగారు ఈ ఉప్పెన ప్రాంతములో వున్న రైతులకు గృహాలు నిర్మించుకోడానికి దీర్ఘకాలిక రూపములో తిరిగి చెల్లించేలా ఒక్కొక్కరికి 10 వేల రూపాయలు తక్కువ కాకుండా అప్పు ఇచ్చేలా నిర్ణయము తీసుకోవాలని కోరుతున్నాను. తిరిగి ఉప్పెన వస్తే సర్వ నాశనము కాకుండా అక్కడి వారు గృహాలు నిర్మించుకోడానికి ఒక ప్లాను ప్రత్యేకంగా తయారు చేయాలని కూడా నేను మనవి చేస్తున్నాను.

బలహీనవర్గాల గురించి అందరు పెద్దగా చెప్పారు. నేను బలహీన వర్గాలకు 12-40 p. m.
చెందిన వాడిని కాకపోయినా వారి మధ్య ఉన్నవాడిని. నేను కొన్ని పాయింట్స్ చెపుతున్నాను. మనం 10 ఏళ్ళ నుంచి స్థలాలు యిస్తున్నాము. ఏ ప్రతినిధి అయినా, ఏ మంత్రి అయినా నా వెంట వస్తే చూపుతాను. స్థలాలు విడగొట్టాము. పొలాలకు డబ్బు యిచ్చాము. వారికి స్వాధీనం కాలేదు. అన్ని మాగాణి భూములు యిచ్చాము. మెరక చేయడానికి అతని తరం కాదు. ఇప్పుడు కాదు, ఎప్పుడూ చేయలేదు. 10 ఏళ్ళ నుండి రాళ్లు వేసి విడగొట్టిన భూములు అలాగే వున్నాయి. వాటిలో ప్రవేశించరు. బలహీన వర్గాలకు సహాయము చేస్తామని చెపుతున్నారు. కాదనడం లేదు. కాని సహాయం కాదు. సర్వనాశనం. ఎకరం రూ. 80 వేలు చేసే భూమిని తీసుకొని రైతు పండించుకోడానికి వీలు లేకుండా చేశారు. భూమిని విడగొట్టారు. రాళ్ళు వేశారు. 5 ఏళ్ళు, 6 ఏళ్ళు, 7 ఏళ్ళు అయింది. భూమిలో ప్రవేశించలేదు. పల్లపు భూమి మెరక చేయడానికి వీలు కాదు. కార్మికుడికి ఉపయోగపడలేదు. పంటకు కాకుండా పోయింది. ఏమి చేశాము. దేశంలో అరాచకం. పెరిగాము.

ఈ గవర్నమెంటుతో నాకు 40 ఏళ్ళుగా సంబంధం వున్నది. కాంగ్రెస్ కార్యకర్తగా పనిచేసి శరీరం అంతా తూట్లు పడ్డవాడిని ఈ కాంగ్రెస్ పరిపాలనలో. ఎంత మేరకు డబ్బు వున్నదో ఆ మేరకు ప్రభుత్వం చేసే కార్యక్రమం నిర్మాణయుతంగా ఉండాలి. ఎంత భూమి యిస్తారో అంత భూమి మొక్క చేసుకోడానికి వీలు చేయించాలి. ఎంతవరకు యిస్తారో అంతవరకు స్వాధీన పడేటట్లుగా ఉపయోగపడేటట్లుగా చేయండి. ప్రచారం కోసం చేయకండి. ఈ దేశం మనది. ఎవరికోసం ప్రచారం చేయడం? మీరు చెప్పే మాటకు, చేసే పనికి ఒకదానికొకటి సంబంధం ఉండాలి. నిర్మాణయుతంగా పని చేయకపోతే దేశం ఎప్పుడూ యిలాగే వుంటుంది. దారిద్ర్యం పోదు. ముందుకు పోయే మార్గం నిర్మాణయుతంగా ఎంతవరకు చేయగలుగుతామో అంతవరకు చేసి క్రొత్త పనిలో ప్రవేశిస్తే యిప్పటికి చాలవరకు జరిగి వుండేది, బాగా ఉండేది. ఒకరికొకరు పోటీ పడి విధానాన్ని మార్పులు చేసుకుంటూ గాంటవేసుకుంటూ పోతున్నారు. బలహీన వర్గాలు తాగుడు వల్ల సర్వనాశనం అవుతున్నారు. అనేక అనారోగ్యాలకు లోను అవుతున్నారు. ఇళ్ళ స్థలాలు యిస్తున్నారు. ఆ స్థలాన్ని మేరకు చేయడానికి కొంత మొత్తం యివ్వండి. కొంత మెరకు చేసి తాటాకు గుడిసె వేసుకోడానికి వీలు ఉంటుంది. నా పొలంలో గుడిసె వేసుకొన్నాడని ఆ రైతు సంతృప్తి పడతాడు. పంపిణీ విధానం. బియ్యము, గోధుమలు, ఉప్పెన వచ్చిన ప్రాంతంలో మూడు నెలల క్రిందట ముగించవలసిన పంపకం యిప్పటివరకు కాలేదు. ఒక కోటా నాలుగు రోజులు, అయిదు రోజులలో యివ్వవలసిన కార్యక్రమం ఆరు నెలలు అయింది. ఇంతవరకు ప్రారంభం కాలేదు. మనం ఎక్కడ ఉన్నామో, ఎక్కడకు ప్రయాణం చేస్తున్నామో ఆలోచన చేయండి. మద్రాసు గవర్నమెంట్‌లో అందరం కలిసి ఉన్నాము, ఎంత దేశమో చూడండి. మద్రాసు వున్నది కర్ణాటక వున్నది, కేరళ వున్నది, ఆంధ్ర వున్నది. ఈ నాలుగు రాష్ట్రాలు కలిసి వున్నప్పుడు 10 మంది మంత్రులు ఉండేవారు. ఇవ్వాళ ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం విడిపోయింది. మన రాష్ట్రంలో 30 మంది మంత్రులు పరిపాలన చేసేటప్పుడు నాకేమీ అభ్యంతరం లేదు కాని ఈ 30 మంది మంత్రులు రాష్ట్రాన్ని భాగాలుగా విడగొట్టుకొని అక్కడ 10 రోజులు మకాము పెట్టుకొని ఒక సమస్య తీసుకొని ప్రాక్టికల్‌గా నడవడానికి ప్రయత్నం చేస్తే ఎంత డబ్బు ఖర్చు అయినా, ఎంతమంది మంత్రులు వున్నా అభ్యంతరం లేదు. 10 మంది మంత్రులు ఉండి పరిపాలించినప్పుడు దేశ స్థితి ఎట్లా ఉన్నదో రాష్ట్రం విడిపోయి 30 మంది మంత్రులు వున్నా అట్లాగే వున్నది. అంతకన్న అధ్వాన్నంగా వున్నది. మంత్రులుగా వచ్చారు. వారి కార్యక్రమం ఏమిటి? అది కూడ తీసుకోమని మనవి చేస్తున్నాను.

ఆర్. అండ్ బి. శాఖామాత్యులు యిక్కడ ఉన్నారు. ఆర్. అండ్ బి. శాఖామాత్యులు కూడ ఈ సమస్యను ఆలకించాలని మనవి చేస్తున్నాను. ఉప్పెన వచ్చిన మా ప్రాంతంలో రోడ్లు వేస్తామని చెప్పారు. ఒక చిన్న విషయం చెప్తాను, మన యంత్రాంగం ఎలా ఉన్నదో? మన ప్రభుత్వ యంత్రాంగం మన దేశంలో సక్రమమైన పద్ధతిలో పని చేస్తున్నదా లేదా అనేది మొట్టమొదట మనం

తీసుకోవలసిన విషయం. మన యంత్రాంగమును సక్రమమైన మార్గంలో పని చేయించగలిగితే ఉన్న డబ్బు చాలు, ఈ దేశాన్ని బాగు చేయడానికి. వేరే డబ్బు అక్కరలేదు. చైనా దేశం సంగతి తీసుకోండి. ఇప్పుడిప్పుడే యితర దేశాలతో మాట్లాడుతోంది. చైనా రాజ్యంలోకి వచ్చిన తరువాత ఏ రాజ్యం నుంచి కూడ రూపాయి అప్పు తీసుకోలేదు. కాని చైనా కంటె యిప్పుడు బాగా ఉన్న రాజ్యం యింకొకటి లేదు. మనం మొత్తం ప్రపంచంలో యిచ్చిన వాడి దగ్గరల్లా తీసుకొన్నా మన దరిద్రం తీరడం లేదు. ఒక్క సీరియస్ సమస్య తీరలేదు.

(Mr. Deputy Speaker in the Chair)

23 కిలో మీటర్ల రోడ్డు గురించి చెపుతాను. 25 లక్షల రూపాయలు యిచ్చారు. ఉప్పెన వచ్చి సర్వనాశనం అయిపోయింది. చనుమోలు వెంకట్రావుగారు ఉండగా ఉప్పెన రాకముందు ప్రారంభించారు. జి. ఒ. పాస్ అయింది. రోడ్డువేయడానికి ఒప్పుకొన్నారు. తరువాత ఉప్పెన వచ్చింది ఎమర్జెన్సి క్రింద తొందరగా గవర్నమెంట్ డబ్బుపాస్ చేసినా తిరిగి పని ప్రారంభించడానికి మూడు నెలలు శ్రమ చేశాము. మండుటెండలో ఆడ మగ అందరు కలసి 17 వ తారీఖున ఊరేగింపు చేశాము తరువాత దీని ప్రారంభించారు. 23 కిలో మీటర్ల రోడ్డు 25 లక్షలు రూపాయలు శాంక్షన్ అయిన తరువాత యింత మంది అధికారులు ఉన్న తరువాత ఏమర్జెన్సి ఉన్న ప్రదేశంలో మా యాజిటేషన్ ఏందుకు? ఎందుకు పని ప్రారంభించలేదు. ఎందుకు పని ప్రారంభించలేదన్నది గవర్నమెంట్ దృష్టికి రాలేదు. వస్తే ఏమి చేశారు? తరువాత ప్రారంభించారు. మట్టి ప్రారంభించారు. ఆ పని పూర్తిగా చేయలేదు. మట్టి పని చేయకుండా రోడ్డు వేస్తున్నారు. ఇది అక్రమం అని అధికారులను అడిగితే యిప్పుడు చేస్తే కాదు అన్నారు. అది గవర్నమెంట్ దృష్టికి తీసుకువస్తామని చెప్పాము అనుకోండి. ఇదివరకే గవర్నమెంట్ దృష్టికి తీసుకు వచ్చాము. రోడ్డు పాడుకు టు పడిపోయింది ఆఖరు తరుణంలో పని ప్రారంభం చేస్తారు ఆర్. అండ్ బి వారు. అప్పుడే ఎవరి చెక్ అప్ ఉండదు. అన్యాయమై పోతున్నది. డబ్బు దుర్వినియోగమై పోతున్నది. పని సక్రమ రీతిలో జరగలేదు. దేశాన్ని బాగు చేయాలని పట్టుదల ఉన్నవారు స్వతంగా ఆ ప్రాంతానికిపోయినప్పుడు ఏమి జరుగుతున్నదని ఫీల్డ్ మీదకు పోయి చూడాలి. ఏ ఇంజనీర్ చేతులలో అయితే దేశం బాగు పడాలో ఆ ఇంజనీర్స్ ఈ దేశాన్ని సక్రమైన మార్గంలో నడపడం లేదని చెప్పడమేనా ఉద్దేశ్యం, ఈ దుఃస్థితిని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడమేనా అభిప్రాయం.

భూములు తగాదాలకు సంబంధించి ప్రాక్టికల్‌గా అనుభవంలోకి వచ్చినవే చెవుతున్నాను. అనుభవంలో లేనిది ఏ ఒక్కటి చెప్పినా తమారెప్పుడు చెప్పడానికి తప్పు ఒప్పుకోడానికి సిద్ధంగా ఉన్నాను. భూములు యిస్తామని చెప్పారు. ఒకే భూమి అయిదుగురికి, నలుగురికి, ముగ్గురికి పట్టాలు యిస్యు చేశారు భూమిలో 20 సంవత్సరాల నుంచి కార్మికుడు పని చేసుకుంటూ స్వాధీనంలో ఉంటే అదే భూమిని యింకొకరికి లీజుకు యిచ్చారు. ఇదే భూమిలో నేనే అన్ని సంవత్సరాల నుంచి అంటున్నాను నేను లాండ్ లెస్ పూర్ అని యితను చెప్తున్నాడు. ఇద్దరిని కలిసి పోలీసులు పట్టుకుపోయారు. ఇదేనా జరిపేతీరు? ఇదేనా ధర్మం

ఆలోచన చేయండి. అక్కడ ఏమి జరుగుతున్నది అది తమ దృష్టికి తీసుకురావడం నా వంతు. మనం చేసే ఏ పని అయినా నిర్మాణయుతంగా పద్ధతి ప్రకారంగా జరిగేటట్లుగా మనం తీసుకోవాలి తప్ప టిక్స్ పెట్టుకుంటూ పోవడం మంచిది కాదని మనవి చేస్తున్నాను.

అట్లాగే చిన్న పరిశ్రమల విషయం వున్నది. చిన్న పరిశ్రమలు అంటే— కాటేజ్ ఇండస్ట్రీస్, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్, దేశంలో వీటిని అభివృద్ధి చెయ్యాలని క్రింద నుంచి పైవరకూ చెబుతున్నారు. వీటికి సంబంధించి రెండు మూడు విషయాలు తమ దృష్టికి తీసుకువస్తాను. పట్టణాలలో హాఫ్ హార్స్‌పవర్ తో యీ పరిశ్రమలు పెట్టుకోవడానికి వీలువున్నది. వీటికి పెద్ద భవనాలు అవసరం లేదు. ఏ చిన్న పాకలోనయినా, వసారాలోనయినా సరే పెట్టుకోవచ్చు. ప్రమాదమేమీ వుండదు. ఈ హాఫ్ హార్స్‌పవర్ తో ఎక్కడయినా సరే వీటిని పెట్టుకుని చేసుకోవడానికి పర్మిషన్ యివ్వవలసిందిగా నేను యిదివరలో చాలాసార్లు ప్రభుత్వానికి చెప్పాను. కాని, ప్రభుత్వంవారు ఆ విధంగా చెయ్యడం లేదు, ఎందుకు చేయడములేదో నాకు అర్థం కావడంలేదు. దీనికి పర్మిషన్ కోరవలసిన అవసరం లేకుండా చెయ్యాలి. ఇందులో ప్రమాదమేమీ లేదు. దీనికి పర్మిషన్ కావాలని, యిప్పుడున్న ఆంక్ష ప్రకారం అయితే మునిసిపాలిటీ చుట్టూ ఆరు నెలలు తిరగాలి. లైసెన్సు తరువాత, కరెంటు వారి చుట్టూ తిరగాలి, ఈ చిన్న పరిశ్రమలు పెట్టుకునే వారికి వీరందరి చుట్టూ తిరిగే శక్తి వుండదు, తిరగలేరు కాబట్టి, యీ పరిశ్రమకు మనకు, మన దేశానికి ఒక నమస్కారం పెట్టి విరమించుకుంటున్నారు. కొద్దో గొప్పో ఆశ వున్నప్పటికి, శక్తి వున్నప్పటికి అటువంటివారు కూడా యీ కండిషన్సు అన్నీ చూసి, యీ పరిస్థితులన్నీ చూసి వెనక్కు వెళ్ళిపోతున్నారు. అందుకని, యిప్పటికయినా ప్రభుత్వం యీ హాఫ్ హార్స్‌పవర్ కు ఏమీ ఆంక్ష లేకుండా ఎక్కడయినాసరే, ఎప్పుడయినాసరే వారు పెట్టుకుని, నడుపుకోవడానికి పర్మిషన్ అవసరం లేకుండా నడుపుకోవడానికి అవకాశం కల్పించమని నేను మనవి జేస్తున్నాను. ఇది చాలా చిన్న విషయం. ఈ అవకాశం మీరు కల్పిస్తే చిన్న పట్టణాలలో యిటువంటి చిన్న చిన్న పరిశ్రమలు ఎన్నో రావడానికి, అభివృద్ధి కావడానికి అవకాశం ఏర్పడుతుంది.

12-50 p.m. ఇంక, కరెంటు విషయం, ప్రతి పట్టణంలోనూ ప్రతిరోజూ ఏడు గంటలకు కరెంటు పోతున్నది. అది సరిగ్గా బిజినెస్ టైము, అంతా వ్యాపారాలు చేసుకునే టైము. ఆ టైములోనే కరెంటు పోతుంది. దాని గూర్చి కూడా తగిన శ్రద్ధ తీసుకోమని మనవి జేస్తున్నాను.

అట్లాగే జాయింట్ పట్టాల గురించి వుంది, దీని గురించి పెద్దలు మాట్లాడారు. నాకు కూడా కొన్ని అభిప్రాయాలు వున్నాయి.

అదే విధంగా మరొక విషయం కూడా వుంది. ప్రాక్టికల్ గా అక్కడ ఏమి జరిగిందో మీకు చెబుతాను. బందరు తాలూకాలో గోపవారిపాలెం వద్ద 1958లో 628 ఎకరాలు ఆయకట్టు మంజూరు చేశారు. ఈ రోజుకూ అక్కడ సాగు లేదు, కాల్వ కూడా త్రవ్వారు. వదిలేశారు. వాళ్ళు 20 ఏళ్లబట్టి ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. కాల్వ పూర్తిగా త్రవ్వలేదు, దానికి కావలసిన ఏర్పాటు చెయ్యలేదు.

ఇట్లా వుంది మన పరిపాలన. అందువల్ల, యీ విధంగా కాకుండా, మనం ఏమి చేయతలచుకున్నామో, మనకున్న వనరులను వుపయోగించుకుని, నిర్మాణాత్మకంగా పని చేసుకుంటూ పోతే చాలా త్వరగా దేశం బాగు కావడానికి వీలవుతుందని మనవి జేస్తున్నాను.

తరువాత నా పట్టణానికి సంబంధించి, స్వంత విషయం, చెప్పవలసి వుంది. మచిలీపట్టణం చాలా పురాతనమైన పట్టణం. తమకు తెలుసు, ఆంధ్ర దేశంలో మహామహులయిన ఎందరో పెరిగి పెద్దలయిన పట్టణం మచిలీపట్టణం. ఒకప్పుడు చాలా ప్రఖ్యాతి చెందిన పట్టణం, వోడరేవు కూడా చాలా బాగా నడిచిన పట్టణం. కాని, దానికి నేడు దుస్థితి పట్టింది. చాలా హీన స్థితిలో వున్నది. అందువల్ల నేను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిని కోరేదేమంటే—ఇక్కడ వోడ రేవు వుంది, అనేక కారణాలవలన చెదిరిపోయింది, తిరిగి యిప్పుడిప్పుడే ప్రారంభం అవుతున్నది. 180 లక్షలు శాంక్షన్ చేసినా, అప్పుడొక రెండు లక్షలు, అప్పుడొక మూడు లక్షలు యీ విధంగా యివ్వడం వలన పని పూర్తిగాక, డబ్బు వృధా అవుతున్నది. అలాగాకుండా, దానికి కేటాయించిన డబ్బునంతా ఒక్కసారి యిచ్చి, మరమ్మతు చేస్తే ఆ వోడరేవు కొంత వుపయోగపడుతుందని మీకు మనవి జేసుకుంటున్నాను. అదే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉభయులూ కలిసి అక్కడ ఒక పెద్ద ఇండస్ట్రీని ప్రసాదించవలసిందిగా కూడా నేను కోరుకుంటున్నాను. స్థానికంగా వున్న మేమంతా కూడా దానికి పూర్తి సహకారం యిస్తాము.

దేశంలో అభివృద్ధి వైపు మార్పులు జరగాలంటే మనం చాలా నిర్మాణాత్మకంగా నడవాలి. అదేవిధంగా, సమాజంలో హెచ్చు తగ్గులు యివన్నీ కూడా మనంగా మనం ప్రేరేపించకుండా, రెచ్చగొట్టకుండా మనం నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు తీసుకుని అమలుజరుపుకుంటూ ముందుకుపోతే సమ సమాజం ఏర్పడడానికి వీలవుతుంది. ఒకరిపై ఒకరిని రెచ్చగొట్టి తగాదాలు పెట్టడం కాకుండా, భాగ్యవంతులు మరింత భాగ్యవంతులు, కూలివాడు మరింత హీన స్థితికి దిగిపోయే పరిస్థితి పోయేట్లు నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు తీసుకుని ప్రభుత్వం ముందుకు వెడుతుందని ఆశిస్తూ యింతటితో నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. వి. శేషారెడ్డి (సర్వేపల్లి) :—అధ్యక్షా, ఈ రాష్ట్రానికి సంబంధించిన అనేక ప్రకృతి వైపరీత్యాలను అధిగమించి, నవ సమాజ నిర్మాణానికి, సమసమాజస్థాపనకు అనుగుణంగా యీ బడ్జెట్‌ను ప్రతిపాదించినందుకు ఆర్థిక శాఖామంత్రిగారిని అభినందిస్తున్నాను. ఈ బడ్జెట్‌లో పేద ప్రజలకు, ముఖ్యంగా బలహీనవర్గాలకు, హరిజనులకు, గిరిజనులకు ఎక్కువ కేటాయింపులు చేయడం ముదావహం రు. 1340 లక్షలు యీ పేద ప్రజల నిమిత్తం కేటాయించినందుకు మనం అర్థిక శాఖామంత్రిగారిని అభినందించవలసి వుంటుంది. ఈ సందర్భంలో మత్స్య పారిశ్రామికుల గురించి చెప్పవలసి వుంది. మత్స్య పారిశ్రామికులు ముఖ్యంగా కోస్తా తీర ప్రాంతాలలో నివశిస్తున్నారు. ఈ కోస్తా తీర ప్రాంతాలలో రోడ్డు సౌకర్యం సరిగ్గా లేదు, మత్స్య పారిశ్రామికులు పట్టిన చేపలు

రవాణాకు సరియైన సౌకర్యం లేదు, అంతేగాక, వారు పట్టిన చేపలను అక్కడ నిల్వ చేసుకోవడానికి తగిన కోల్డ్ స్టోరేజ్ సౌకర్యం లేదు. ఈ సౌకర్యం తీర ప్రాంతాలలో ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా తడ నుంచి ఇచ్ఛాపురం వరకూ రోడ్డు నిర్మించాలి. అప్పుడే కోస్తా అభివృద్ధి జరుగుతుంది. ముఖ్యంగా యీ మత్స్య పారిశ్రామికులకు సంబంధించి ప్రపంచ రుణ సహాయం కొద్ది ప్రాంతానికే లభిస్తున్నది. అట్లాగాకుండా, బంగాళాఖాతానికి ప్రక్కనే వున్న మొత్తం తీర ప్రాంతానికి యీ సహాయం అందేటట్లుగా చూడవలసి వుంది. ఇంక, చేనేత పారిశ్రామికులకు సంబంధించి చెప్పవలసి వుంది. ఈనాడు రాష్ట్రంలో వున్న చేనేత పారిశ్రామికులు అందరూ కూడా ఎంతో యిబ్బందికి గురి అవుతున్నారు. పూర్వం ఎన్నడూ లేనివిధంగా, కేంద్రంలో జనతా ప్రభుత్వం వచ్చిన తరువాత యీ చేనేత పారిశ్రామికుల పరిస్థితి అధ్వాన్నం అయిపోయింది. ముఖ్యంగా పట్టీ మార్పు అనే గుడ్డను వారు తయారు చేస్తున్నారు. ఈ గుడ్డ విదేశాలకు ఎగుమతి చేస్తున్నంతవరకూ వారి పరిస్థితి బాగానే వుండేది, కాని యీ సిగ్గుమాలిన కేంద్ర ప్రభుత్వ విధానంవలన యీ చేనేత పారిశ్రామికులకు ఈ నాడు ఏ విధమైన వృత్తి లేకుండా పోయింది. వారు తయారు చేసిన గుడ్డను అమ్మే పరిస్థితి లేకుండా పోయింది; అందువలన, చేనేత పారిశ్రామికులకు సంబంధించి చేసిన కేటాయింపు చాలదు, దేశస్థాయిలో వీరి సమస్యలు ఏ విధంగా వున్నాయో దృష్టిలో పెట్టుకుని వారికి చాలినంత మొత్తాలు కేటాయించవలసి వున్నదని
1-00 p.m. మనవి చేస్తున్నాను. ఎస్ ఎఫ్ డిఏ అనేది రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలోను లేదు. కొన్ని ప్రాంతాలకు మాత్రమే కేటాయించారు. ఇది చాలా అన్యాయమైన విషయం. స్మాల్ ఫార్మర్స్ అనే వారు రాష్ట్రంలో అన్ని చోట్ల ఉంటారు. కొన్ని ప్రాంతాలకే పరిమితం కారు. రాష్ట్రమంతటా ఎస్ ఎఫ్ డిఏ విస్తరింప చేసే కార్యక్రమం తీసుకోవలసిందిగా మనవిచేస్తున్నాను. ఇండ్ల స్థలాలకు బడ్జెట్‌లో పెద్ద కేటాయింపే జరిగింది కాని చదును చేసుకోడానికి ఇచ్చే పెట్టుబడి మొత్తాలు చాలా తక్కువగా ఉన్నాయి. దానికి ఇంకా ఎక్కువ మొత్తాలు కావాలి. డెల్టా ప్రాంతాలలో లోతు ప్రాంతాలలోనే ఎక్కువగా ఇండ్ల స్థలాలు ఇస్తారు. గ్రామాలలో చుట్టు ప్రక్కల మెరక ప్రాంతాలు లేనందువల్ల మాగాణి భూములనే కేటాయించడం జరుగుతోంది. చదును చేయడానికి ఎక్కువ మొత్తాలు కేటాయించాలని కోరుతున్నాను. స్మశాన స్థలాలకు పాత్ వేస్ కు బడ్జెటులో కేటాయింపు చాలా తక్కువగా ఉంది. ఇప్పటికే వాటి క్రింద ఇవ్వవలసిన బాకీలున్నాయి. డీనికి ఇంకా ఎక్కువ నిధులు కేటాయించాలని కోరుతున్నాను. వ్యవసాయోత్పత్తులకు మార్కెటు పడిపోయిందని అన్నారు. వాటి ధరలు చాలా వరకు రాష్ట్రప్రభుత్వం స్థిరీకరణ చేసింది. పొగాకు విషయం కేంద్ర ప్రభుత్వంతో సంబంధించిన విషయం. అక్కడి పరిస్థితులు మారనిదే రాష్ట్ర ప్రభుత్వ పరిస్థితులు మారే అవకాశం లేదు. వికలాంగులకు సంబంధించి బడ్జెటులో ఎక్కువగానే కేటాయించారు, బలహీన వర్గాలకు చెందిన వికలాంగులకు ఎక్కువగా కేటాయించడం చాలా సంతోషించదగిన విషయం. [illegible],

నిరుద్యోగ సమస్య తీర్చడానికి రెండు కోట్లు కేటాయించడం సంతోషించ దగిన విషయం. రాష్ట్ర ఫండ్స్ నుంచి నిరుద్యోగ భృతి ఇచ్చేటప్పుడు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న జాతీయం చేయబడిన బాంకులు ఉత్సాహంగా లోన్స్ ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. నిరుద్యోగ సమస్య పరిష్కరించడానికి జాతీయమైన బాంకుల నుంచి ప్రోత్సాహం వచ్చేట్లు చూడవలసిందిగా కోరుతున్నాను: గ్రామీణ ప్రాంతాలలో ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయిస్కీములు విరివిగా అమలు జరపనదే నీటి ఎద్దడి పరిష్కారం కాదు. ఇంకా ఉదారంగా ఇవ్వాలి జరగాలని మనవి చేస్తున్నాను. రాష్ట్రంలోని రోడ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుంది చాలా గ్రామాలకు రోడ్లు లేవు మట్టిరోడ్లు వేస్తున్నారు. వాన వచ్చినా వెల్లువ వచ్చినా అవి పోతాయి. ప్రతి సంవత్సరం రోడ్లు వేయడమే జరుగుతోంది. మట్టి రోడ్డు వేసిన తరువాత ఆ సంవత్సరమే కాంక్రీలు సప్లయి చేయడం బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఆర్-బి రోడ్లు విషయం చెప్పాలంటే, నా నియోజక వర్గంలోని వెంకటాచలం ముత్తుకూరు రోడ్డు చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉంది. ఈ విషయం అనేకసార్లు చెప్పడం జరిగింది. మొన్న వచ్చిన వానకు మూడు రోజులు బస్సులు ఆగిపోయాయి. కొన్ని రోడ్లు మాత్రమే రిపేరు చేయించే పద్ధతి కాకుండా అన్ని ప్రాంతాలలోని రోడ్లును సమానంగా రిపేరు చేయించాలని కోరుతున్నాను. అధ్వాన్నంగా వుంది చాలా గీత పారిశ్రామికుల గురించి అచ్చన్నగారు చెప్పారు. చాలా అధ్వాన్నమైన పరిస్థితిలో ఉన్నారు. వారు వెనుకబడినవారు. గీతనే ప్రధాన వృత్తిగా జీవించేవారు. అటువంటి వారిపై ట్రీ-టాక్స్ వేయడం మంచిదికాదు. ఓనరుకు రెండు రూపాయలు చెల్లించడం అనేది ఎప్పుడో వచ్చే విషయం. ఓనరుకు పది చెట్లు ఉంటే ఇరవై రూపాయలు వసూలు చేసుకునే స్థితిలో లేరు. ట్రీ టాక్స్, ఓనర్‌షిప్ టాక్స్ తీసివేయాలని మనవిచేస్తున్నాను. అట్లా చేసే సహకార సంఘాల ద్వారా టాపర్స్ ముందుకు రాగలరని ఇది వారి సంక్షేమానికి ఉపయోగ పడుతుందని మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఇ. సుబ్బారావు :—అధ్యక్షా, అర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటుతో ఏకీభవించలేనందుకు విచారిస్తున్నాను. మన దేశం కుల వ్యవస్థవల్ల వెనుకకు పోతున్నదే తప్ప ముందుకు పోవడంలేదు. కుల రహిత సమాజాన్ని మనం నిర్మించుకుంటేనే తప్ప దేశం బాగుపడే పరిస్థితిలేదు. కాంగ్రెసు ప్రభుత్వం వచ్చిన తరువాత కులాలను రెచ్చగొట్టడమే తప్ప కుల నిర్మూలనకు ఎట్టి చర్య తీసుకోలేదని చెప్పడానికి విచారిస్తున్నాను. ఇంతకుముందు మన దేశాన్ని పరిపాలించిన ఆంగ్లేయులు కాని ఇంకా అంతకుముందు పరిపాలించిన మహమ్మదీయులు కాని చక్రవర్తులై పాలించినప్పుడు అరేబియానుంచి వచ్చిన మహమ్మదీయులు కారు, యూరపునుంచి వచ్చిన క్రైస్తవులు కారు. ఆనాడు పరిపాలించే ప్రభువుల ననుసరించి ఇక్కడ ఉన్నవారు కూడా మతాలను మార్చుకున్నారు. మతాలను కులాలను నిర్మూలించకపోతే దేశం బాగుపడదని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఇందుకు నేను ప్రపోజ్ చేసేది ఏమిటంటే—విద్యావంతులు ఇతర కులాల వారిని వివాహం చేసుకుంటే అటువంటి వ్యక్తులకు ప్రత్యేకమైన స్థానం

కల్పించాలని ఎస్‌టిలు, ఎస్‌సిలు ఇటువంటి వారందరికంటె ప్రథమంగా వారికి ప్రత్యేకమైన సదుపాయాలు కల్పిస్తే విద్యావంతులు మతాంతర, కులాంతర వివాహాలు చేసుకోడానికి అవకాశం ఉంది, విద్యావంతులు కాని సందర్భాలలో ఒక్కొక్కరికి ఐదెకరాలు చొప్పున ఇచ్చినట్లయితే కులరహిత సమాజాన్ని ఎంకరేజి చేసిన వారం అవుతాము. కుల వ్యవస్థను రద్దుచేయకపోతే దేశానికి మోక్షం లేదు, మనలో ఐక్యత రాదు, మేధావంతులు పరిపాలనలోనికి వచ్చే అవకాశం లేదు. ఒక నియోజకవర్గంలో ఏ కులం వారు ఎక్కువగా ఉంటే ఆ కులం కాండిడేటును సెలక్టు చేస్తున్నాయి రాజకీయ పక్షాలు కూడా.— కుల నిర్మూలన ఆవశ్యకత గురించి మరొకసారి మనవిచేస్తున్నాను. మన జనాభాలో సగం కంటె ఎక్కువగా ఉన్నవారు స్త్రీలు. భూ సంస్కరణలు చేసే సందర్భంలో పుట్టిన మగపిల్లవారికి హక్కు కల్పించారు కాని ఆడ పిల్లలకు లేకుండా చేశారు. వారిని నెగ్లెక్టు చేశారు. పురుషునితో సమానంగా స్త్రీకి కూడా ఆస్థి హక్కు కల్పిస్తే కట్నాల పద్ధతి తగ్గిపోవడానికి కూడా దారితీస్తుంది. వారి పెండ్లికి ఖర్చు చేయడానికి కూడా భూ సంస్కరణలలో అవకాశం లేనందుకు విచారించవలసి ఉంది. స్త్రీజాతి ముందుకు పోవాలంటే పురుషునితో సమానంగా ఆస్థి హక్కు కల్పించడం అవసరం. సగం కంటె ఎక్కువగా ఉన్న స్త్రీ జాతిని గౌరవించని నాడు దేశం పురోభివృద్ధి చెందదనే విషయం తమ దృష్టికి తెస్తున్నాను.

1-10 p.m. గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా నిజాంపట్నం దగ్గరవున్న మేడిళ్లపర్ర అనే ప్రదేశాన్ని ఎక్స్‌మిలిటరీ వారికియివ్వాలని 1954లో సర్వేచేశారు, అది 2250 ఎకరాలు వుంది. దానిలో 750 ఎకరాలు ఎక్స్ మిలటరీవారికి, 750 ఎకరాలు రాజకీబాధితులకు, మిగతా 750 ఎకరాలు లాండ్ లెస్ పీపుల్‌కి యిస్తున్నామని చెప్పి ఎక్స్ మిలటరీ వారికి 750 ఎకరాలు యివ్వడం జరిగింది. వారు కష్టపడి దానిని బాగుచేసుకున్నారు. గవర్నమెంట్ వానిని 80,000 లోన్ కూడ యిచ్చారు. 10 సంవత్సరాల తరువాత దానిని రీసర్వే చేశాము, 1500 ఎకరాలే వుంది ఎక్స్ మిలటరీ వారికి 500 ఎకరాలే యిస్తామని, బాగు చేసుకొని పంట పండించుకొనే 250 ఎకరాలు తీసుకని రాజకీయ బాధితులకు యివ్వడం జరిగింది. దానిపైన ఎక్స్ మిలటరీ పీపుల్ హైకోర్టుకు వెళ్లడం, తిరిగి సర్వే చేసి ఎక్కువ భూమి వుంటే మూడవవంతు వారికి యివ్వాలని చెప్పడం జరిగింది. హైకోర్టు తీర్పు యిచ్చినప్పటికి ఆ భూమిని సర్వే చేయకుండా అక్కడున్న అధికారులు ఏమీ లేదు అనడము, వారికి యివ్వకపోవడం జరుగుతున్నది. రెవెన్యూ మంత్రిగారు ఈ భూమిని వెంటనే సర్వే చేయించి వారికి రావలసిన 250 ఎకరాలు యిచ్చే ఏర్పాటు చేయాలి. ప్రాణ త్యాగము చేసే ఎక్స్ మిలటరీ పీపుల్‌కి యిచ్చిన భూమిని తిరిగి తీసుకొనడం అన్యాయం. ఎన్నిసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికి బుట్టదాఖలు అవుతున్నాయి ఈ ప్రభుత్వమైనా వెంటనే శ్రద్ధ తీసుకొని న్యాయము చేకూర్చాలని మనవిచేస్తున్నాను. రేపల్లె తాలూకాలో సభవించిన పెను తుఫానువల్ల ఇళ్లు, రోడ్స్ కొట్టుకుపోయాయి, రోడ్స్‌కి ఎన్నో లక్షలు ఖర్చు పెట్టామన్నారు. రోడ్స్‌మీద దుమ్ముతప్ప గట్టి మెటీరియల్ ఏమీ వేయలేదని మనవిచేస్తున్నాను. గవర్నరుగారు అడాప్ట్ చేసుకున్న కొత్తపాలెంకు

వెళ్ళే రోడ్ అయినా బాగు చేయలేదు. అంతకుముందు గవర్నరుగారు వస్తుంటే రోడ్స్ బాగు చేసే వారు. తీరప్రాంతాలలో చేపలను ఎక్కువగా పట్టుకుని ఎక్స్ పోర్ట్ చేయడం వల్ల ఫారిన్ ఎక్స్చేంజి కూడ మనకు వస్తుంది. అలాంటి ప్రదేశాలలో కూడ రోడ్స్ సరిగా లేవు. రేపల్లె-గంగడిపాలెం రోడ్, రేపల్లె-కొత్త పాలెం రోడ్, రేపల్లె-నిజామ్‌పట్నం రోడ్. ఈ మూడు రోడ్స్ ఫిషర్‌మన్ ఎక్కువగా వున్న ప్రాంతాలకు సంబధించినవి. ఈ 3 రోడ్స్ తక్షణమే బాగు చేయించక పోతే మరల ఏ ఉప్పెన అయినా వస్తే అక్కడివారిని సురక్షిత ప్రాంతాలకు చేర్చే అవకాశం లేకుండా పోతుంది. అందువల్ల రోడ్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. మంత్రిగారు ఒకసారి వచ్చి చూస్తే వాటి స్థితిగతులు తెలుస్తాయి. రేపల్లె తాలూకా హెడ్‌క్వార్టర్స్ వున్న హాస్పిటల్ చాల హీన స్థితిలో వుంది. హాస్పిటల్ చుట్టూరా పందులు పొర్లాడుతూవుంటాయి. అక్కడ ఆరోగ్యమునకు భంగకరంగా వుంది. 1962 లో నేను సభ్యునిగా వచ్చినపుడు చెప్పాను. ఇప్పటికి ప్రహారి గోడ కట్టించే పరిస్థితి లేనప్పుడు ఈ ప్రభుత్వము ప్రవేశపెట్టిన బడ్జెటును బలపర్చాలి అంటే బాధాకరముగా వుండి బలపర్చలేకుండా వున్నాము. డ్రెయినేజి కోసము లక్షలు ఖర్చు పెట్టారు. ఏవిధంగాను మెరుగుపడలేదు. కంట్రాక్టర్లకు యిస్తే మధ్యలో వున్న మట్టి ప్రక్కన, రెండవసారి ప్రక్కనవున్నది మధ్యలోను వేస్తున్నారు, సరియైన స్థితిలో పెట్టే అవకాశము లేదు. తుఫాను వచ్చినపుడు పొలాలు మునిగిపోయే ప్రమాదము వుంటున్నది. మొన్న వచ్చిన వర్షాలకు మరల మునిగిపోయాయి. అందువల్ల ఏ సెక్షనుకు సరియైన ఉపాధి కల్పించడం గాని, సౌకర్యాలు కాని చేయలేనప్పుడు ప్రభుత్వము ప్రవేశపెట్టిన ఈ బడ్జెటును ఎట్లా బలపరచాలి అంటారు ? రోడ్స్ బాగు చేయుండి, హాస్పిటల్‌ని బాగు చేయండి, ఆడవారికి ప్రత్యేక హక్కులను కలుగచేయండి. కులమత రహిత సమాజాన్ని ఏర్పాటు చేయడానికి శ్రద్ధ తీసుకోండి అని మనవి చేస్తున్నాను.

శ్రీ శ్రీనివాసరావు (నాగరకర్నూలు) :— అధ్యక్షా, ఏ ప్రభుత్వానికి దక్కనిది బడుగువర్గాల సంక్షేమంకోసము 68 కోట్లు కేటాయించి సదుపాయాలు చేకూర్చే గౌరవం ఈ ప్రభుత్వాకి, ఆర్థికమంత్రిగారికి దక్కింది. మన ఆశయాలకు అనుగుణంగా ఈ బడ్జెటు తీర్చి దిద్దబడినదా అంటే, అసమానతలు తొలగించే డైరెక్టివ్ ఏమైనా వున్నదా లేదా సామ్యవాద సను సమాజాన్న నిర్మించే మార్గములో పోతున్నదా అంటే లేదని చెప్పవలవుంటుంది. అన్నింటికన్న ప్రధానమైనది వ్యవసాయము. ఇంకా బుల్లక్ కార్ట్ ఎకనమీలోనే వున్నాము. మన రాష్ట్రములో ట్రాక్టర్స్, బుల్‌డోజర్స్ ఉత్పత్తి సాధనాలు లేనంతవరకు వ్యవసాయోత్పత్తి పెరగడము సాధ్యమా ? ఎరువులు వేసినంతమాత్రాన సరిపోతుందా? ట్రాక్టర్స్ ? బుల్‌డోజర్స్ తయారు చేసే కర్మాగారాన్ని స్థాపించడానికి తగిన చర్యలు తీసుకోవాలి, లేకపోతే వ్యవసాయ రంగములో మార్పురాదు. పరిశ్రమల విషయము. రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీని ప్రైవేటు వారికి అప్పగించే ఆలోచన వున్నట్లు వింటున్నాము. ప్రభుత్వ రంగములో పరిశ్రమలను పెంచి

బ్యూరోక్రటైజేషన్ తీసివేసి, డెమక్రటిక్ ఫంక్షనింగ్ పెంచి, కార్మికులకు భాగస్వామ్యమును చేయకపోతే పరిశ్రమలు నడవలేవు. ఎన్నో పరిశ్రమలను ప్రైవేటు వారికి అప్పగించడం జరిగింది. ప్రభుత్వము పరిశ్రమలను తీసుకొని నడిపించవలసిన అవసరం వుంది. కార్మికుల భాగస్వామ్యముకోసము ప్రయత్నాలు తీవ్రముగా జరగాలి. పంపిణీ వ్యవస్థ ప్రభుత్వ పరముగా లేకపోవడం వల్ల వ్యాపారస్థులు, బ్లాక్‌మార్కెటీర్లు పెంచే ధరలపైన కంట్రోల్ లేకుండా పోయింది. వ్యవసాయవస్తువుల ధరలు తక్కువగా వుండడం, పారిశ్రామిక వస్తువుల ధరలు ఎక్కువగా వుండడంవల్ల రైతులు దోపిడీకి గురవుతున్నారు. పారిశ్రామికదారులు ధనవంతులవుతున్నారు. సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌కి నిధులు కేటాయించి పంపిణీ వ్యవస్థను దానికి అప్పగించాలి. తాలూకా స్థాయిలో కూడ ఈ వ్యవస్థను పటిష్టము చేసి సరసమైన ధరలకు రైతులకు కావలసిన సరుకులు సరఫరా చేయాలి. సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌కి తగినన్ని నిధులు బడ్జెటులో కేటాయించాలి. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ప్రవేశపెడతానని కేంద్రప్రభుత్వము అంటున్నది. డెయిరీ డెవలప్‌మెంట్ శాఖలు పెరిగినట్లుగా పంపిణీ వ్యవస్థను చేపట్టడానికి చర్యలు తీసుకుంటేనే న్యాయము చేకూరుతుంది. దోపిడి తగ్గుతుంది. సమాజ అవసరాలకు సిద్ధం చేసే విధంగా మన విద్యావిధానము వుందా అనేది గమనించాలి.ఏదో ఎక్స్‌పెరిమెంట్స్ విద్యార్థుల మీద చేస్తున్నాము. ఎన్నో స్కూల్స్‌కి బిల్డింగ్స్ లేవు. నూతన విద్యావిధానాన్ని అవలంబించేదానికి తగిన కేటాయింపులు చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. వృత్తిపరమైన విద్యావిధానాన్ని పెంచుకోనవలసిన అవసరం ఎంతైనా వుంది.

1 20 p.m. శ్రీశైలం ప్రాజెక్టు వల్ల మహబూబ్‌నగర్ జిల్లాలో 90 గ్రామాలు మునిగిపోయినాయి. ప్రజలు నిరాశ్రయులవుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో కొన్ని ప్రాంతాలకు శ్రీశైలం నుండి నీరు ఇప్పించే పరిశీలన జరిపిస్తామని ప్రభుత్వం ఇదివరలో చెప్పింది, కేవలం మాటలతో కాకుండా ఆ విధంగా కమిట్ అయి, శ్రీశైలం ఎడమ కాలువ ద్వారా శాశ్వతంగా నీటి కొరత లేకుండా చేయాలని కోరుతున్నాను. ఆ ఎడమ కాలువ ద్వారా హైదరాబాదుకు పుష్కలంగా నీరు లభిస్తుంది కనుక హైదరాబాదు చుటూ పరిశ్రమలు అభివృద్ధి అయ్యే అవకాశం వుంది కనుక దాని విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. అలాగే జూరాల ప్రాజెక్టుకు ఏవో టెక్నికల్ ఇబ్బందులు వున్నట్లు చెబుతున్నారు. అక్కడ కట్టటానికి ఇబ్బందులు వుంటే పై ప్రాంతాలలో సీమా దగ్గర కట్టి మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం జరగకుండా చూడాలి. జూరాల ప్రాజెక్టును కట్టడానికి చర్యలు వెంటనే తీసుకోవాలని కోరుతున్నాను.

సిమెంటు బ్లాకు మార్కెటు జరుగుతున్నది, దానిని ఒకటవ తేది అక్టోబరులోపు అపలేని పరిస్థితే వుంటే మేమే తీసుకుని చేస్తామని కేంద్ర ప్రభుత్వం అంటున్నది. బ్లాక్‌మార్కెటును అరికట్టలేకపోతే ప్రభుత్వమే తీసుకొని పంపకం చేయడం మంచిది ఈ రోజు మనం లోటు బడ్జెటును చూపిస్తున్నాము. అసమానతను తొలగించాలంటే మన రిసోర్సెస్‌ను పెంచటానికి టాక్సులు వేయాలి. కాని అది పేద ప్రజలపై వేయకుండా, పట్టణాలలో ఎక్కువగా డబ్బు సంపాదిస్తున్న వారి

పై వేయాలి. పట్టణాలలో చూస్తుంటే హోటల్లో ధరలు బాగా పెంచుతున్నారు. పట్టణాలలో ఆస్తి పన్ను ఎందుకు పెంచకూడదని అడుగుతున్నాను. ప్రతి పక్షాలలో చర్చించి ఎవరిపై పన్ను వేస్తే బాగుంటుందో ఆలోచించి పన్నును వేస్తే బాగుంటుంది కాని బడుగు వర్గాలపై పన్ను వేయడం సమంజసంగా వుండదని నేను భావిస్తున్నాను. హరిజన, గిరిజన విద్యార్థులకు ఏ ఒక్కడికి హాస్టల్‌లో సీటు లేదని చెప్పకుండా ప్రతి వారికి సదుపాయం కలుగజేయటానికి అవసరమైతే బడ్జెటులో ఎక్కువ కేటాయింపు చేయాలని కోరుతున్నాను ఎకనమికలీ బ్యాక్‌వర్డ్ పీపుల్‌కు కూడా అలాంటి అవకాశాలు కలుగచేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Mr Deputy Speaker :— The cut motions for the Budget 1978-79 will be received upto 5.00 p. m. on 25-8-1978.

శ్రీ జి. రామచంద్ర రాజు (ఉండి) :— అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు ప్రవేశ పెట్టిన బడ్జెటు మా పార్టీ ఎన్నికల ప్రణాళికకు ప్రతిబింబంగా వుందని మనవిచేస్తున్నాను. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ తాము ఎన్నికలలో ప్రజలకు చేసిన వాగ్దానములకు అనుకూలమైన బడ్జెటును ప్రవేశపెట్టాలి. ప్రజలు కూడా అదేవిధంగా ఆశిస్తారు కనుక వారి ఆశలను ప్రభుత్వం నిరాశ చేయకూడదు. ఈ బడ్జెటు ప్రజలకు మా పార్టీ చేసిన వాగ్దానాలకుఅనుకూలంగా వుందని మనవిచేస్తున్నాను. మనలను బానిసలుగా చూసిన బ్రిటిష్ వారిని పారద్రోలి మన డబ్బుతో మన ప్రజలకు మనమే సదుపాయాలు కలుగచేయాలి, మన దేశాన్ని మనమే పరిపాలించాలి అని స్వతంత్ర పోరాటం సలిపాము. ఆ స్వతంత్ర పోరాటంలో నేనూ పాల్గొన్నాను. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ దేశంలో వున్న ఆర్థిక సంపద ఈ దేశ ప్రజలందరకూ సమానంగా పంచబడుతుందని వాగ్దానం చేయడ వల్ల లక్షోపలక్షలమంది స్వాతంత్ర్య పోరాటంలో ఉరికి ప్రాణాలు విడిచారు. అలా చేయటమే మా సబ్జెక్టు, మా ఆబ్జెక్టు, మా బడ్జెటు, కాని స్వరాజ్యం వచ్చిన తరువాత కొంతమంది అభ్యుదయ నిరోధకులు ఇచ్చిన వాగ్దానాన్ని భంగపరుస్తూ కొంతమంది భాగ్యవంతులు, కొంతమంది పెట్టుబడిదారులు దేశ ఆర్థిక సంపదను దోచుకున్నారు. అయితే కాంగ్రెసు ప్రభుత్వం వాటిని అరికట్టటానికి పూనుకున్నది. అదే ఆశయాలతో ఈ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. పేద ప్రజలకు, కూలీలకు, కష్టజీవులకు మినిమం కంఫర్ట్సు లేనివారికి సహాయపడతామని చెప్పి ఎన్నికలకు ముందు వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చింది అందుకు అనుగుణంగా ఈ బడ్జెటు వున్నందుకు అభినందిస్తున్నాను. హరిజన, గిరిజన, వెనుకబడిన వారి అభివృద్ధికి చాలా స్కీములు తయారు చేశారు. అయితే ఒక ప్రమాదం కనిపిస్తున్నది ఎన్నికలలో ఇందిరాగాంధికి వ్యతిరేకంగా, విరుద్ధంగా ఉపన్యాసాలు చేసి గెలిచారో వారు ఇక్కడకు వచ్చాక మా పడవ ఎక్కుతున్నారు. మా పార్టీలో చేరి మా ప్రణాళికను అమలుచేయడంలో ఇబ్బందులు కలుగచేయటానికి ప్రయత్నించవచ్చు అందుకు అవకాశం కూడా లేకుండా మంత్రులు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం ఎంత త్వరగా అమలు జరపాలనుకుంటున్నా క్రింద కాగితాలు కదలటం లేదు. గ్రామాలనుండి తాలూకాకు చేరటానికి రోడ్డు వేసేవరకూ పట్టణాలలో సిమెంటు రోడ్లు ఆపు చేయండి.

ముందు పేద ప్రజల సౌకర్యం చూడండి. అక్కడ రోడ్లు పూర్తయే వరకూ పట్టణాలలో సిమెంటు రోడ్లు వేయవద్దని మనవిచేస్తున్నాను.

Mr. Deputy Speaker:—Mr. Ramachandra Raju, may continue his speech to-morrow again. Now the House stands adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(The House then adjourned to meet again at 8.30 a.m. Friday the 18th August, 197 .)